# జర్నలిజం - జర్నలిస్టులు

## (జర్నలిజం బేసిక్స్)



ప్రజాస్వామ్య సౌధాన్ని కాపాడేందుకు అక్షరం అంకుశం కావాలి.

రచయిత : ఈపూరి రాజారత్నం




తాతగారి పేరు పెట్టుకున్న రచయిత ఈపూరి రాజారత్నంగారు,
తన తాతగారైన కవి, రచయిత, ఆర్మీ మేజర్ కీ.శే॥ ఈపూరి రాజారత్నంగారికి,
నాయనమ్మ కనికరం గార్లకు మరియు తల్లిదండ్రులైన ఈపూరి ఫిలేమోన్ గారు,
సరోజిని దేవిగార్లకు ఈ పుస్తకం అంకితం ఇచ్చారు.






2023లో మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు గారి చేతులు మీదుగా
రచయిత ఈపూరి రాజారత్నం గారు అందుకున్న ఉత్తమ జర్నలిస్ట్ ఆవార్డును
తన తండ్రి ఈపూరి ఫిలేమోన్ గారికి అంకితం ఇచ్చిన రాజారత్నం గారు.

# జర్నలిజం - జర్నలిస్టులు

## (జర్నలిజం బేసిక్స్)



రచయిత

## ఈపూరి రాజారత్నం

**M.A., (Ph.D.) Journalism**

by

EPURI RAJA RATNAM

M.A., (Ph.D.) in Journalism

Cover Page Design & Edited by : MALLAVARAPU VENKAT

M.A., B.F.A.

© SRI EPURI RAJA RATNAM

Year of Publication : 2024

by ***EPURIS TV18 PUBLICATIONS***

& ***RAJA RATNAM TRUST***

Price : Rs. 300/-

Publishers:

***EPURIS TV18 PUBLICATIONS***

EPURI RAJA RATNAM

M.A., (Ph.D.) in Journalis

Dr. No : 3-580, Ratna Bhavan, Makkevaripet,

Nowluru, Mangalagiri (Md), Amaravathi, Guntur (Dt),

Pin - 522 503, Andhra Pradesh, India.

Email : epurirajaratnam1975@gmail.com

Cell : 9390062078

Copies, available at :

***EPURIS TV18 PUBLICATIONS***

**Cell : 9390062078**

Printing & Binding : **SRI SAI GANESH PRINTERS, Gnt**

# RAJA RATNAM TRUST

(Registered under the Indian Trust Act 1882)

Regd. No. 102/2024

**PRESIDENT**
E.RAJA RATNAM
CELL: 9390062078

**SECRATRY**
E.RAJA SEKHAR
CELL: 9393664098

**TREASURER**
M.JAHNAVI
CELL: 7013249487

**VICE PRESIDENT**
E.ANU RADHA
CELL: 9014747488

**MEMBERS**
R.PAVAN KUMAR
CELL: 7671012340

CH.RAMESH BABU
CELL: 9505127181


DATE: 11-11-2024

## రచయిత మాట

**జ**ర్నలిజం ఒకనిజం అనే విషయాన్ని ప్రజలు, జర్నలిజం పుట్టుక నాటి నుండి బాగా నమ్మారు. ఎందుకంటే అచ్చు కాబడిన అక్షరాలకు ప్రజలనుండి మంచి ఆదరణ లభిస్తుంది. పొద్దు పొద్దునే మన వాకిళ్ళలో వాలిపోయే వార్తా దినపత్రికలు, ప్రపంచంలో జరిగే ఎన్నో విషయాలను అక్షరబద్ధమై అచ్చు కాబడి మనముందు ఉంటాయి. అయితే ఇలా అక్షరం అచ్చుకాబడి ప్రజల్లోకి వెళుతుందో అదే నిజం అని ప్రజలు నమ్ముతారు. ప్రజా సమస్యలు ఏవైనా కావచ్చు, ఆ సమాచారాన్ని ఒక జర్నలిస్ట్ సేకరించి, వాటికి అక్షరరూపం కల్పించి ప్రచురణచేస్తే ఒక పత్రిక అవుతుంది. ఇంతటి ప్రత్యేకత ఉంటుంది కాబట్టే, పత్రికారంగం రెండు శతాబ్దాలుగా గౌరవంగా ఉంది. ప్రస్తుతం ఆ పరిస్థితి ఇప్పుడు అయితే లేదని చెప్పుకోవాలి, దానికి కారణాలు అనేకం ఉన్నాయి.

ఒక్కమాటలో చెప్పాలంటే జర్నలిజం అనేది ఎప్పటికి నిజమే చెప్పాలి. ఎందుకంటే ప్రజలు చదువుకున్న వారైనా, చదువులేని వారైనా, అచ్చుకాబడిన అక్షరాన్ని నమ్ముతారు. అయితే ఇప్పుడు అక్షరాలు నిజం చెప్పే దారుల్లో లేని పరిస్థితులు ఉన్నాయి. ఎక్కడో ఒకచోట, ఎవరో ఒక

ADDRESS : 3-580, MAKKEVARIPETA, NAVULURU, MANGALAGIRI, GUNTUR, ANDHRA PRADESH, 522503.

జర్నలిస్ట్ నిజాలు రాస్తే, ఆ వార్తగానీ/వార్తా కథనంగానీ జీవంపోసుకోలేవు. కారణం అక్షరం జ్ఞానం, అక్షరం శక్తి, అక్షరం ఆయుధం, అక్షరం వెలుగు, విప్లవం, తిరుగుబాటు శక్తిని ఇస్తుంది. ఇదీ సరిగ్గా ఇక్కడే ఈ సమాజంలో అక్షరాన్ని బతకనిస్తే....పెత్తందారుల మనుగడ సాగదు. అందుకే నిజం చెప్పే అక్షరాలు విషపుత్రికల బందీఖానాల్లో బందీలుగా ఉంటున్నాయి. అందుకే నిజం చెప్పే అక్షరాలు నిజం చెప్పకుండా అసత్యాలే వాస్తవాలుగా జీవం పోసుకుంటున్నాయి. బానిస వ్యవస్థ అనేది ఉంటేనే, అంతఃపుర పెత్తందారుల ఆటలు సాగుతాయనేది చరిత్ర చెబుతున్న సాక్ష్యం. అసలు విషయం ఏమంటే, ఇప్పుడు నిజం చెప్పే అక్షరాన్ని కూడా ఈ పెత్తందారులు బానిసత్వపు ఊబిలోకి తొక్కేశారు. అందుకే అక్షరం నిజం చెప్పేందుకు మొరాయిస్తుంది. నిజాలు రాయాల్సిన జర్నలిస్టులు ఊబిలో చిక్కుకున్న అక్షరాలను బయటకులాగి, అక్షరానికి జీవం పోయాలని ప్రయత్నం చేస్తున్నా... పెత్తందారుల ఆదిపత్య సమ్మెటదెబ్బకు జర్నలిస్టుల చేతిలో కలం నిరాయుధంగా మారింది.

ప్రజాస్వామ్య దేశానికి నాలుగు స్తంభాలు పటిష్టమైన స్థితిలో ఉండాలి. వాటిని అలా ఉంచాల్సిన బాధ్యత కూడా అందులో నాలుగవ స్థంభానిది (మీడియా రంగం) కానీ నాలుగవ స్తంభమే అంతుచిక్కని రోగంతో ఉంటే ఈ ప్రజాస్వామ్యానికి దిక్కెవరు...? అందుకే జర్నలిజం నిజం పలకాలి, జర్నలిస్టులు ప్రమాణాలు కలిగి ఉండాలి. అప్పుడే ప్రజాస్వామ్యం ఫరిడవిల్లుతుంది. అందుకు జర్నలిజం విలువలు, రక్షణ కోరుతూ, జర్నలిస్టులకు ఈ పుస్తకం కనీస అవగాహన కల్పించే దిశగా "జర్నలిజం-జర్నలిస్టులు" (జర్నలిజం బేసిక్స్) రెండవ భాగం, ప్రత్యేక పుస్తకంని, "ఈపూరీస్ టి.వి18 పబ్లికేషన్స్", "రాజారత్నం ట్రస్ట్", మరియు **"EPURIS TV 18"** యూ ట్యూబ్ ఛానల్ ఆధ్వర్యంలో ప్రచురణ కాబడింది. జర్నలిజంలోకి రావాలనుకునే, సరికొత్త యువతరానికి జర్నలిజంపై కనీస అవగాహన కల్పించేందుకు ఈ ప్రయత్నం.


**ఈపూరి రాజారత్నం**
M.A, (Ph.D) Journalism
**"EPURIS TV18 Publications",**
**Raja Ratnam Trust (President),**
**EPURIS TV18 (CEO).**
**Mangalagiri, Cell : 9390062078**


మంగళగిరి
11-11-2024

# ముందుమాట



Dr. Epuri Seshagiri

**స**మాజంలో పుట్టుకతో ఎవ్వరూ జర్నలిస్టులు కాలేరు, ఎవరైనా మంచి జర్నలిస్ట్‌గా ఎదిగినా, ఒక జర్నలిస్ట్ కావాలి అనుకున్న వారిని అలా ఎవరో ఒకరు తయారు చేయాల్సిందే..! ప్రజాస్వామ్య ప్రభుత్వంలో జర్నలిజం-జర్నలిస్టులకు ఒక ప్రత్యేకస్థానం ఉంది. మన దేశ ప్రజాస్వామ్యాన్ని గౌరవంగా కాపాడుకోవడానికి జర్నలిజం-జర్నలిస్టులు నాలుగవ స్థానంలో ఉన్నారు. కాబట్టి జర్నలిజం విలువలు కాపాడుతూ, జర్నలిస్టులు నిష్పక్షపాతంగా పనిచేస్తే దేశం అంతా సవ్యంగా, సుభిక్షంగా ఉంటుంది.

ఇక ప్రపంచంలో ప్రజాస్వామ్య దేశాలలో ఫ్రెంచ్ విప్లవం ముందు నాటికే...., పత్రికారంగం పురిటి నొప్పులతో ఉన్నప్పటికీ.... ఆరంగానికి పలుదేశాలు నాలుగవ స్థానం కల్పించాయి. అలా మీడియారంగం ఇప్పటికీ ఫోర్త్ ఎస్టేట్ గానే నిలిచిఉంది. ప్రజాస్వామ్య ప్రభుత్వం అనగానే ప్రజల ఆలోచనా విధానాలు, ప్రజల ఆమోదాలు లేకుండా ఏ ప్రభుత్వం మనుగడ సాగించలేదు. ప్రజల అభిప్రాయాలను, ఆమోదాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళేది మీడియా రంగం. ఈ రంగం ఎప్పటికీ విలువలతో పనిచేయాలి. ప్రస్తుత పరిస్థితుల్లో మీడియారంగం ఏ విధంగా ప్రయత్నం చేసినా ప్రక్షాళన చేయలేనంతగా కొన్ని అవాంతర పరిస్థితిలోకి వెళ్ళిపోయింది. అయినప్పటికీ జర్నలిజం ప్రాముఖ్యత, దేశానికి, రాష్ట్రాలకు, ఆయా ప్రాంతాలకు నిపుణులైన జర్నలిస్టుల అవసరం ఎంతో ఉందని రచయిత, సీనియర్ జర్నలిస్ట్, ఈపూరి రాజారత్నం గ్రహించారు. తనవంతు ప్రయత్నంగా విలువలు కలిగిన జర్నలిజం బ్రతకాలని అతను చేస్తున్న ప్రయత్నాలు అనిర్వచనీయమైనవిగా చెప్పడంలో ఏ మాత్రం అతిశయోక్తి కాదు.

ఇక రాజారత్నం గారు రాసిన ఈ రెండవ భాగం జర్నలిజం–జర్నలిస్టులు (జర్నలిజం బేసిక్స్) పుస్తకం జర్నలిజంలో ప్రవేశించాలి అనుకునే వారికి బాగా ఉపయోగపడుతుంది. ఎంతగా అంటే ఇలాంటి "జర్నలిజం బేసిక్స్" నాకు తెలిసి తెలుగు పుస్తక రూపంలో అయితే అందుబాటులో లేవు. ఒక్కమాటలో చెప్పాలి అంటే జర్నలిజం విలువలు, జర్నలిస్టుల ప్రమాణాలు, నడవడి, ఆలోచనలు, సమాజ సంస్కరణ, సిద్ధాంతాలు, వార్తలు/వార్తా కధనాలు రాయడానికి ప్రత్యేక ఫార్ములా, ఇక న్యూస్ కవరేజికి అవసరమైన వీడియో షాట్స్ ఇలా మీడియారంగంపై పట్టు సాధించాలంటే అవసరమైనటువంటి అన్ని విధాలా బేసిక్స్ ఈ పుస్తకంలో ఉన్నాయి. జర్నలిజంపై ఆశక్తి ఉన్నవారు, ఇప్పటికే ఈ రంగంలో ఉన్న జర్నలిస్టులకు ఇదొక అద్భుతమైన పుస్తకంగా తెలియజేయడం జరుగుతుంది.

**Dr. Epuri Seshagiri**

M.A., M.A., M.A., B.Ed., M.Phil., Ph.D.

మంగళగిరి

11–11–2024

**EPURIS TV 18, Director**

**"EPURIS TV18 Publications"**

# కృతజ్ఞతలు

20 సంవత్సరాలుగా జర్నలిజంలో ఉంటూ, ఆ రంగంలో నాకు ఉన్న అనుభవాలు, ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ చదువుకున్న జ్ఞానంతో ఈ పుస్తకం రాయడం జరిగింది. అలాగే మొదట నేను రాసిన "జర్నలిజం–జర్నలిస్టులు" (పరిశోధనాత్మక కథనాలు) మొదటి భాగం అనే ఓ మంచి పుస్తకం 2023లో ప్రచురితమై పలువురి మన్ననలు పొందింది.

ఇక నవంబర్ 16 తేదీ అనేది "జాతీయ పత్రికా దినోత్సవం" కావడంతో ఈ ఏడాది కూడా "జర్నలిజం– జర్నలిస్టులు" (జర్నలిజం బేసిక్స్) పేరిట రెండవ భాగం పుస్తకం ప్రచురణ చేసి అందుబాటులోకి తేవడం జరిగింది. జర్నలిజంకి సంభందించి తెలుగులో పుస్తకాలు అందుబాటులో లేవు అనేది జర్నలిస్టులు అందరికి తెలిసిందే. నన్నొక జర్నలిస్ట్‌గా, జర్నలిజంపై ఆశక్తి ఉన్నవారు చాలామంది యువత తెలుగులో జర్నలిజం పుస్తకాలు కావాలి అని అడగటం జరిగింది. దానితో ఈ పుస్తకంలో ఒకరిద్దరు రచయితలుగా రాసినవారి పుస్తకాలు నుండి కూడా కొంత సమాచారం ఈ పుస్తకంలో ఇవ్వడమైనది. ఆ పుస్తక రచయితలకు ప్రత్యేక కృతజ్ఞతలు.

గత ఏడాది, ఈ ఏడాది జాతీయ పత్రికా దినోత్సవం (నవంబర్ 16)న ఈ "జర్నలిజం– జర్నలిస్టులు" అనే పుస్తకాలను రచించి, ప్రచురణచేసి ప్రజాక్షేత్రంలోకి తీసుకురావడం చాలా ఆనందం. ఈ విషయంలో నాకు నా కుటుంబ సభ్యులు, మిత్రులు, జర్నలిస్టులు సహకారం ఉంది. ముఖ్యంగా ఏలూరు కి చెందిన ట్రావెల్ & ఫ్రీ లాన్స్ జర్నలిస్ట్ ధనియాల ప్రభుదాస్ సహకారం ఉంది. మీ అందరు ఇలాగే సహకరిస్తే ఈ "జర్నలిజం– జర్నలిస్టులు" పేరిట మరిన్ని పుస్తకాలు రచనలు చేయగలను. అందరికీ కృతజ్ఞతలు.

**ఈపూరి రాజారత్నం**
**M.A., (Ph.D.) Journalism**
సీనియర్ జర్నలిస్ట్
9390062078

# విషయ సూచిక


**1. జర్నలిజం ఆరంభం- నాటి పత్రికల వైఖరి.**

- ✤ కుంఫిణీ యుగం నాటి జర్నలిజం.
- ✤ అచ్చు తెలుగు పత్రికల ఆవిర్భావం..!
- ✤ స్వాతంత్ర్యానికి ముందు జర్నలిజం.
- ✤ సామ్యవాద భావజాలానికో..జర్నలిజం.
- ✤ స్వాతంత్రోద్యమం కోసం నాటి జర్నలిజం.
- ✤ విప్లవాత్మక జర్నలిజం.
- ✤ నక్సల్బరీ పత్రికలదో... జర్నలిజం.
- ✤ విషనాగుల పుట్టల్లా... మారిన ఆధునిక జర్నలిజం.

**2. తొలితరం దినపత్రికలు-ప్రత్యేక గుర్తింపు.**

**3. జర్నలిజంలో విభాగాలు.**

- ✤ అగ్రికల్చర్ జర్నలిజం.
- ✤ ఆర్ట్స్ జర్నలిజం.
- ✤ బిజినెస్ జర్నలిజం.
- ✤ సెలబ్రిటీ జర్నలిజం.
- ✤ సివిక్ (పౌర) జర్నలిజం.
- ✤ కమ్యూనిటీ జర్నలిజం.
- ✤ క్రైమ్ జర్నలిజం.
- ✤ సాంస్కృతిక జర్నలిజం.
- ✤ సైబర్ జర్నలిజం.
- ✤ వాతావరణ జర్నలిజం.


RATNAM TRUST HOPE FOR ALL

- ✤ స్పోర్ట్స్ జర్నలిజం.
- ✤ పొలిటికల్ జర్నలిజం.
- ✤ సైంటిఫిక్ జర్నలిజం.
- ✤ లైఫ్ స్టైల్ జర్నలిజం.
- ✤ ఎడ్యుకేషన్ జర్నలిజం.
- ✤ డిఫెన్స్ జర్నలిజం.
- ✤ ఫ్యాషన్ జర్నలిజం.
- ✤ ఎన్విరాన్ మెంటల్ జర్నలిజం.
- ✤ పరిశోధనాత్మక జర్నలిజం.
- ✤ కామిక్/గ్రాఫిక్ జర్నలిజం.
- ✤ టాబ్లాయిడ్ జర్నలిజం.
- ✤ జర్నలిజంలో విభాగాలు వాటి వివరణ.

**4. జర్నలిజంలో జర్నస్టులు పాటించాల్సిన ప్రమాణాలు**

- ✤ ప్రపంచ వ్యాప్తంగా న్యూస్ కవరేజిలో 400 కోడ్స్.

**5. జర్నలిస్టులుగా ఇవికూడా తెలుసుకుందాం....!!**

- ✤ PDF అంటే ఏమిటి...?
- ✤ Wi-Fi అంటే ఏమిటి...?
- ✤ USB ఆంటే ఏమిటి...?
- ✤ URL అంటే ఏమిటి...?
- ✤ UPS అంటే ఏమిటి...?
- ✤ SIM అంటే ఏమిటి...?
- ✤ MICR అంటే ఏమిటి...?

- OCR అంటే ఏమిటి...?
- OMR అంటే ఏమిటి...?
- FTP అంటే ఏమిటి...?
- SLOT అంటే ఏమిటి..?
- FM అంటే ఏమిటి...?
- e-mail అంటే ఏమిటి...?
- Skip అంటే ఏమిటి..?
- O.B VAN అంటే ఏమిటి...?
- CUG అంటే ఏమిటి...?

**6. జర్నలిస్టులకు సామాజిక స్పృహ ఉంటే....చేతిలో 'కలం' సమాజాన్ని మేల్కొలుపుతుంది.**

- నేనొక మౌనమునిలా కనిపిస్తున్నాన...?
- నాకు కళ్ళు లేవు అని పుట్టు గుడ్డి అనుకుంటున్నారేమో...!
- నాకు చెవులు లేవని,పెద్ద సౌండ్ ఇంజనీర్ ని అనుకుంటున్నారా...?
- దేశంలో అభివృద్ధి లేని వ్యవస్థలను చూస్తున్నా..
- మహిళలు పట్ల మృగాలుగా వ్యవహరిస్తున్న మగాళ్ళను చూస్తున్నా....
- అగ్రవర్ణాలకు బానిసలుగా దళితులు బ్రతకాలా...?
- అతను పుట్టక ముందే దేశద్రోహి అయ్యాడా...?
- కారణం లేకుండా ఏ కార్యం జరగదు.

**7. జర్నలిస్టులు అభ్యుదయ భావజాలం కలిగి ఉండాలి.**

- అభ్యుదయ భావజాలం అంటే...?

**8. జర్నలిజంలో రాణించాలి అంటే జర్నలిస్టుననే అంకితభావం ఉండాలి.**

**9. విలువలు మరిచి దౌర్జన్యాలను ఘనకార్యాలుగా చిత్రిస్తున్న మీడియా**

- సామాజిక దురాచారాలను మీడియా ఘన కార్యాలుగా చిత్రిస్తుంది.
- ప్రెస్ కౌన్సిల్ చెబుతున్న మార్గదర్శక సూత్రాలు.
- పత్రికా ప్రకటనలు (Press Notes)పై నిర్ధారణ తప్పనిసరి

**10. మీడియారంగం ఫోర్త్ ఎస్టేట్ అయితే, దానికి ముందు మూడు రంగాలు ఏవి...?**

- శాసన రంగం (Legislature)
- పాలనా రంగం. (Executive)
- న్యాయశాఖ. (Judiciary)
- మీడియా రంగం. (Journalism)

**11. జర్నలిజంలో "డెక్స్"..."బ్లర్బ్" అంటే ఏమిటి...? వాటి వివరణ.**

- శీర్షిక (హెడ్ లైన్)
- ఉప శీర్షికలు (సబ్ హెడ్డింగ్స్)
- ఉపోద్ఘాతం (లీడ్)
- వార్త ప్రధాన భాగం (వార్త బాడీ)
- ఈ నాలుగు భాగాల గురించి వివరణ.
- శీర్షిక అంటే ఏమిటి...?
- ఉప శీర్షికలు అంటే ఏమిటి...?
- ఉపోద్ఘాతం అంటే ఏమిటి...?
- ప్రధానభాగం అంటే ఏమిటి...?

**12. స్క్రిప్ట్ రైటింగ్ మెళకువలు, చిన్న చిన్న గుర్తులు-వాటి అర్థాలు.**

**13. "NEWS" అనే పదానికి అసలు అర్థం ఏమిటి...?**

**14. "ప్రెస్ మీట్" - "మీట్ ది ప్రెస్"కి తేడా ఏమిటి...?**

- ✤ మీట్ ది ప్రెస్ అంటే ఏమిటి...?
- ✤ కమర్షియల్ గా మారిన "మీట్ ది ప్రెస్.

**15. ఒక వార్తా పత్రికలో గుర్తింపు కలిగిన హోదాలు-విధులు.**

- ✤ ప్రచురణ కర్త.
- ✤ ఎడిటర్–ఇన్–చీఫ్.
- ✤ మేనేజింగ్ ఎడిటర్లు.
- ✤ కాపీ ఎడిటర్
- ✤ న్యూస్ ఎడిటర్.
- ✤ అసిస్టెంట్ ఎడిటర్.
- ✤ ఒపీనియన్ ఎడిటర్.
- ✤ స్పోర్ట్స్ ఎడిటర్.
- ✤ న్యూస్ రిపోర్టర్.
- ✤ రిపోర్టర్.
- ✤ జర్నలిస్ట్.
- ✤ ఫోటో గ్రాఫర్.
- ✤ చిత్రకారుడు.
- ✤ మార్కెటింగ్ అసిస్టెంట్.
- ✤ కరస్పాండెంట్.
- ✤ కాలమిస్ట్.
- ✤ కళాదర్శకుడు.

RAJARATNAM TRUST HOPE FOR ALL

**16. "న్యూస్ నోస్" అంటే ఏమిటి...? దీని వలన జర్నలిస్టులకు ఉపయోగం ఏమిటి....?**

- విచిత్రమైన వార్త.
- మనిషికి ఆనందకరమైన వార్త.
- లోకల్ వార్తలు.
- నగదు విషయాలు.
- నేరవార్తలు.
- సెక్స్ విషయాలు.
- 'ఘర్షణలు' దొమ్మీలు.
- మతంవార్తలు.
- కామెడీ వార్తలు.
- పలు దుర్ఘటనల వార్తలు.
- మానవతా దృష్టి.
- అభాగ్యుల/అన్నార్తుల వార్తలు.
- వింతలు-విశేషాల వార్తలు.
- ఆరోగ్య వార్తలు.
- శాస్త్ర విజ్ఞాన వార్తలు.
- వినోద విషయాల వార్తలు.
- మహా పురుషులు.
- వాతావరణ వార్తలు.
- ఆహార సంబంధిత వార్తలు.
- సంఘ వార్తలు

NAJA RATNAM TRUST HOPE FOR ALL

**17. వార్త-వార్తా కథనం... ఎలా రాయాలి, పూర్తి వివరాలు.**

- ✤ (WHO-ఎవరు)
- ✤ (WHAT–ఏమిటి)? (WHERE–ఎక్కడ,)? (WHEN–ఎప్పుడు)
- ✤ (WHY–ఎందుకు)
- ✤ అందుకు జర్నలిస్ట్ కి సింపుల్ లాజిక్.

**18. జర్నలిస్టుల రచనాశైలి మెళుకువలు, కులనామాలు రాసేటప్పుడు జాగ్రత్తలు...!!**

**19. మీడియా చానల్స్ ఫ్లాట్ ఫామ్స్ వాటి వివరాలు.**

- ✤ శాటిలైట్ చానల్.
- ✤ వెబ్ చానల్.
- ✤ ఆండ్రాయిడ్ చానల్.
- ✤ సోషల్ మీడియా చానల్.
- ✤ కేబుల్ టీవీ చానెల్.

**20. పత్రికా స్వేచ్ఛ అంటే ఏమిటి..? పూర్తి వివరాలు.**

**21. ఇదేనా జర్నలిజం వీళ్ళేనా జర్నలిస్టులు...!?**

**22. దేశంలో కొన్ని తీవ్రవాద సంస్థలు, వాటి వివరణ.**

(జర్నలిస్టులకు అవగాహన కోసం)

- ✤ జైషే మహ్మద్ అంటే..?
- ✤ లష్కరే తోయిబా అంటే ఏమిటి...?
- ✤ మావోయిస్టు అంటే ఏమిటి..?
- ✤ ఉల్ఫాస్ అంటే ఏమిటి...?
- ✤ ఎల్.టి.టి.ఈ అంటే ఏమిటి...?
- ✤ వేగుచుక్క అంటే ఏమిటి..?
- ✤ నక్సలైట్ అంటే ఏమిటి...?

**23. ఫోర్త్ ఎస్టేట్ ప్రతినిధులుగా రాయకూడని పదాలు.**

**24. జర్నలిస్టులు సమాజ రక్షకులు- చిన్నస్థాయి సెలబ్రిటీలు.**

**25. జర్నలిస్టులారా...జర్నలిజం రూపు మారుతుంది.**

**26. 'రిపోర్టర్లు కావలెను' అనే ప్రకటనలు పట్ల యువత అప్రమత్తంగా ఉండాలి.**

**27. సోషల్ మీడియా చాలావరకు ఎదిగింది.**

**28. జర్నలిస్టులకు "మీడియా అక్రిడేషన్" ఏ మాత్రం గుర్తింపు కాదు.**

**29. వీడియో జర్నలిస్టులు కావాలనుకుంటున్నారా...!**

✤ కెమెరా/మొబైల్ స్థిరంగా పట్టుకోవడం.

✤ బ్యాక్ గ్రౌండ్ చూసుకోవటం.

✤ కెమెరా/మొబైల్ పట్టుకునే విధానం.

✤ వీడియో షాట్స్ –లైటింగ్.

✤ పోర్ట్రైట్ విజువల్స్.

✤ ల్యాండ్ స్కేప్ విజువల్స్.

✤ టిల్ అప్ విజువల్స్.

✤ టిల్ డౌన్ విజువల్స్.

✤ లెఫ్ట్ టూ రైట్ పానింగ్.

✤ రైట్ టు లెఫ్ట్ పానింగ్.

✤ లాంగ్ షాట్.

✤ మిడిల్ షాట్.

✤ క్లోజ్ షాట్.

- ఫుల్ ఫ్రేమ్.
- బస్ట్ షాట్.
- ఏరియల్ వ్యూ.
- రన్నింగ్ షాట్స్.
- విజువల్ టైమింగ్.
- పర్ఫెక్ట్ ఫ్రేమ్.
- కెమెరా మూమెంట్స్.
- విజువల్ %ుజ=.
- క్లోజ్ అప్ షాట్.
- గెయిన్ అప్ షాట్స్.
- రిఫ్లెక్ట్ షాట్స్.
- స్పెషల్ ఎఫెక్ట్స్.

**30. ఒక జర్నలిస్ట్‌గా రైతుల కోసం మనం మనపాత్ర.**

RAJA RATNAM TRUST HOPE FOR ALL

# 1. జర్నలిజం ఆరంభం - నాటి పత్రికల వైఖరి

## (1) కుంఫిణీ యుగం నాటి జర్నలిజం

1830-1857 మధ్య కాలంలో తెలుగు పత్రికల ఆరంభకాలంగా చెప్పబడుతుంది. భారతదేశ ప్రత్రికారంగంలో ఇదో నూతన అధ్యాయం. అది ఈస్ట్ ఇండియా కంపెనీ పరిపాలనా కాలం. ఈ కాలంలో ముంబై, కోల్‌కత్తా, చెన్నై నగరాల నుండి తెలుగుపత్రికలు ముద్రణ అయ్యి రాష్ట్రంలో ప్రధాన నగరాల మార్కెట్‌లో అందుబాటులో ఉండేవి. ఆనాటి పత్రికారంగానికి ఏ రాజకీయ రంగులు లేవు. నిస్వార్ధంగా ఈ పత్రికలు సమాజ సంస్కరణ కోసం పని చేశాయి. మన భారత దేశ సంస్కరణోద్యమం, విద్య, సాంస్కృతిక విషయాల ప్రచురణలు ద్వారా నాటి తెలుగు పత్రికలకు ప్రజలు, పాలకులు, అభిమాన పాఠకులు అయ్యారు.

## (2) అచ్చ తెలుగు పత్రికల ఆవిర్భావం..!

1835లో చెన్నైలో ముద్రణ కాబడిన "సత్యదూత"అనేది నాటి బళ్ళారి అనబడే క్రైస్తవ సంఘం నడిపిన అచ్చమైన తొలితెలుగు పత్రికగా చెప్పబడుతుంది. దీని నిర్ధారణకు సరియైన ఆధారాలు లేవు. అలాగే 1831నాటికే "తెలుగు జర్నల్"అనే తెలుగు పత్రికను మద్రాస్ లండన్ మిషన్ సొసైటీ నడిపినట్లు తెలుస్తుంది. మొత్తం మీదట 1833నాటికే తెలుగు జర్నలిజం ఆవిర్భావం జరిగినట్లు కొన్ని ఆధారాలు ఉన్నా... ఇవి క్రైస్తవ మత పత్రికలుగా తెలుస్తుంది.

## (3) స్వాతంత్ర్యానికి ముందు జర్నలిజం

1947 కి ముందు ఏ రాజకీయ రంగులు పూసుకోని జర్నలిజం ఈ సమాజంలో నాడు పాతుకుపోయిన మూఢనమ్మకాలు, అంధ విశ్వాసాల నుండి ప్రజలలో చైతన్యం కల్గించి మారుతున్న కాలానికి అనుగుణంగా మనిషిని మార్చింది.

### (4) సామ్యవాద భావజాలానికో...జర్నలిజం

దేశానికి స్వాతంత్ర్యం రావాలి అంటే సరికొత్త మార్గాల బాట పట్టాల్సిన అవసరం ఉందని ఆనాడు స్వాతంత్రోద్యమ కాలంలో కొందరు సామ్యవాద భావజాలానికి ఆకర్షితులైనవారు, అదే భావజాలం కలిగిన కొన్ని పత్రికలు సామ్యవాద భావజాలం, అతివాద రాజకీయ ప్రచారం చేయడం ద్వారా సామ్యవాద భావజాల జర్నలిజం వచ్చింది.

### (5)స్వాతంత్రోద్యమం కోసం నాటి జర్నలిజం

నాడు ఏ రాజకీయ రంగు పూసుకోని జర్నలిజం ప్రజలను పరాయి పాలకులకు బానిసలు కారాదని ప్రజల్లో చైతన్యం రగిలించింది. బానిస సంకెళ్లు తెంచుకోమంది. స్వాతంత్ర్యం సాధన కు ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని నింపింది. దేశ స్వాతంత్ర్యం కోసం నాటి జర్నలిజం బ్రిటీష్ పాలకులను లక్ష్యసాధనకు నినదిస్తూ... నిలదీస్తూ... అక్షరసమరం చేసింది నాటి జర్నలిజం.

### (6) విప్లవాత్మక జర్నలిజం

ఈ తరహా జర్నలిజం కూడా మన దేశ స్వాతంత్రోద్యమ కాలంలోనే ఆవిర్భావం జరిగింది. తెల్లవారి బానిస సంకెళ్ళు తెంచుకునేందుకు అహింసాయుత పోరాటంలో విసిగిపోయిన కొందరు నాటి దేశ పౌరులు ఇక వారిపై ఎదురుదాడి చేయక తప్పదని పోరాట దిశగా అడుగులు వేశారు. విప్లవ ఉద్యమాన్ని, విప్లవ చరిత్రను ప్రతిఫలిస్తూ... విప్లవ భావాల ప్రచారం, విప్లవ సాహిత్యాన్ని, కవిత్వంకి కొన్ని పత్రికలు ఆదరణ కల్పించాయి.

### (7) నక్సల్బరీ పత్రికలదో... జర్నలిజం

1971లో తెలుగు జర్నలిజంలో ఈ తరహా పత్రికలు జీవం పోసుకున్నాయి. వీటిలో 'జనశక్తి'పత్రిక మొట్టమొదటి నక్సల్బరీ పత్రికగా చెబుతారు. ఒకనాటి పీపుల్స్‌వార్ గ్రూప్ దళ నాయకుడు కొండపల్లి

సీతారామయ్య ఆధ్వర్యంలో 'పిలుపు'అనే పత్రిక నడిచింది. ఇక విమోచన, క్రాంతి, ప్రజా పంథా, ప్రతిఘటన, నక్సల్బరీ, రాడికల్ మార్చ్, కార్మిక పథం, విజృంభణ, తిరుగుబాటు వంటి పత్రికలు అన్నీ ఏ పత్రికలోను వ్యాపార ప్రకటనలు లేకుండా ఓ సిద్ధాంత పరంగా పనిచేశాయి.

**(8) విషనాగుల పుట్టల్లా...మారిన ఆధునిక జర్నలిజం**

ఆధునిక జర్నలిజం పేరిట తెలుగు మీడియా రంగంలో ఎన్నో మార్పులు వచ్చాయి. 1995 తరువాత ఒకనాటి ఆధునిక జర్నలిజంతో పాటు 2005 సంవత్సరం తరువాత మరింత టెక్నాలజీ, 2015 నాటికే జర్నలిజం కొత్తరూపుకు మారుతూ వచ్చింది. ఇక నడుస్తున్న ఈ కాలంలో సోషల్ మీడియానే జర్నలిజంగా మారిపోయింది. ఇక ఇక్కడే జర్నలిజం పసుపు, ఎరుపు, బులుగు, కాషాయం, పచ్చ, గులాబీ ఇలా జర్నలిజానికి రాజకీయ పార్టీల రంగులు పూసి పార్టీకో రంగులే ప్రాధాన్యంగా ఇజంలా జర్నలిజానికి రంగులు పులిమేశారు. ఇక ప్రస్తుత జర్నలిజం స్వార్ధ రాజకీయాలకు, దొరల్లా సమాజాన్ని, పలు సంస్థలను అడ్డూ-అదుపూ లేకుండా దోచుకోవడానికి, జర్నలిస్ట్ లే... తమ మీడియా సంస్థలకు దోచిపెట్టే ఏజంట్స్‌గా నియామకం చేస్తూ జర్నలిజానికి నల్లటి ముసుగు వేసి చీకటి వ్యవహారాలతో ఈనాటి మీడియా సంస్థలు అన్నీ కలిసి విషనాగుల వలయంలా అవినీతి పుట్టలు పెట్టుకున్నాయి.

# ౨. తొలితరం దినపత్రికలు - ప్రత్యేక గుర్తింపు

**సు**మారు 116 సంవత్సరాలుగా తెలుగు పత్రికా రంగంలో ఇప్పటికీ తనకంటూ ఓ ప్రత్యేక స్థానం కలిగి, ప్రజాక్షేత్రంలో ప్రజల మన్నన పొందుతూ... టెక్నాలజీకి అనుగుణంగా ఎప్పటికప్పుడు మార్పు చెందుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నడుస్తున్న పత్రిక "ఆంధ్రపత్రిక"గా చెప్పుకోవచ్చు. 1908లో కాశీనాధుని నాగేశ్వరరావు బొంబాయి నుంచి ఆంధ్ర పత్రికను వారపత్రికగా ప్రారంభించడం జరిగింది. అప్పట్లో బొంబాయిలో తత్వబోధిని అనే ముద్రణాశాలలో ఈ ఆంధ్రపత్రిక పేపర్ని ముద్ర వేయడం చేసేవారు. అనంతరం ఈ ఆంధ్రపత్రిక ఆంధ్రుల జాతీయ పత్రికగా అవతరించింది. అప్పట్లో ఆంధ్రపత్రిక తొలి సంపాదకులుగా ఆవటిపల్లి నారాయణరావు పనిచేశారు. అనంతరం ఈ పత్రికను బొంబాయి నుండి 1914లో కొన్ని మార్పులకు అనుగుణంగా మద్రాసు (చెన్నై)కు మార్చడం జరిగింది. నాడు మద్రాసు నుండి వెలవడుతున్న నేపథ్యంలో ఈ పత్రిక వారపత్రిక నుండి దినపత్రికగా రూపు మారింది. దినపత్రికగా మార్పు చెందిన ఆంధ్ర పత్రికకు చెన్నై నగరం కేంద్రంగా కాశీనాధుని నాగేశ్వరరావు సంపాదకులుగా పని చేశారు. ఈ పత్రిక దేశ స్వాతంత్ర ఉద్యమ కార్యక్రమాలను కథనాలను రాస్తూ... భారతదేశ స్వాతంత్ర్య సాధనకు ఎంతో సహకారం అందించింది. సహాయ నిరాకరణ ఉద్యమంలో భారతీయ జాతీయ పత్రికగా గుర్తింపు పొందిన "ఆంధ్రపత్రిక" మిగతా జాతీయ పత్రికలతో పాటు దేశ స్వాతంత్ర్యపోరులో జూలు విదిల్చింది, సింహంలా గాండ్రించి స్వాతంత్ర్య ఉద్యమ పోరాటాలకు అండగా నిలిచింది.

నూతన స్వాతంత్ర ఉద్యమంలోకి నడిపించే విధంగా ఉత్సాహపూరిత సంపాదకీయాలను ఈ పత్రిక ప్రచురించేది. చరిత్ర సాంస్కృతి సాహిత్యాంశాలతో ఈ పత్రిక నడిచింది. కాశీనాధుని నాగేశ్వరరావు పంతులు కృష్ణా జిల్లాకు చెందినవారు ఈయన ప్రాథమిక విద్యను ఆయన స్వగ్రామంలో

ఆ తర్వాత, కృష్ణాజిల్లాలోని బందరు, గుంటూరు జిల్లా మరియు చెన్నై వంటి ప్రాంతాలలో బి.ఏ, వరకు చదువుకున్నారు. గడిచిపోయిన ఆనాటి రోజుల్లో తలనొప్పి, జలుబు, ఒంటి నొప్పులు వంటి వ్యాధులకు నివారణ కోసం అమృతాంజన్ కనిపెట్టింది ఈయనే. అమృతాంజన్ బామ్‌కి అప్పట్లో ఎంతో పేరుండేది. ఈ అమృతాంజన్ ప్రోడక్ట్ ద్వారా కూడా నాగేశ్వరరావు ఆర్థికంగా ఎదిగారు.

దేశభక్తితో సామాజిక బాధ్యత కలిగి ఒక పేపర్‌ను ప్రారంభించి పేపర్ ద్వారా స్వాతంత్ర ఉద్యమాన్ని భుజాన మోస్తూ... స్వతంత్ర సాధనలో తన పత్రికను ఒక భాగంగా నిలిపారు. కాశీనాధుని నాగేశ్వరరావు ఎన్నో దానధర్మాలు కూడా చేశారు. ఆయన వ్యక్తిత్వాన్ని బట్టి అడిగిన వారికి లేదనకుండా దానధర్మాలు చేసే విధానాన్ని చూసి కాశీనాధుని వారిని ఆ రోజుల్లోనే "విశ్వదాత" అని పిలిచేవారు. 1908లో ప్రారంభించబడిన ఆంధ్ర పత్రిక అప్పట్లో బొంబాయి నుంచి వెలువడిన ఒకే ఒక తెలుగు పత్రిక అంటే చాలా ఆశ్చర్యం. అలాగే కాశీనాధుని నాగేశ్వరరావు సాహసం అనేది తొలి తెలుగు జాతీయ పత్రికగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మిగతా తెలుగు దినపత్రికల కంటే ముందుగా బీజం వేసింది. కాశీనాథ నాగేశ్వరరావుకి తెలుగు భాషాభిమానం కూడా ఎంతో ఉండేది. ఈ భాషాభిమానంతోనే నాగేశ్వరరావు తమ నివాసప్రాంతాన్ని నాడు తెలుగు పత్రికలకు కేరాఫ్‌గా నిలిచిన చెన్నైకి మార్చుకున్నారు. అప్పట్లో తెలుగులో దినపత్రిక అంటూ ఏదీ రాలేదు 1908 నాటి నుండి  ఇప్పటి వరకు ఎన్నో పత్రికలు వచ్చాయి, పోయాయి. గాని 116 ఏళ్లు చరిత్ర కలిగి నాటినుండి, నేటి వరకు చిన్న, చిన్న అవాంతరాలు ఎదురయినప్పటికి... నేటికి నడుస్తున్న తెలుగు దిన పత్రికల్లో "ఆంధ్రపత్రిక" అనేది ఒక ప్రత్యేక స్థానాన్ని పొందింది. కాశీనాధుని నాగేశ్వరరావు చేతుల మీదుగా నడిచిన/ప్రస్తుతం వేరేవారి సంపాదకత్వంలో నడుస్తున్న "ఆంధ్రపత్రిక" తెలుగువారి జ్ఞానాభివృద్ధికి, భాషాభివృద్ధికి ఎంతో తోడ్పాటున అందించింది. తెలుగు పత్రికలు ప్రారంభించి తెలుగువారికి, దేశానికి ఎన్నోసేవలు అందించారు కాశీనాథని నాగేశ్వరరావు. కాశీనాధుని నాగేశ్వరరావు సాహిత్య

సేవను గుర్తించి అప్పట్లో విశాఖపట్నంలోని ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి "కళా ప్రపూర్ణ" అనే బిరుదు పొందారు. గాంధీ మహాత్ముని పిలుపును అందుకొని కాశీనాధుని వారు 1930లో ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొన్నారు. సుమారు 65 ఏళ్ల వయసులో గాంధీజీ బాటలో నడిచి, ఆరు నెలల పాటు జైలు జీవితాన్ని అనుభవించారు. అనంతరం మరికొన్ని సంఘటనలలో కూడా నాగేశ్వరరావు జైలు జీవితం గడపవలసి వచ్చింది. ఒక పత్రిక సంపాదకులుగా తెలుగు భాషకు, పుట్టిన దేశానికి సేవ చేసిన నాగేశ్వరరావుని ప్రత్యేకంగా గుర్తించి ఆంధ్ర మహాసభవారు 1923లో "దేశోద్ధారక" వంటి గొప్ప బిరుదును ఆయనకు ఇవ్వటం జరిగింది. ఇక విజయవాడలోని "దుర్గా కళామందిరం" కాశీనాధుని వారు కట్టించిందేనని ఈతరం వ్యక్తులకు చాలావరకు తెలిసి ఉండకపోవచ్చు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సరికొత్త తెలుగు రాష్ట్రంగా ఏర్పడిన నాయకులలో వారు ఒకరు. ఇంత గొప్ప చరిత్ర కలిగిన ఒక పత్రిక సంపాదకులు ఆయన కాశీనాథని నాగేశ్వరరావు ఏప్రిల్ 1938లో కన్ను మూశారు. దేశానికి, రాష్ట్రానికి, దిశానిర్దేశం చేస్తూ గొప్ప పత్రికా సంపాదకులుగా పేరు సాధించి విలువలతో జర్నలిజం చేసి జర్నలిస్టుల విధానాలను కాపాడుతూ... తెలుగు జర్నలిజంలో ఒక గట్టి పునాది రాయిలా... ఆంధ్రపత్రికను నిలిపారు. కాశీనాధుని నాగేశ్వరరావు నడిపిన ఈ పత్రికతో పోలిస్తే.... చరిత్ర అనేది ఏ పత్రికకు లేకపోయినా.... కొద్దిలో కొద్దిగా 1902లో ప్రారంభమైన "కృష్ణా పత్రిక" "ఆంధ్రపత్రిక"కు సరి సమానంగా పోల్చబడి చూపబడుతుంది. కృష్ణా పత్రిక కూడా మొదటి తరంలో, ఆంధ్రపత్రికకు ముందునాటి పత్రిక అయినప్పటికీ ఆ రోజుల్లో "కృష్ణా పత్రిక" "ఆంధ్రపత్రిక"లు ఒకేలా పనిచేశాయి. ఆ పత్రికలకు ఉన్న గౌరవస్థానం నాటికి- నేటికి పెద్దగా ఇతర పత్రికలకు లేదు. నిజంగా విలువలు కలిగిన జర్నలిజానికి అక్షర బద్ధంగా కట్టుబడి ఉన్న నాటి తెలుగు దినపత్రికల ఘన చరిత్ర ఇది.

# 3. జర్నలిజంలోని విభాగాలు-వాటి గురించి వివరణ

**జ**ర్నలిజంలో పలురకాల విభాగాలు ఉన్నాయి. వాటిని కూడా ఏ విభాగం అయితే ఆ విభాగపు జర్నలిజంగా పిలుస్తారు. ఏ విభాగంలో వార్తలు సేకరించి ఆ విభాగానికి చెందిన వార్తలను ఫ్రేమ్ చేసి పలు రకాల సమాచార సాధనాల ద్వారా ప్రింట్- ఎలక్ట్రానిక్-సోషల్, డిజిటల్ మీడియాలు ద్వారా వార్తలు పబ్లిష్/ప్రసారం చేయడం జర్నలిజంగా చెపుతారు. ఈ జర్నలిజం అనే ఒకే ఒక్క విధానంతో వార్తలు అంటూ మీడియా సంస్థలు ప్రజాక్షేత్రంలోకి పలురకాల వార్తలు తీసుకెళుతున్నాయి. మనకు తెలిసి తెలుగు రాష్ట్రాలలో 'నేర వార్తలు కవర్ చేసే వ్యక్తిని క్రైమ్ రిపోర్టర్' అని అతను చేసేది క్రైమ్ జర్నలిజం అని, అలాగే 'వ్యవసాయానికి, స్పోర్ట్స్‌కి చెందిన వార్తలు కవర్ చేసే వారిని' అగ్రి జర్నలిస్ట్, స్పోర్ట్స్ జర్నలిస్టులు అనే హోదాలు మీడియా సంస్థలు ఇస్తున్నాయి కదా...! అగ్రి జర్నలిజం, స్పోర్ట్స్ జర్నలిజం' అని చెప్పబడుతున్నప్పుడు ఏ విభాగపు వార్తలు కవర్ చేసే వారిని ఆ విభాగపు జర్నలిస్టులుగా, వారు కవర్ చేసే విభాగాన్ని ఆయా విభాగపు జర్నలిజంగా చెప్పుకోవడమేగానీ జర్నలిజాన్ని విభాగాలుగా చూసే పరిస్థితి మన తెలుగు మీడియారంగంలో పెద్దగా లేదు. అయితే ఇక్కడ ఒకటి మనం గమనంలో పెట్టుకోవాలి. చాలా వరకు మన తెలుగు రాష్ట్రాలలో క్రైమ్ జర్నలిజంలో/ క్రైమ్ జర్నలిస్ట్, ఇన్వెస్టిగేటివ్ జర్నలిజంలో/ఇన్వెస్టిగేటివ్ జర్నలిస్ట్, అగ్రి జర్నలిజంలో/అగ్రి జర్నలిస్ట్ అనే పదాలు వాడుతున్నప్పుడు మిగతా విభాగాలను ఆయా విభాగపు జర్నలిజం అని పిలవడం తప్పు అని కొందరు అభిప్రాయ పడుతున్నారు.

మరో విషయం ఏమిటంటే ఇతర రాష్ట్రాలతో పాటు మనదేశంలో విభాగానికి చెందిన విధానాన్ని ఆయా విభాగపు జర్నలిజంగా పిలుస్తున్నారు. మీడియా సంస్థల్లో కూడా ఏ విభాగానికి ఆ విభాగంగా జర్నలిస్టులను విడివిడిగా

ఐడీ కార్డ్స్ ఇచ్చి మరీ ఆయా విభాగాలు జర్నలిజం/జర్నలిస్ట్‌లుగా గుర్తింపును ఇస్తారు. కానీ మన తెలుగు రాష్ట్రాలలో మాత్రం జర్నలిజంలో ఎన్ని విభాగాలు ఉన్నా.... ఆయా విభాగాలకు చెందిన ప్రత్యేక జర్నలిస్ట్ అని గుర్తింపు ఇవ్వకుండానే అన్ని రకాల వార్తలకు జర్నలిజం ఒకటే... ఏ వార్తను కవర్ చేయడానికైనా ఒకే జర్నలిస్టుని వాడేస్తుంది తెలుగు మీడియారంగం. అవసరానికి మాత్రం క్రైమ్, అగ్రి, పొలిటికల్, బీట్ జర్నలిస్టులను ఎలా ఉపయోగించుకుంటుంది. జర్నలిజంలో ఏ విభాగాలు లేవు, జర్నలిజంలో ఏ రకాలు లేవు అనేవారు ఆలోచించాలి. మీడియా సంస్థలు జర్నలిజాన్ని రకాలుగా, పలు విభాగాలుగా విడదీసి ఒక్క ఎంప్లాయితో పోయే విషయానికి పదిమందికి అవకాశం కల్పించి ఆయా విభాగపు ప్రత్యేక జర్నలిస్టుగా నియామకం చేసి ఇచ్చే సచ్చు-పుచ్చు జీతాలు కూడా ఎందుకు దండగ అని అన్ని విభాగాల వార్తలను ఒక్కడే కవర్ చేసేలా జర్నలిజం అంతా ఒకటే... అంటూ నియామకం చేసుకున్న జర్నలిస్టులచే ఎద్దు చాకిరీ చేయిస్తున్నాయి ఈ మీడియా సంస్థలు. ఆ ఒక్క జర్నలిజం క్రిందనే అన్నిరకాల వార్తలు కవర్ చేస్తూ శ్రమదోపిడీకీ గురవుతూ... 24 గంటలు,365 రోజులు జర్నలిజం అనే చట్రంలో చిక్కి జర్నలిజం అంటే ఒకటే అనుకుని జర్నలిజంలో సర్వశక్తులు ధారబోస్తున్నాం. ఎడ్యుకేషన్ అనేదాని క్రింద పది, ఇంటర్, డిగ్రీ, పీజీ, పీ. హెచ్.డీ అని విభాగాలు, పలు రకాల కోర్సులు ఉన్నట్లు ఆయా కోర్సులలో చదివే వారిని ఇంటర్, డిగ్రీ, పీజీ స్టూడెంట్ అని పిలుస్తున్నారే.. జర్నలిజంలో కూడా ఏ విభాగానికి చెందిన విభాగం పేరుతో జర్నలిజాన్ని జర్నలిస్టులను పిలిస్తే తప్పా....? ఆయా విభాగాలని క్రైమ్, అగ్రి, స్పోర్ట్స్ జర్నలిజం అని పిలవడం తప్పా...?

ఇక అసలు విషయానికి వద్దాం.....జర్నలిజంలో దాదాపు 20కి పైగా పలురకాలుగా జర్నలిజంలో విభాగాలు ఉన్నట్లు గుర్తించబడింది. ఇలా జాతీయస్థాయిలో గుర్తించబడిన జర్నలిజం వాటి విధానం, ప్రత్యేకత మనం తెలుసుకుందాం.

## జర్నలిజంలో విభాగాలు

(1) అగ్రికల్చర్ జర్నలిజం.

(2) ఆర్ట్స్ జర్నలిజం.

(3) బిజినెస్ జర్నలిజం.

(4) సెలబ్రిటీ జర్నలిజం.

(5) సివిక్ (పౌర) జర్నలిజం.

(6) కమ్యూనిటీ జర్నలిజం.

(7) క్రైమ్ జర్నలిజం.

(8) సాంస్కృతిక జర్నలిజం.

(9) సైబర్ జర్నలిజం.

(10) వాతావరణ జర్నలిజం.

(11) స్పోర్ట్స్ జర్నలిజం.

(12) పొలిటికల్ జర్నలిజం.

(13) సైటిఫిక్ జర్నలిజం.

(14) లైఫ్ స్టైల్ జర్నలిజం.

(15) ఎడ్యుకేషన్ జర్నలిజం.

(16) డిఫెన్స్ జర్నలిజం.

(17) ఫ్యాషన్ జర్నలిజం.

(18) ఎన్విరాన్ మెంటల్ జర్నలిజం.

(19) పరిశోధనాత్మక జర్నలిజం.

(20) కామిక్/గ్రాఫిక్ జర్నలిజం.

(21) టాబ్లాయిడ్ జర్నలిజం.

## జర్నలిజంలో విభాగాలు వాటి వివరణ

### (1) అగ్రికల్చరల్ జర్నలిజం

అగ్రికల్చరల్ జర్నలిజం అనేది ఒక ఆధునిక జర్నలిజం. గత కొంతకాలం నుండి ఇటీవల ఈ జర్నలిజం పెరుగుతూ వస్తోంది. వ్యవసాయ

జర్నలిస్ట్ యొక్క పని వ్యవసాయ భూముల సమస్యలు, ఒక ప్రాంతంలోని రైతుల సమస్యలు, అలాగే ఆధునిక వ్యవసాయ పద్ధతులు ఇంకా సాంకేతికతలకు సంబంధించిన వార్తలను అందించడం. ఈ రకమైన జర్నలిజం ఇటీవల యువతలో బాగా ప్రాచుర్యం పొందింది. అనేక కళాశాలలు వ్యవసాయ జర్నలిజం కోసం ప్రత్యేక కోర్సులను అందిస్తున్నాయి, మరియు అనేక పరిశ్రమల ద్వారా ఈ కోర్సుకు డిమాండ్ పెరుగుతుంది. అనేక దేశాలలో వ్యవసాయానికి సంబంధించిన సమాచారాన్ని పంచుకోవడానికి ప్రత్యేక వార్తా ఛానెల్‌లు మరియు వార్తాపత్రికలు ఉన్నాయి.

## (2) ఆర్ట్స్ జర్నలిజం

ఈ క్షేత్రం కళాభిమానుల కోసం, నృత్యం, సంగీతం, సాహిత్యం, చలనచిత్రాలు, నాటకం, పెయింటింగ్, కవిత్వం మరియు మరెన్నో వివిధ రకాల కళలు ఉన్నాయి. ఆర్ట్స్ జర్నలిస్ట్ యొక్క పని కళా ప్రపంచం యొక్క ధోరణిని విశ్లేషించడం మరియు దానికి సంబంధించిన వార్తలను ప్రేక్షకులతో పంచుకోవడం. ఆర్ట్స్ జర్నలిజం చాలా మంది ప్రేక్షకులచే వార్తలు రాయించుకోబడుతుంది. అందువల్ల అనేక వార్తాసంస్థలు ప్రతి కళారంగానికి సంబంధించిన వార్తలను సేకరించేందుకు వేర్వేరు వ్యక్తులను నియమించుకుంటాయి.

## (3) బిజినెస్ జర్నలిజం

బిజినెస్ జర్నలిజం అనేది ప్రపంచ వ్యాప్తంగా వ్యాపారం గురించి వార్తలను సేకరించడం. ఒక బిజినెస్ జర్నలిస్ట్ మార్కెట్‌లో కొత్త ఉత్పత్తులను ప్రారంభించడం, యూనియన్‌లు మరియు కంపెనీల సేకరణ, కంపెనీల పనితీరు, ఆర్థిక హెచ్చుతగ్గులు మొదలైన వాటి గురించి వార్తలను సేకరించాలి. వ్యాపారం గురించి వార్తలను నివేదించడానికి గొప్ప నైపుణ్యాలు అవసరం ఎందుకంటే ఇది జర్నలిజం యొక్క అత్యంత కష్టతరమైన రకాల్లో ఒకటి.

అందువల్ల, వ్యాపార జర్నలిస్టులు వ్యాపార ప్రపంచం గురించి ఖచ్చితమైన వార్తలను రూపొందించడానికి బాగా శోధించిన విశ్లేషణాత్మక నివేదికలను సిద్ధం చేయాలి. ఇది కాకుండా, వ్యాపార జర్నలిస్ట్ వ్యాపార సంబంధిత కుంభకోణాలను బహిర్గతం చేయడం ద్వారా మరియు సాధారణ ప్రజలకు వాటి గురించి అవగాహన కల్పించడం ద్వారా కూడా వార్తలను రూపొందించవచ్చు. 2006లో ఓ ప్రముఖ ఛానల్ ఇంటర్వ్యూలో నన్ను బిజినెస్ జర్నలిస్ట్‌గా చేయగలరా...? అని అడిగారు. బిజినెస్ జర్నలిజం ఒకటి ఉంటుందా...! అని నేను ఆశ్చర్యపోయాను.

**(4) సెలబ్రిటీ జర్నలిజం**

ఛాయాచిత్రకారులు అనే పదం గత కొన్ని సంవత్సరాలుగా బాగా ప్రాచుర్యం పొందింది. సినీ తారలు, గాయకులు, సంగీత విద్వాంసులు మరియు వ్యాపార దిగ్గజాలు వంటి ప్రముఖుల గురించి వార్తలను సేకరించడానికి పని చేసే ప్రముఖ పాత్రికేయులకు ఈ పదం ప్రత్యేకంగా ఇవ్వబడింది .

సెలబ్రిటీ జర్నలిజం అనేది సెలబ్రిటీల వృత్తిపరమైన మరియు వ్యక్తిగత జీవితాల గురించి వార్తలను అందించడమే. సెలబ్రిటీలను ఇంటర్వ్యూ చేయడం, గాసిప్‌లను నివేదించడం కూడా ఇందులో ఉన్నాయి. ప్రముఖుల గురించిన వార్తలను చదవడం లేదా చూడటం ద్వారా ఎక్కువ మంది పాత్రికేయ ప్రేక్షకులు తమను తాము అలరిస్తారు.

**(5) సివిక్ (పౌర) జర్నలిజం**

ఈ ఫీల్డ్ ప్రజల ప్రజాస్వామ్య హక్కును అంటే వాక్ స్వాతంత్రాన్ని ఉపయోగించడం ద్వారా వార్తలను ఉత్పత్తి చేస్తుంది. ఒక పౌర పాత్రికేయుడు సాధారణ ప్రజలను ఇంటర్వ్యూ చేస్తాడు. అలాగే వారి సమస్యలు లేదా అభిప్రాయాల గురించి అడుగుతాడు. ఈ విధంగా సేకరించిన సమాచారం వార్తా కథనాలను రూపొందించడానికి మరియు మొత్తం ప్రపంచానికి అందించడానికి ఉపయోగించబడుతుంది. ఒక పౌర పాత్రికేయుడు వార్తా

కథనాలను రూపొందించడానికి చాలా పరిశోధనలు చేయాలి మరియు ప్రజల మధ్య ఉండాలి.

## (6) కమ్యూనిటీ జర్నలిజం

ఈ ఫీల్డ్ నిర్దిష్ట సంఘం, పట్టణం, పరిసరాలు లేదా ప్రాంతం గురించి వార్తలను ఉత్పత్తి చేస్తుంది. కాబట్టి దీనిని సామాన్యులు లోకల్ జర్నలిజం అని కూడా పిలుస్తారు. కమ్యూనిటీ వార్తలను అక్షరాస్యులైన పాఠకులు తీవ్రంగా పరిగణించరు. అయినప్పటికీ, ఇది వృద్ధులలో గొప్ప పాఠకులను కలిగి ఉంది. వాస్తవానికి కమ్యూనిటీ వార్తలు ప్రపంచం లేదా జాతీయ వార్తల కంటే దగ్గరగా ఉన్న వ్యక్తులను ప్రభావితం చేస్తాయి. కథలు, జోకులు, సంస్మరణ వార్తలు, ప్రజలు పంచుకునే అభిప్రాయ కథనాలు కూడా ఈ తరహా జర్నలిజంలో భాగమే.

## (7) క్రైమ్ జర్నలిజం

జర్నలిజం ప్రారంభం నుండి క్రైమ్ జర్నలిజం ఎల్లప్పుడూ ప్రజాదరణ పొందింది. జాతీయంగా లేదా అంతర్జాతీయంగా జరుగుతున్న నేరాల గురించి తెలుసుకోవాలని ప్రజలు ఎప్పుడూ ఉత్సుకతతో ఉంటారు. వారు ఎప్పుడూ సరిగ్గా ఏమి జరిగిందో తెలుసుకోవాలనుకుంటూ ఉంటారు మరియు క్రిమినల్ కేసుల గురించి ఖచ్చితమైన వివరాలను కోరుకుంటారు. ప్రజలు అలాంటి వార్తలను వినోదభరితంగా మరియు వినోదాత్మకంగా భావిస్తారు.అయితే, క్రైమ్ జర్నలిస్ట్ చివరి నాటికి ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించడానికి చాలా ప్రయత్నాలు మరియు పరిశోధన అవసరం. క్రైమ్ వార్తలు ఎక్కువగా హింస, ప్రతీకారం, దురాశ, అవినీతి, డ్రగ్స్ మొదలైన వాటిపై ఆధారపడి ఉంటాయి. సమర్థవంత మైన క్రైమ్ జర్నలిస్టుగా మారడానికి, జర్నలిస్ట్ అన్ని ముఖ్యమైన సంఘటనలను అందుకోవడానికి బలమైన పరిచయాలను కలిగి ఉండాలి.

### (8) సాంస్కృతిక జర్నలిజం

ప్రపంచం విభిన్న సంస్కృతులు మరియు మతాలతో నిండి ఉంది. వివిధ దేశాలలోని విభిన్న సంస్కృతులు మరియు మతాల గురించి ప్రజలకు తెలియదు, ఈ కారణంగా, సాంస్కృతిక జర్నలిజం చిత్రంలోకి వచ్చింది. సాంస్కృతిక పాత్రికేయుని పని ప్రపంచంలోని విభిన్న సంస్కృతులను అన్వేషించడం మరియు వివిధ ఆచారాలు, పండుగలు, చరిత్ర, భాషలు మరియు ఆ సంస్కృతుల కళల గురించి నివేదించడం. ఈ రంగం జర్నలిస్టుకు ప్రపంచంలోని వివిధ ప్రాంతాలలో ప్రయాణించడానికి మరియు నివసించడానికి పని చేయడానికి అవకాశం కల్పించడానికి సరదాగా ఉంటుంది. అయితే, ఇది కేవలం ఆహ్లాదకరమైనది మాత్రమే కాదు, ఈ రంగంలో రాణించడానికి గొప్ప నైపుణ్యాలు మరియు స్థిరమైన అభ్యాసం అవసరం. ఉదాహరణకు జర్నలిస్ట్ వివిధ సంస్కృతుల గురించి సమాచారాన్ని పొందడానికి స్థానిక భాషను నేర్చుకోవాలి.

### (9) సైబర్ జర్నలిజం

ఈ జర్నలిజం రంగం శరవేగంగా అభివృద్ధి చెందుతోంది. ఇంటర్నెట్‌ను కనుగొన్న వెంటనే ఇది ఉనికిలోకి వచ్చింది. సైబర్ జర్నలిజాన్ని ఆన్‌లైన్ జర్నలిజం అని కూడా అంటారు. సైబర్ స్పేస్‌లో జరుగుతున్న సంఘటనల గురించి సైబర్ జర్నలిస్ట్ నివేదిస్తాడు. ఇందులో సైబర్ నేరాలు, ఆన్‌లైన్ ఈవెంట్‌లు మొదలైనవి ఉంటాయి. ఈ రకమైన జర్నలిజం దాని ఆసక్తికరమైన పనిశైలి కారణంగా చాలామంది యువకుల ప్రముఖ కెరీర్ ఎంపికగా మారింది.

### (10) వాతావరణ జర్నలిజం

ఈ రకమైన జర్నలిజం యొక్క పని దాని పేరుతో స్వీయ-వివరణాత్మకమైనది. ఇది జర్నలిజం యొక్క పురాతన రకాల్లో ఒకటి మరియు సాధారణంగా ప్రజలచే పక్కదారి పట్ట బడుతుంది. అయినప్పటికీ, వారి

రోజువారీ కార్యకలాపాల కోసం వాతావరణ సూచనపై ఆధారపడే రైతుల వంటి జనాభా ఇప్పటికీ ఉంది.

**(11) స్పోర్ట్స్ జర్నలిజం**

ఈ రకమైన జర్నలిజం స్పోర్ట్స్ ఈవెంట్, స్పోర్ట్స్ సిరీస్ లేదా స్పోర్ట్స్ పర్సన్‌ను కవర్ చేయడానికి సంబంధించినది. ఈ రంగం వివిధ దేశాలకు వెళ్లడం, ప్రత్యక్ష–క్రీడా ఈవెంట్‌లను చూసే అవకాశం మరియు క్రీడాకారులను కలిసే అవకాశాలు వంటి అదనపు ప్రయోజనాలతో పనిచేయడం సరదాగా ఉంటుంది. ఈ రంగంలో పని చేయడానికి ఆట నియమాల గురించిన జ్ఞానం, సర్వవ్యాప్తి, మంచి కమ్యూనికేషన్ నైపుణ్యాలు మొదలైన నైపుణ్యాలు అవసరం.

**(12) పొలిటికల్ జర్నలిజం**

ఈ రకమైన జర్నలిజం ప్రత్యేకమైన రకాల్లో ఒకటి. ఈ క్షేత్రాన్ని స్థానిక రాజకీయ వార్తలు, జాతీయ రాజకీయ వార్తలు మరియు అంతర్జాతీయ రాజకీయ వార్తలు వంటి మూడు వర్గాలుగా విభజించవచ్చు. రాజకీయ జర్నలిస్ట్ రాజకీయ సంఘటనలు (ఎన్నికలు వంటివి) ఎన్నికల ప్రచారాలు, సంస్థలు, గణాంకాలను జాగ్రత్తగా అధ్యయనం చేయాలి మరియు నిష్పాక్షికంగా వార్తలను నివేదించాలి. రాజకీయ జర్నలిస్ట్‌గా ఉండటం చాలా కష్టమైన మరియు ప్రమాదకరమైనపని, ఎందుకంటే మీ అభిప్రాయంతో కూడిన వార్తల కారణంగా ఇది సామాన్య ప్రజల దృష్టిలో మరియు రాజకీయవేత్తల దృష్టిలో మిమ్మల్ని చెడ్డదిగా చేస్తుంది.

**(13) సైంటిఫిక్ జర్నలిజం**

సైన్స్ సంబంధిత వార్తలను సామాన్యులకు నివేదించడమే సైంటిఫిక్ జర్నలిస్టు పని. ఈ రంగంలో పని చేయడానికి ఫీల్డ్‌పై మంచి అవగాహన మరియు సమర్థవంతమైన రచనా నైపుణ్యాలు అవసరం. అతను/ఆమె సాధారణ భాషలో వార్తలను విడదీయాలి, తద్వారా సామాన్యులకు అర్థమయ్యేలా, మెళుకువతో రాజీపడకుండా శాస్త్రీయ పాత్రికేయ రచయితలు సైన్స్ జర్నల్స్,

సైన్స్ సబ్‌స్క్రిప్షన్‌లు మరియు ఇన్ఫర్మేటివ్ ఫీచర్‌ల కోసం వ్రాస్తారు. సైంటిఫిక్ జర్నలిజం పాఠకుల సంఖ్య పెరుగుతోంది. దీనివల్ల సైంటిఫిక్ జర్నలిస్టుల సంఖ్య పెరుగుతోంది.

**(14) లైఫ్ స్టైల్ జర్నలిజం**

ఇటీవలి సంవత్సరాలలో, జీవనశైలి గురించి చదవడానికి ప్రజలలో ఆసక్తి పెరిగింది. లైఫ్ స్టైల్ జర్నలిజంలో సంగీతం, విశ్రాంతి, వినోదం, తోటపని, వంట, ఇల్లు, షాపింగ్, యోగా మరియు వ్యాయామాలు మరియు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు ఉంటాయి. ఈ విభాగం పాఠకులకు మెరుగైన మరియు ఆరోగ్యకరమైన జీవనశైలిని నడిపించడానికి చిట్కాలను అందిస్తుంది.

**(15) ఎడ్యుకేషన్ జర్నలిజం**

ఎడ్యుకేషన్ జర్నలిస్ట్ యొక్క పని విద్యారంగంలో వివిధ సంఘటనలు మరియు పరిణామాలను నివేదించడం. జర్నలిస్టు రూపొందించిన నివేదికలు విద్యా విధానాలను రూపొందించేందుకు విధాన నిర్ణేతలకు సహకరిస్తాయి. ఎడ్యుకేషన్ జర్నలిజం యొక్క ప్రధాన దృష్టి విద్యపై అవగాహన కల్పించడం మరియు ఉన్నత విద్యకోసం వెళ్లేలా ప్రజలను ప్రేరేపించడం. ఎడ్యుకేషన్ జర్నలిజం ప్రేక్షకులు ఎక్కువగా విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు పరిశోధకులు ఉంటారు.

**(16) డిఫెన్స్ జర్నలిజం**

ఈ ఫీల్డ్ దేశంలోని సైనిక బలగాలలో (ఆర్మీ, ఎయిర్ ఫోర్స్ మరియు నేవీ వంటివి) ఏమి జరుగుతుందో దాని గురించి సమాచారాన్ని అందిస్తుంది. ఇది వివిధ సైనిక దళాల తాజా పరికరాలు, సంఘటనలు, సాంకేతికత గురించి వార్తలను అందిస్తుంది. డిఫెన్స్ జర్నలిస్ట్ రూపొందించిన నివేదికలు దేశ రక్షణ గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తాయి. మరియు పౌరులలో దేశభక్తిని పెంపొందిస్తాయి.

## (17) ఫ్యాషన్ జర్నలిజం

వోగ్ మ్యాగజైన్ కాపీని దిండు కింద పెట్టుకుని నిద్రించే జనాభాలో కొంత భాగం ఉంది. ఈ మ్యాగజైన్లు ఫ్యాషన్ మార్కెట్లో తాజా ట్రెండ్ గురించి సమాచారాన్ని అందిస్తాయి. వాటిలో మోడల్స్ ఫోటోలు, ఫ్యాషన్ మోడల్స్, ఇంటర్వ్యూలు మరియు తాజా ఫ్యాషన్ షోల హైలైట్‌లు కూడా ఉన్నాయి. అంతేకాకుండా మ్యాగజైన్స్ ఫ్యాషన్ జర్నలిస్ట్ ఫ్యాషన్ ఛానెల్‌లు, వెబ్‌సైట్‌లు, యూట్యూబ్ ఛానెల్‌లు మొదలైన వాటిలో కూడా పని చేయవచ్చు.

## (18) ఎన్విరాన్‌మెంటల్ జర్నలిజం

పర్యావరణ విలేఖరి పర్యావరణ సంబంధిత సమస్యల గురించి వ్రాస్తాడు మరియు దాని రక్షణ మరియు పరిరక్షణ గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి వ్యాసాలు వ్రాస్తాడు. ఇందులో పర్యావరణ కార్యక్రమాలు, వివిధ కారణాల కోసం పర్యావరణ సంస్థలు నిర్వహించే విధానాలు కూడా ఉన్నాయి. పర్యావరణ విలేఖరి ద్వారా పర్యావరణ సంక్షోభాలను కవర్ చేయవచ్చు.

## (19) పరిశోధనాత్మక జర్నలిజం

**ఈ జర్నలిజంలో 10 విభాగాలు ఉన్నాయి.**

పరిశోధనాత్మక జర్నలిస్ట్ యొక్క పని వాస్తవాలను కనుగొనడం మరియు చాలా ప్రయత్నాలు అవసరమయ్యే కేసులను అధ్యయనం చేయడం. ఇన్వెస్టిగేటివ్ (పరిశోధనాత్మక) జర్నలిజం అనేది, ఈ జర్నలిజంలో చాలా కష్టతరమైన రకాల్లో ఒకటి. ఎందుకంటే కొన్నిసార్లు ఒక కేసు గురించి సమాచారాన్ని కనుగొనడానికి నెలల నుండి సంవత్సరాల వరకు పట్టవచ్చు. ఇన్వెస్టిగేటివ్ జర్నలిస్టులు కుంభకోణాలను బయటపెట్టి ముఖ్యాంశాలుగా మారుస్తారు. రోజువారీ వార్తా పత్రికలలో వాస్తవాలు కనుగొనబడుతున్నందున కొన్నిసార్లు ఒక కథనం ప్రచురించబడుతుంది. ఇన్వెస్టిగేటివ్ జర్నలిస్టు కావాలంటే జ్ఞానం, పట్టుదల, సహనం అనేవి జర్నలిస్ట్‌కి ఉండాలి.

## (20) కామిక్/గ్రాఫిక్ జర్నలిజం

ఇది జర్నలిజంలో అభివృద్ధి చెందుతున్న మరియు ఆసక్తికరమైన శాఖ. కామిక్ మరియు గ్రాఫిక్ జర్నలిజం ప్రింట్ మీడియాలో అంతర్భాగంగా ఉంది, అయితే ఇది ఇటీవల సైబర్ జర్నలిజంలో భాగమైంది. కార్టూన్‌లు మరియు హాస్య పాత్రలు ఇటీవలి వార్తా కథనాల నుండి నిజజీవిత సందర్భాలను వర్ణించడానికి ఉపయోగించబడతాయి. ఈ రకమైన జర్నలిజం ఆకర్షణీయంగా ఉంటుంది మరియు ప్రేక్షకుల దృష్టిని సులభంగా ఆకర్షిస్తుంది. ఈ తరహా జర్నలిజం వార్తాపత్రికలు, నెలవారీ సభ్యత్వాలు మరియు వార్తల వెబ్‌సైట్‌లలో భాగంగా ఉంది.

## (21) టాబ్లాయిడ్ జర్నలిజం

ప్రింట్ మీడియా నుండి వినోదాన్ని కోరుకునే చాలా మంది పాఠకులకు టాబ్లాయిడ్‌లు ఇష్టమైనవి. అనేక అవిశ్వసనీయ వార్తా పత్రికలు మరియు వెబ్‌సైట్‌లతో టాబ్లాయిడ్‌లు దెబ్బతిన్నాయి. ఒక టాబ్లాయిడ్ జర్నలిస్ట్ ప్రముఖుల ఇంటర్వ్యూలు, వారు చేసిన ప్రకటనలు, సినిమా విడుదల తాజా సాంకేతికతలు, కొత్తగా విడుదలైన పుస్తకాలు మొదలైన వాటి గురించి వ్రాస్తాడు. టాబ్లాయిడ్ జర్నలిజం కూడా “ఎల్లో జర్నలిజం” పేరుతో ప్రసిద్ధి చెందింది. టాబ్లాయిడ్‌ల లోని వార్తలు అత్యంత అలంకరించబడినవి మరియు అవిశ్వసనీయమైనవిగా పరిగణించబడింది.

# 4. జర్నలిజంలో జర్నస్టులు పాటించాల్సిన ప్రమాణాలు
## (ప్రపంచ వ్యాప్తంగా న్యూస్ కవరేజిలో 400 కోడ్స్)

జర్నలిస్టులకు వర్తించే నైతిక సూత్రాలు మంచి నీతి–నిజాయితీ కలిగి ఉంటాయి. మీడియా నీతిజర్నలిజం నీతి–నిజాయితీ, విలువలు అనేవి ప్రొఫెషనల్ "కోడ్ ఆఫ్ ఎథిక్స్‌ని కలిగి ఉంటుంది". ఇదే "కానన్స్ ఆఫ్ జర్నలిజం" అని కూడా పిలువబడుతుంది. ప్రాథమిక కోడ్‌లు మరియు నియమాలు సాధారణంగా ప్రొఫెషనల్ జర్నలిజం అసోసియేషన్‌లు మరియు వ్యక్తిగత ముద్రణ, బ్రాడ్‌కాస్ట్ మరియు ఆన్‌లైన్ వార్తా సంస్థల ప్రకటనల్లో కనిపిస్తాయి. ప్రపంచవ్యాప్తంగా పాత్రికేయ వృత్తిలో ఎక్కడైనా న్యూస్ కవర్ చేయడానికి పలు ప్రక్రియలలో దాదాపు జర్నలిస్టులు సుమారు 400 కోడ్స్‌ని కలిగి ఉంది. ఇక జర్నలిస్టులు కూడా వాటిని పాటించి తీరాలి. విభిన్న కోడ్‌లు వాటి కంటెంట్ వివరాలలో విభిన్నంగా ఉండవచ్చు మరియు విభిన్న సంస్కృతీ, సంప్రదాయాల నుండి వచ్చినప్పటికీ చాలామంది సాధారణ అంశాలను మాత్రమే షేర్ చేస్తారు,

ఇందులో సత్యం, ఖచ్చితత్వం మరియు వాస్తవ - ఆధారిత కమ్యూనికేషన్‌లు, స్వాతంత్ర్యం, నిష్పాక్షికత, న్యాయబద్ధత, ఇతరుల పట్ల గౌరవం మరియు పబ్లిక్ జవాబు దారీ, ఇవి ప్రజలకు వార్తా యోగ్యమైన సమాచారాన్ని సేకరించడం, సవరించడం మరియు వ్యాప్తి చేయడం వంటి వాటికి వర్తిస్తాయి.

అనేక విస్తృత నైతిక వ్యవస్థల వలె, జర్నలిజం యొక్క నీతి, హాని యొక్క పరిమితి సూత్రాన్ని ఎల్లప్పుడు కలిగి ఉంటుంది. ఇది హాని కలిగించే సమూహాలకు మెరుగైన గౌరవం మరియు నివేదికల నుండి నిర్దిష్ట వివరాలను నిలిపివేయడం వంటివి కలిగి ఉండవచ్చు. ముఖ్యంగా వీటిలో మైనర్ పిల్లల

పేర్లు, నేర బాధితుల పేర్లు, అటువంటి సమాచారాన్ని విడుదల చేసే వార్తా నివేదికకు సంబంధించిన సమాచారంతో సంబంధం లేని సమాచారం, ఉదాహరణకు, ఒకరి ప్రతిష్టకు హాని కలిగించడం లేదా వారిని అనవసరమైన ప్రమాదంలో పడవేయడం జర్నలిజంరంగంలో ఆత్మహత్యతో సమానం. అలాగే మానసిక ఆరోగ్యం గురించి, ముఖ్యంగా మాటలకు సంబంధించి తగిన నివేదికల గురించి చర్చలు చేసే అవకాశాలు కూడా ఉన్నాయి.

కొన్ని జర్నలిస్టిక్ నీతి – నియమాలు, ముఖ్యంగా కొన్ని యూరోపియన్ కోడ్స్ జాతి, మతం, లైంగిక ధోరణి మరియు శారీరక లేదా మానసిక వైకల్యాల ఆధారంగా వార్తల్లో వివక్షాపూరిత ప్రస్తావనలు కూడా ఉన్నాయి. యూరప్ కౌన్సిల్ యొక్క పార్లమెంటరీ అసెంబ్లీ (1993లో) ఎథిక్స్ ఆఫ్ జర్నలిజంపై తీర్మానం 1003గా... ఆమోదించింది, ఇది జర్నలిస్టులు అమాయకత్వపు ఆలోచనగా గౌరవించాలని సిఫార్సు చేసింది.

**గూగుల్ సేకరణ : ఎలిమెంట్స్ ఆఫ్ జర్నలిజం**

# 5. జర్నలిస్టులుగా ఇవికూడా తెలుసుకుందాం....!!

## (1) PDF అంటే ఏమిటి...?

PDF అనేది పోర్టబుల్ డాక్యుమెంట్ ఫార్మాట్‌ని సూచించే సంక్షిప్త పదం. ఇది Adobe ద్వారా సృష్టించబడిన బహుముఖ ఫైల్ ఫార్మాట్, ఇది డాక్యుమెంట్‌ను వీక్షించే ఎవరైనా ఉపయోగించే సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ లేదా ఆపరేటింగ్ సిస్టమ్‌లతో సంబంధం లేకుండా – పత్రాలను సమర్పించడానికి మరియు మార్పిడి చేయడానికి ప్రజలకు సులభమైన, నమ్మదగిన మార్గాన్ని అందిస్తుంది.

## (2) Wi-Fi అంటే ఏమిటి...?

అనేది వైర్‌లెస్ నెట్‌వర్కింగ్ సాంకేతికత, ఇది కంప్యూటర్‌లు (ల్యాప్‌టాప్‌లు మరియు డెస్క్‌టాప్‌లు), మొబైల్ పరికరాలు (స్మార్ట్ ఫోన్‌లు మరియు ధరించగలిగేవి) మరియు ఇతర పరికరాలు (ప్రింటర్‌లు మరియు వీడియో కెమెరాలు) వంటి పరికరాలను ఇంటర్నెట్‌తో ఇంటర్‌ఫేస్ చేయడానికి అనుమతిస్తుంది. ఇది నెట్‌వర్క్‌ని సృష్టించడం ద్వారా సమాచారాన్ని ఒకదానితో ఒకటి మార్పిడి చేసుకోవడానికి ఈ పరికరాలను మరియు మరిన్నింటిని అనుమతి స్తుంది.

## (3) USB ఆంటే ఏమిటి...?

యూనివర్సల్ సీరియల్ బస్ (USB) అనేది అనేక రకాల ఎలక్ట్రానిక్‌ల మధ్య డేటా మార్పిడి మరియు పవర్ డెలివరీని అనుమతించే పరిశ్రమ ప్రమాణం.

## (4) URL అంటే ఏమిటి...?

యూనిఫాం రిసోర్స్ లొకేటర్, వ్యావహారికంగా వెబ్‌లో చిరునామాగా పిలువబడుతుంది, ఇది కంప్యూటర్ నెట్‌వర్క్‌లో దాని స్థానాన్ని పేర్కొనే వనరు

మరియు దానిని తిరిగి పొందే యంత్రాంగా నికి సూచన. %ఖ=ా% అనేది ఒక నిర్దిష్ట రకం యూనిఫాం రిసోర్స్ ఐడెంటిఫైయర్, అయితే చాలా మంది వ్యక్తులు రెండు పదాలను పరస్పరం మార్చుకుంటారు.

**(5) UPS అంటే ఏమిటి...?**

నిరంతర విద్యుత్ సరఫరా (UPS) అనేది ఇన్‌కమింగ్ పవర్‌కు అంతరాయం ఏర్పడినప్పుడు కంప్యూటర్‌ను కనీసం కొద్దిసేపు రన్ చేయడానికి అనుమతించే పరికరం. యుటిలిటీ పవర్ ప్రవహిస్తున్నంత కాలం, అది శక్తి నిల్వను తిరిగి నింపుతుంది మరియు నిర్వహిస్తుంది.

**(6) SIM అంటే ఏమిటి...?**

సబ్స్క్రయిబర్ ఐడెంటిటీ మాడ్యూల్ లేదా సబ్స్క్రయిబర్ ఐడెంటిఫికేషన్ మాడ్యూల్ లేదా సిమ్ (SIM) అనేది ఒక ఇంటిగ్రేటెడ్ సర్క్యూట్ చిప్, ఇది ఇంటర్నేషనల్ మొబైల్ సబ్స్క్రయిబర్ ఐడెంటిఫై (SIM) సంఖ్య, దాని సంబంధితకీ ని సురక్షితంగా స్టోర్ చెయ్యడానికి ఉద్దేశించబడింది, దీనిని మొబైల్ టెలిఫోనీ పరికరాల (మొబైల్ ఫోన్లు, కంప్యూటర్లు వంటి) చందాదారులను గుర్తించడానికి, ధృవీకరించడానికి ఉపయోగిస్తారు. అనేక సిమ్ కార్డులలో పరిచయాలు నిల్వ చేయడానికి కూడా అవకాశం ఉంది. సిమ్ కార్డులు ఎప్పుడూ జిఎస్ఎమ్ ఫోన్లలో ఉపయోగిస్తారు. సిమ్ కార్డులను ఉపగ్రహ ఫోన్లలో కూడా ఉపయోగిస్తారు. సిమ్‌కార్డులు మొబైల్ ఫోన్లలో వాడేందుకే అయినా మొబైల్ ఫోన్లను వేరు వేరు కంపెనీలు, సిమ్‌కార్డులను వేరువేరు కంపెనీలు తయారు చేసి సరఫరా చేస్తున్నాయి. సిమ్‌కార్డులను తయారు చేసే కంపెనీలలో బిఎస్ఎన్ఎల్, ఎమ్‌టిఎన్ఎల్, ఎయిర్టెల్, టాటా డొకమో, వోడాఫోన్, ఐడియా, యూనినార్, రిలయన్స్ మొదలైనవి ముఖ్యమైనవి

### (7) MICR అంటే ఏమిటి...?

(మాగ్నెటిక్ ఇంక్ క్యారెక్టర్ రికగ్నిషన్) అనేది 1950లో కనుగొనబడిన సాంకేతికత, ఇది చెక్కులు మరియు ఇతర పేపర్ డాక్యుమెంట్‌ల చట్టబద్ధత లేదా వాస్తవికతను ధృవీకరించడానికి ఉపయోగించబడుతుంది. అయస్కాంత క్షేత్రాలకు సున్నితంగా ఉండే ప్రత్యేక ఇంక్, అసలు పత్రాలపై కొన్ని అక్షరాలను ముద్రించడానికి ఉపయోగించబడుతుంది.

### (8) OCR అంటే ఏమిటి...?

OCR అంటే “ఆప్టికల్ క్యారెక్టర్ రికగ్నిషన్.” ఇది డిజిటల్ ఇమేజ్‌లో వచనాన్ని గుర్తించే సాంకేతికత. స్కాన్ చేసిన పత్రాలు మరియు చిత్రాలలో వచనాన్ని గుర్తించడానికి ఇది సాధారణంగా ఉపయోగించబడుతుంది. OCR సాఫ్ట్‌వేర్ భౌతిక కాగితపు పత్రాన్ని లేదా చిత్రాన్ని టెక్స్ట్‌తో యాక్సెస్ చేయగల ఎలక్ట్రానిక్ వెర్షన్‌గా మార్చడానికి ఉపయోగించవచ్చు.

### (9) OMR అంటే ఏమిటి...?

ఆప్టికల్ మార్క్ రికగ్నిషన్ (OMR) పేపర్‌పై గుర్తులను గుర్తించడం ద్వారా వ్యక్తుల నుండి డేటాను సేకరిస్తుంది. OMR గంటకు వందల లేదా వేల పత్రాల ప్రాసెసింగ్‌ను ప్రారంభిస్తుంది. ఉదాహరణకు విద్యార్థులు కాగితంపై బుడగలు పూరించడానికి పెన్సిల్‌ను ఉపయోగించాల్సిన క్విజ్‌లు లేదా సర్వేలను పూర్తి చేయడం గుర్తుంచుకోవచ్చు (కుడివైపు కనిపిస్తుంది). ఒక ఉపాధ్యాయుడు లేదా ఉపాధ్యాయుని సహాయకుడు ఫారమ్‌ను నింపి, ఆపై కార్డులను గ్రేడ్‌లు చేసే లేదా వాటి నుండి డేటాను సేకరించే వ్యవస్థలోకి ఫీడ్ చేస్తారు.

## (10) FTP అంటే ఏమిటి...?

ఫైల్ ట్రాన్స్‌ఫర్ ప్రోటోకాల్ అనేది కంప్యూటర్ ఫైల్‌లను సర్వర్ నుండి కంప్యూటర్ నెట్‌వర్క్‌లోని క్లయింట్‌కు బదిలీ చేయడానికి ఉపయోగించే ప్రామాణిక కమ్యూనికేషన్ ప్రోటోకాల్. క్లయింట్ మరియు సర్వర్ మధ్య ప్రత్యేక నియంత్రణ మరియు డేటా కనెక్షన్‌లను ఉపయోగించి FTP క్లయింట్-సర్వర్ మోడల్ ఆర్కిటెక్చర్‌పై నిర్మించబడింది. ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ఎక్కువగా వినియోగిస్తున్నారు.

## (11) SLOT అంటే ఏమిటి...?

స్లాట్ అనేది మెషిన్ లేదా కంటైనర్‌లో ఇరుకైన ఓపెనింగ్, ఉదాహరణకు మీరు యంత్రం పని చేయడానికి నాణేలను ఉంచే రంధ్రం. అతను ఒక నాణెం స్లాట్‌లో పడవేసి డయల్ చేశాడు. పర్యాయపదాలు: ఓపెనింగ్, హెూల్, గ్రోవ్, వెంట్ మోర్ పర్యాయపదాలు స్లాట్.

## (12) FM అంటే ఏమిటి...?

FM బ్రాడ్‌కాస్టింగ్ అనేది రేడియో బ్రాడ్‌కాస్ట్ క్యారియర్ వేవ్ యొక్క ఫ్రీక్వెన్సీ మాడ్యులేషన్ (FM)ని ఉపయోగించే రేడియో ప్రసార పద్ధతి. అమెరికన్ ఇంజనీర్ ఎడ్విన్ ఆర్మ్‌స్ట్రాంగ్ 1933లో కనుగొన్నారు, బ్రాడ్‌కాస్ట్ రేడియో ద్వారా అధిక విశ్వసనీయత ధ్వనులను ప్రసారం చేయడానికి వైడ్-బ్యాండ్ FM ప్రపంచవ్యాప్తంగా ఉపయోగించబడుతుంది. FM ప్రసారం వంటి ఇతర ప్రసార పద్ధతుల కంటే FM ప్రసారం అధిక విశ్వసనీయతను అందిస్తుంది. అసలు ప్రోగ్రామ్ సౌండ్ యొక్క మరింత ఖచ్చితమైన పునరుత్పత్తి. ఇది AMలో తరచుగా వినిపించే దానికంటే తక్కువ స్టాటిక్ మరియు పాపింగ్ సౌండ్‌లను కలిగి ఉండే సాధారణ రకాల జోక్యానికి కూడా తక్కువ అవకాశం ఉంది. కాబట్టి సంగీతం మరియు సాధారణ ఆడియో (ఆడియో స్పెక్ట్రమ్‌లో)

యొక్క చాలా ప్రసారాల కోసం FM ఉపయోగించబడుతుంది. FM రేడియో స్టేషన్‌లు రేడియో ఫ్రీక్వెన్సీల చాలా అధిక ఫ్రీక్వెన్సీశ్రేణిని ఉపయోగిస్తాయి.

**(13) e-mail అంటే ఏమిటి...?**

ఎలక్ట్రానిక్ మెయిల్, సాధారణంగా "ఇ–మెయిల్"గా కుదించబడుతుంది. కంప్యూటర్ నెట్‌వర్క్‌లలో సందేశాలను అందించడానికి ఎలక్ట్రానిక్ పరికరాలను ఉపయోగించే కమ్యూనికేషన్ పద్ధతి. "ఇ–మెయిల్" అనేది పంపబడిన మరియు స్వీకరించబడిన డెలివరీ సిస్టమ్ మరియు వ్యక్తిగత సందేశాలు రెండింటినీ సూచిస్తుంది.

**(14) Skip అంటే ఏమిటి...?**

నడుస్తున్న ఒక కార్యక్రమాన్ని వేగంగా ముందుకు తరలించడానికి లేదా అదే అంశాన్ని, ప్రోగ్రామ్ కొనసాగడానికి చేసే ప్రయత్నం యొక్క విధానాన్ని స్కిప్ చేయడం అంటారు.

**(15) O.B VAN అంటే ఏమిటి...?**

టెలివిజన్ ప్రొడక్షన్ ట్రక్ లేదా OB వ్యాన్ అనేది ఒక సాధారణ టెలివిజన్ స్టూడియో వెలుపలి ప్రదేశాలలో ఈవెంట్‌ల చిత్రీకరణ మరియు వీడియో నిర్మాణాన్ని అనుమతించడానికి ఒక చిన్న మొబైల్ ప్రొడక్షన్ కంట్రోల్ రూమ్, అవి రిమోట్ ప్రసారాలు, బయట ప్రసారాలు (OB) మరియు ఎలక్ట్రానిక్ ఫీల్డ్ ప్రొడక్షన్ (EFP) కోసం ఉపయోగించబడతాయి. కొందరికి 30 మంది సిబ్బంది అవసరం, అదనపు పరికరాల కోసం అదనపు ట్రక్కులు అలాగే ఒక ఉపగ్రహ ట్రక్కు, ఇది ఉపగ్రహడిష్‌ని ఉపయోగించి కమ్యూనికేషన్ ఉపగ్రహం ద్వారా వీడియోను పంపడం ద్వారా స్టూడియోకి తిరిగి ప్రసారం చేస్తుంది, ఆపై ప్రసారం చేస్తుంది. అది స్టూడియోకి తిరిగి వచ్చింది. ప్రత్యామ్నాయంగా, కొన్ని ఉత్పత్తి ట్రక్కులు స్థలం, సమయం మరియు ఖర్చును

ఆదా చేయడానికి ఒకే ట్రక్ బాడీలో ఈ ప్రయోజనం కోసం ఉపగ్రహ ట్రాన్స్‌మిటర్ మరియు శాటిలైట్ డిష్‌ని కలిగి ఉంటాయి.

2008లో AV Manifestatie వద్ద డచ్‌వ్యూ యొక్క DV3 ఇతర టెలివిజన్ ఉత్పత్తి ట్రక్కులు పరిమాణంలో చిన్నవి మరియు సాధారణంగా నిర్వహించడానికి ఫీల్డ్‌లో ఇద్దరు లేదా ముగ్గురు వ్యక్తులు అవసరం. ఉదాహరణకు ప్రసార జర్నలిజం రిపోర్టర్‌లు లైవ్ టెలివిజన్‌ను అందించడం, అధికారిక టెలివిజన్ స్టూడియో వెలుపల ఫీల్డ్ ఎలక్ట్రానిక్ న్యూస్ సేకరణ (ENG)లో స్థానిక వార్తలు కొన్ని సందర్భాల్లో, ఇది స్టేషన్ వ్యాగన్, పీపుల్ క్యారియర్ లేదా మోటర్‌బైక్ కూడా కావచ్చు (ముఖ్యంగా రద్దీగా ఉండే వీధులు ఉన్న నగరాల్లో లేదా వేగవంతమైన ప్రతిస్పందన అవసరమయ్యే చోట మరియు మోటర్ బైక్ మరింత యుక్తిగా ఉంటుంది).

**(16) CUG అంటే ఏమిటి...?**

క్లోజ్డ్ యూజర్ గ్రూప్ (CUG) అనేది గ్రూప్‌లో అనుబంధించబడిన ఏ సభ్యుడి నుండి అయినా కాల్‌లు చేయగల మరియు స్వీకరించగల మొబైల్ సబ్‌స్క్రైబర్‌లకు మొబైల్ ఆపరేటర్‌లు అందించే అనుబంధ సేవ. మీడియాలో గుర్తింపు కలిగిన జర్నలిస్టులకు, అదే సంస్థలో పనిచేసే వారికి కూడా ఈ సిమ్ కార్డులను మీడియా సంస్థలు అందిస్తాయి. ఈ సేవ SMS కోసం కూడా వర్తిస్తుంది. ఇన్వాయిస్ చేయడానికి బాధ్యత వహించే నిర్వాహక యజమాని ఉంటారు.

## 6. జర్నలిస్టులకు సామాజిక స్పృహ ఉంటే.... చేతిలో 'కలం' సమాజాన్ని మేల్కొలుపుతుంది.

**జ**ర్నలిస్టుల ఆయుధం 'కలం' అని అందరికి తెలిసిన విషయమే. ఒక విలువలు కలిగిన జర్నలిస్ట్ తన చేతిలో ఉన్న కలాన్ని కుట్రలు, కుతంత్రాలు, కుహనా కథనాలకు, కుళ్ళు, కుచ్చిత రాజకీయాలకు, కుప్పలు తెప్పలుగా పెరిగిపోతున్న అవినీతి, అక్రమాలకు ఏ జర్నలిస్ట్ చేతిలోనైనా 'కలం' అమ్ముడుపోయి, ఈ సమాజానికి వెలుగునివ్వాల్సిన అక్షరాలను అమ్మేసుకుంటే ఈ విధానం జర్నలిజం కాదు. ఎవరైనా జర్నలిస్ట్ అంటే తన చేతిలో ఉన్న "కలం" సమాజాన్ని సంస్కరించడమే పనిగా ఉండాలి. "అక్షరాలను అమ్ముకున్నవాడు కాదు, అక్షరాలను నమ్ముకున్న వాడే జర్నలిస్ట్" అని తెలియజేస్తూ ప్రతీ జర్నలిస్ట్‌ని మేల్కొలిపే విధంగా మన చేతిలో ఉన్న ఆయుధం జర్నలిస్ట్ లోకానికి ఏమని పిలుపు ఇస్తుందో గమనించండి.

జర్నలిస్ట్ మిత్రమా ఈ నా చిన్న విన్నపాన్ని, నేను నీ చేతిలో ఉన్నన్నాళ్ళు నీవు తప్పని సరిగా గుర్తు పెట్టుకో... మిత్రమా జర్నలిజంలో విసుగు- విరామం లేని పయనం నాది. నా సాహిత్య గమ్యం- గమనం అంతా విలువలు కలిగిన నీలాంటి జర్నలిస్ట్‌ల చేతిలోనే ఉంది. అయితే పెట్టుబడికి - కట్టుకథకి మీడియా బానిసైన చోట నాకు సంకెళ్ళు కొద్ది కాలంగా పడుతున్నాయి. నీ చేతిలో ఉన్న నేను ఆ సంకెళ్ళు తెంచి వేయాలి. ఈ సమాజ రక్షణ కోసం, జర్నలిజం రక్షణ, దాని విలువలు కోసం నన్ను పదునైన ఆయుధం వలే ఉపయోగించు జర్నలిస్ట్ సోదరా..

### (1) నేనొక మౌనమునిలా కనిపిస్తున్నాన...?

కాదు... కాదు... నేను వేసే ప్రతి కేక... ప్రజాక్షేత్రంలో దిక్కులు పిక్కటిల్లేలా దూసుకుపోతుంది. వేలాది గొంతులై అవినీతి- అక్రమాలను

ప్రశ్నిస్తుంది. అయినా నన్నెందుకు మరి నీవు బానిసగా నీ జేబులో బంధించావు...?

**(2) నాకు కళ్ళు లేవు అని పుట్టు గుడ్డి అనుకుంటున్నారేమో...!**

కాదు...కాదు... నేను చాలా సూక్ష్మదృష్టితో ఈ చెడిపోయిన సమాజాన్ని, అక్షరజ్ఞానం ఉన్నా.... మీలో కొందరిని అజ్ఞానులుగా, అసమర్ధ జర్నలిస్టులుగా.. అనుక్షణం పరిశీలిస్తూనే ఉన్నా... సాధ్యమైన మేరకు నేను సమాజానికి పట్టిన చీడ-చెదలు దులిపేందుకే నీ జేబులో ఉన్నా... మరి నీవెందుకు నన్ను నీ వద్ద బానిసగా ఉంచావు....?

**(3) నాకు చెవులు లేవని,పెద్ద సౌండ్ ఇంజనీర్ ని అనుకుంటున్నారా...?**

కాదు...కాదు....ఏ ప్రభుత్వ - ప్రవేట్ సంస్థల్లోనైనా... మరెక్కడయినా గుట్టుచప్పుడు కాకుండా జరిగే అవినీతి - అక్రమ వ్యవహారాలన్నీ ఎప్పటికప్పుడు వింటూనే ఉన్నా... సాక్ష్యాలు ఆధారంగా ఎన్నో వ్యవహారాలు ఛేదించా...! ఎవ్వరిని వదిలేది లేదు, చేతినిండా ఆధారాలే... దేనికైనా సమయం రావాలి దానికోసమే వేచి చూస్తున్నా....నీవే సాక్షిగా అన్నీ చూస్తూనే ఉన్నా.... ఎవరేమనుకున్నా, ఏదేమైనా నిన్ను కూడా వదిలేది లేదు. అన్నీ తెలిసి, అంతా చూస్తూనే నన్ను ఓ బధిరునిగా మార్చావు. ఇంత జరుగుతున్నా, నన్ను మాత్రం నీ వద్ద బానిసగానే ఎందుకు ఉంచావు...?

**(4) దేశంలో అభివృద్ధి లేని వ్యవస్థలను చూస్తున్నా..!**

ఎక్కడా...! ఎప్పుడూ...! కూడా గతంలో రెండు దశాబ్దాలకు పైగా నేను అలసిపోలా....1970-1990 మధ్య కాలాన్ని దేశంలో అది ఓ విప్లవోద్యమ కాలంగా మన ప్రభుత్వాలు గుర్తించాయి. ఆ కాలపు ఉద్యమానికి అండగాను నిలిచా...! ఇప్పటికీ విప్లవ సాహిత్యాన్ని లిఖిస్తూ.... ప్రజాక్షేత్రంలో ప్రాణాలు అర్పించే విప్లవ వీరులను తయారు చేస్తున్నా..., పూర్తిస్థాయి అభివృద్ధి వ్యవస్థలను తయారు చేయించే దిశగా అలు పెరుగని పోరాటం నాది.

మరి నీ వెందుకు నన్ను అవినీతి – అక్రమాలకు, నీచ–నికృష్ట రాజకీయాలకు ఎవడేవడి వద్దనో తాకట్టుపెట్టి నన్ను బానిసగా బందీని చేశావు...?

**(5) మహిళలు పట్ల మృగాలుగా వ్యవహరిస్తున్న మగాళ్ళను చూస్తున్నా....!**

ప్రస్తుతం మహిళలు అన్ని రంగాలలో ముందున్నారు. మరొక విధంగా చెప్పాలి అంటే...భావుకత –భావస్వేచ్ఛలో ఎంతో ఎత్తుకు ఎదిగారు. ఇంకా ఆడవారిని కేవలం పిల్లల్నికనే యంత్రాలుగా చూడటం సరికాదు. పితృస్వామ్య కుటుంబాల నుంచి అంతరిక్షానికి ప్రయాణం చేస్తున్న మహిళాశక్తిని ఇంకా బానిసలుగా, ఆటబొమ్మలుగా... అంగడి వస్తువుగా చూస్తున్న ఈ సమాజం తీరు ప్రతిచోటా గమనిస్తున్నా....ప్రతినిత్యం ఎక్కడో... ఒకచోట... స్త్రీలపై జరుగుతున్న అకృత్యాలను ఎండగడుతున్నా... మహిళల అణిచివేతపై జర్నలిజం పుట్టుక నుంచి మహిళల అభివృద్ధికి శంఖం పూరిస్తున్నా... విసుగులేని/విరామం ఎరుగని స్త్రీవాద సాహిత్యం లిఖిస్తున్నా... మహిళాభివృద్ధికి కోసం అక్షరాలను నిప్పుకణాల్లా సెగలు కక్కిస్తూనే ఉన్నా...

అయినా...ఆగని అఘాయిత్యాలు, పసికందులు, పండు ముసలిని వదలని మదమెక్కిన మగాళ్ళు కొందరు మెదళ్లకు మొలిచిన అంగాలతో ఈ సమాజంలో స్వైరవిహారం చేస్తుంటే ఆడిగేవాడు లేడు. చీపురు పుల్లకు చీర కట్టినా వదిలిపోని మదపు టేనుగుల విధానాలను బహిర్గతం చేయలేని నీలాంటి పోటుగాళ్ళు నన్ను బంధించి క్యాష్ చేసుకుంటే ఊరుకోలేను. సంకెళ్ళు తెంచివేస్తా.... నీ పీచం కూడా అణిచివేస్తా.... ఖబడ్దార్.....!

**(6) అగ్రవర్ణాలకు బానిసలుగా దళితులు బ్రతకాలా...?**

మూతికి ముంత–ముడ్డికి తాటాకు కట్టబడి ఈ సమాజంలో పశువులకు ఉన్న స్థానం దళితులకు లేకపోయే... చుండూరు, కారంచేడు, పాదిరికుప్పం, నీరుకొండ ఘటనలు ద్వారా దళితుల దారుణ– మారణ కాండలను దేశానికి తెలియజేసా.. నాటి నుండి గళమెత్తి పోరాడుతూనే

ఉన్నా.. ఈనాటికి ఏదో ఒక ప్రాంతంలో దళితులు వివక్షకు గురవుతూనే ఉన్నారు. ఈ సమాజంలో ఆది పురుషుడు జాంబవంతుడు అయినప్పుడు జగమెరిగిన జాతీయులకు జంజమెందుకు అని దశాబ్దాలుగా "దళిత జర్నలిజంలో 'దళితుల అణిచివేతలో అగ్రవర్ణాల అహంకారాన్ని ప్రశ్నించే గొంతుకలా దళిత సాహిత్యాన్ని లిఖిస్తున్నా... ఇంకా లిఖిస్తూనే ఉంటా. పీడిత–తాడిత ప్రజలకు ఎప్పుడూ అండగానే ఉంటా... కానీ నన్ను మీలో కొందరు ఇంకా అలంకార ప్రాయంగా వాడుతున్నారు. పేరుకేమో.... కలాన్ని కత్తిలా, గన్‌లా వాడే వాళ్ళమని ఢాంభికాలుపోతూ ఒక వర్గానికి నన్ను తాకట్టు పెట్టే మీలో కొందరు 'కలం' పోటుగాళ్ళు నన్ను బానిసగా చూడటమే కాదు. సాహిత్య సామ్రాట్, ఒక్క కథనంతో ఈ ప్రభుత్వాలు, సమాజం కళ్ళు తెరిపించే కొందరు దళిత జర్నలిస్టుల పదునైన కలాలను జర్నలిజానికి ఎందుకు దూరం చేస్తున్నారు. అలాంటి లెజంఢ్రీ జర్నలిస్టులను, అగ్రవర్ణాలకు చెందిన కొందరు జర్నలిస్టులు ఎందుకు తొక్కేస్తున్నారు....?

## (7) అతను పుట్టక ముందే దేశద్రోహి అయ్యాడా...?

హిందూ–ముస్లీమ్ ఐక్యత ఎప్పటికి సాధ్యం ఈ దేశంలో...ఎవరి సిద్ధాంతాలు వారివే... ఎవరి నమ్మకాలు వారివే అనే స్వేచ్ఛా–స్వతంత్రాలు ఉండి భిన్నత్వంలో ఏకత్వమై జాతీయ సమైక్యతగా చెప్పుకుంటున్న భారతదేశంలో పుట్టక ముందే దేశద్రోహి అనే ముద్ర ముస్లీం పసి గుడ్డులపై ఈ సమాజం ఎందుకు వేస్తుంది. సవతి పిల్లలు అని ఎందుకు వేరు చేస్తుంది. దేశాభ్యున్నతికి కృషి చేసిన ముస్లీమ్స్ లేరా..? దేశం కోసం ప్రాణాలు అర్పించిన వారిలో ముస్లీమ్స్ లేరా..? అందుకే నువ్వు వేరు–నేను వేరు అనే వాదనలు తిప్పికొడుతూ అప్పుడప్పుడూ ముస్లీమ్ సాహిత్యాన్ని లిఖిస్తున్నా... ఈ సాహిత్యాన్ని కొనసాగిస్తా... జాతీయ సమైక్యతను దేశంలో పెంపొందిస్తా... నేను. కానీ ప్రస్తుతం ఈ దేశంలో మీడియా సమాజాన్ని చేను కంచెను దాటి

పంట మొత్తాన్ని నాశనం చేసినట్లుగా మీడియా అవలంభిస్తున్న విధానాలను 'కలం'గా నేను లిఖించాలని, దేశ సమైక్యతను కాపాడాలని నాలో ఉన్నా..... నన్ను మాత్రం మీలో ఓ వర్గం జర్నలిస్టులు ఎవరి జేబుల్లో వాళ్ళు, ఎవరి చేతుల్లో వాళ్ళు పుట్టు బానిసగా ఎందుకు మార్చారు....?

## (8) కారణం లేకుండా ఏ కార్యం జరగదు

సత్యాన్ని బయట పెడుతుంది హేతువాదం. అది తప్పు–ఇది ఒప్పు, అని న్యాయనిర్ణయం చేస్తుంది హేతువాదం. ఒక్క మాటలో చెప్పాలి అంటే... సత్యాన్ని తెలుసుకోవడమే హేతువాదం. హేతువాదాన్ని నమ్మిన వాళ్ళ కోసం సత్యాన్వేషణ మార్గంలో హేతువాద సాహిత్యాన్ని లిఖిస్తున్నా...

మహాకవి శ్రీశ్రీ చెప్పినట్లు "పెట్టుబడికి – కట్టుకథకు పుట్టిన విషపుత్రికలు" మన పత్రికలు. పత్రికలు విష పుత్రికలు అయినప్పటికీ నేను మాత్రం ఎప్పటికి విలువలు కలిగిన జర్నలిస్ట్ చేతిలో పదునైన ఆయుధాన్నే.... పైన చెప్పబడిన అంశం మొత్తం నాదే అంటుంది విలువలు కలిగిన జర్నలిస్టుల చేతిలో పదునైన "కలం" నేనేనని. కానీ ఇంతటి పవర్ కలిగి ఉన్న జర్నలిస్టుల చేతిలో 'కలం' ఎందుకు ఇంతగా కొందరి చేతుల్లో బానిసగా మారింది, ఇలా మారింది 'కలం' మాత్రం కాదు. ఇకపోతే జర్నలిస్టులు లిఖించే అక్షరాలు ప్రజాస్వామ్య రక్షణకు ఆయుధాలు అయితే, మరోప్రక్క జర్నలిస్టుల కలం నుండి జాలువారే అక్షరాలు తప్పకుండా సమాజానికి వెలుగులు పంచే దీపాలుగా ఉండాలి.

# 7. జర్నలిస్టులు అభ్యుదయ భావజాలం కలిగి ఉండాలి

**స**మసమాజ నిర్మాణం కోసం విలువలు కలిగిన జర్నలిస్టులు తమ శక్తి- సామర్థ్యాలు పెట్టుబడిగా పెట్టి పని చేయాల్సిన అవసరం ఈ సమాజంలో ఎంతైనా ఉంది. అయితే... ఒకప్పుడు అంత ఘన చరిత్ర కలిగిన జర్నలిస్టులను మనం చూడటం, వినడం జరిగింది. అది ఆ రోజులకే పరిమితం అయ్యింది. సామాజికభాధ్యత, సమసమాజ స్థాపన కోసం, అభ్యుదయభావాలతో పనిచేసిన జర్నలిస్టులు ఎందరో ఉన్నారు. కానీ ఈ రోజున అభ్యుదయభావాలు అంటే ఏమిటి అనే... జర్నలిస్టులు కొందరు మీడియారంగంలోకి చెదలు పురుగుల్లా చేరిపోయారు. అక్షరజ్ఞానం లేని కొంతమంది అజ్ఞానులు, మీడియా పేరు చెప్పి దర్జాగా దోపిడీలు- దౌర్జన్యాలు ఛీ... ఛీ... జర్నలిజం- జర్నలిస్టుల సిగ్గు తీసేస్తున్నారు. పూర్వం పత్రికలు మనిషి అజ్ఞానాన్ని వదిలి, జ్ఞానం పెంపొందించే విధంగా మార్చేందుకు పత్రికలు కృషి చేశాయి. మూడాచారాలు, సతీ సహగమనం, చిల్లంగి- చేతబడి వంటి మూఢ నమ్మకాలు నుండి మీడియా పత్రికల రూపంలో మనిషిని చైతన్యం కలిగించాయి. హక్కుల సాధనకు- స్వాతంత్ర్య ఉద్యమానికి ఊపిరి ఊది దేశ ప్రజలను బానిస సంకెళ్ళ నుండి విముక్తులను చేశాయి పత్రికలు. ఇంత వరకు జర్నలిజంలో అభ్యుదయ భావజాలం కలిగిన జర్నలిస్టులు ఉన్నారు. స్వాతంత్ర్యం సిద్ధించిన కొన్నేళ్ల వరకు జర్నలిజంలో అభ్యుదయ భావజాలం గుడ్డిలో మెల్లలా, అలా... అలా... కొన సాగినా...! ఇప్పుడు ఆనాటిలా అభ్యుదయ భావాలు ఉన్న జర్నలిస్టులు చాలా, చాలా కొద్దిమంది మాత్రమే ప్రస్తుత మీడియాలో ఉన్నారు. మరికొంతమంది ఇప్పటి మీడియాలో పనిచేయడానికి ముందుకు రావడం లేదు. అలా అయిపోయింది జర్నలిజం పరిస్థితి. కొన్ని శక్తులు మీడియా సిగ్గుతీసి... జర్నలిజాన్ని దిగజార్చివేశాయి. పైకి ఎంత శుభ్రం చేసినా... లోపలి మురికి అలానే ఉంది అన్నట్లు, ఇప్పుడు జర్నలిజాన్ని ప్రక్షాళన చేయలేనంత మకిలి పట్టింది.

ఈ ప్రజాక్షేత్రంలో పీడిత – తాడిత ప్రజలకు అండగా నిలవండి. పీడించేవారు ఒకరు – పీడించబడే వారు మరొకరు అనే విధానాలపై 'కలం' ఎక్కు పెట్టండి. పీడించబడటం అనే ఏ చర్యనైనా ఉపేక్షించకండి. కష్టజీవులకు సమాన పనికి సమాన వేతనం కోసం పోరాడే కార్మిక సంఘాలకు మన కలాన్ని అండగా నిలపండి. కుల–మత వ్యత్యాసాలు, విభేదాలు, మనిషికి, మనిషికి మధ్య అంతరాలు సృష్టిస్తున్నాయి. విష నాగుల పుట్టల్లో పాముల్లా దాగివున్న చోట మతాన్ని అడ్డుపెట్టుకుని, ఎవడి మనుగడ వాడిదే...., ఎవడి ఉనికి వాడిదే తప్ప ఎక్కడ...? సర్వమత సమ్మేళనం. కులాహం కారంపై "కలం–పోటు" "మతం–మత్తు" వదిలేలా పిడుగుపాటు స్వరంతో గర్జించు. మనుషులందరూ సమానులేనని తలంచేలా చైతన్యం కలిగించండి. అలాగే మహిళలకు గౌరవ స్థానం వుండాలి. ఎంతైనా మనది స్త్రీలను గౌరవించే దేశం కదా...! పురుషులతో సమానంగా ఆస్తి హక్కు కల్పించిన రాష్ట్రం కదా...! మరెందుకు మహిళను శారీరక సుఖాలు తీర్చే యంత్రం అయ్యింది. అంగట్లో ఆటబొమ్మ, నడివీధిలో తోలుబొమ్మ అయ్యింది. పసి పిల్లలను, పండు ముసలిని వదలక మెదళ్లకు అంగాలు మొలిచిన ఆలోచనతో కామకోరికలు తీర్చు కుంటున్నారు. ఈ దుర్మార్గాలపై ఎక్కడికక్కడ మదమెక్కిన అంగాలను కత్తిరించే విధంగా కలాన్ని పదునైన ఆయుధంగా మార్చండి. ఇవన్నీ... కలియుగ అభ్యుదయ భావాలుగా భావించి జూలు విదిల్చిన సింహాలుగా మారండి. నిజంగా మీరు సమాజాన్ని సంస్కరించాలి అనుకునే జర్నలిస్టులు కావాలనుకుంటే...

**అభ్యుదయ భావజాలం అంటే...?**

సమసమాజ స్థాపన విషయంలో సాంఘిక దురాచాలపై సాహిత్యం, పలురకాల కళలు, వాటి నిర్మూలనకు బాగా ఉపయోగపడతాయి. మన జర్నలిస్టులు కూడా ఈ సాంఘీక దురాచారాలపై కలం వీరులుగా పోరాడాలి. జర్నలిస్టులు అలవర్చుకోవాల్సిన ఈ అభ్యుదయ బావజాలంలో నాకు తెలిసి వేద ప్రమాణం ఉండదు. మరీ మితిమీరిన దైవభక్తి కలిగిన జర్నలిస్టులు అసలు అక్కరలేదు. మత దృష్టి ఉండనే కూడదు, కులం అస్తిత్వం పట్టించుకోదు. ఆర్థిక దృక్పథం విరివిగా విస్తరిస్తుంది. విజ్ఞానశాస్త్ర దృష్టి కలిగి హేతువాదం

బుర్రలో మెదులుతుంది. శాస్త్రీయ అంశాలకు తప్ప అశాస్త్రీయతకు చోటు లేదు. మనుషుల్లో కలిగే చైతన్యం గౌరవం పొందుతుంది. శ్రమకు తగ్గ ఫలితం వస్తుంది. విలువలు పెరుగుతాయి. దానివల్ల గౌరవం కలుగుతుంది. మతమూ, మతాధిపతులు, పీఠాధిపతులు, స్వాములు, సన్యాసులు ఇక్కడ పనికిరారు. కర్మ సిద్ధాంతం ఇక్కడ ఏ మెదడుకు ఎక్కదు. పూజా పురస్కారాలు అసలు ఉండవు.

మానవశక్తి– సామర్థ్యానికి తప్ప, ఏ భిన్నమయిన శక్తుల మీద విశ్వాసం ఉండదు. మనిషిని దేవుడుగా పూజించరు. భూమ్యాకర్షణ శక్తి, సాపేక్ష సిద్ధాంతం, లైంగిక విజ్ఞానం మనిషిని ముందుకు నడిపిస్తాయి. అభ్యుదయ బావజాలంలో వీటికి ఏ శక్తి లేదు. దీనికి శ్రమ జీవన సౌభాగ్యం పరమ లక్ష్యం. శ్రమైకజీవన సౌందర్యం దర్శనీయం. నాగరికత, శాస్త్రీయత, చారిత్రకతల అవగాహనే అభ్యుదయ భావజాలం. పనిముట్టులు అణు అస్త్రాలుగా మారటం మానవ జీవితంలో పెద్ద మార్పు. దీని ననుసరించి అభ్యదయ భావజాలం ఉంటుంది. స్వేచ్ఛ, స్వాతంత్ర్యం, సమానత్వం భావనలు సంఘంలో చారిత్రక పరిణామాలవల్ల సంక్రమించిన హక్కులు, సాహిత్యంలో అతి ప్రముఖమైన విలువలు. మార్క్స్ సామాజిక దృష్టి నుంచి, మనిషి బహిరంగ వ్యవహారాలు విశ్లేషించటం నుంచి అభ్యుదయ భావజాల దృక్పథం ఆవిర్భవిస్తుంది. దాని మౌలిక ధర్మాలు మార్క్సిజం, భౌతికవాదం, వాస్తవికతా చైతన్యం. పెట్టుబడిదారీ దేశాలలో జీవన ప్రమాణాలు బలహీనపడినప్పుడు, ప్రపంచ దేశాలలోని అభ్యుదయాత్మకమైన భావజాలం పట్ల ప్రపంచం ఆకర్షింపబడింది. ఇప్పుడు కేంద్ర–రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు సమాజంలో పెరిగిపోతున్న అవినీతి–అక్రమ వ్యవహారాలతోపాటు ప్రతి అంశంలోను మార్పు చాలా అవసరం.ఇ ది భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థకు నాలుగవ స్థంభంగా ఉన్న ఫోర్త్ ఎస్టేట్ ప్రతినిధులుగా కొత్తగా జర్నలిజంలో అడుగు పెట్టిన ప్రతీ జర్నలిస్టులో తప్పనిసరిగా చలనం రావాలి. కనీసం అభ్యుదయ భావజాలంపై అవగాహన కలిగి ఉండాలి. వారే జర్నలిజంని బ్రతికిస్తారు, వారే నిజమైన జర్నలిస్టులు.

# 8. జర్నలిజంలో రాణించాలి అంటే జర్నలిస్టుననే అంకితభావం ఉండాలి

ఈ సమాజంలో జర్నలిస్టుగా ఉన్నవాడికి విమర్శలే బలం. అసలు విమర్శలు లేవు అంటే... జర్నలిస్టులు వారి కలాన్ని పదునుగా వాడాల్సిన అవసరం ఇంకా ఉందని గ్రహించాలి. ఎవరో ఏదో అంటారని, జరుగుతున్న అక్రమాలను రాయడానికి భయపడితే జర్నలిస్ట్‌గా రాణించడం చాలా కష్టం. రాయడం అంటే ఏ అంశమైనా జర్నలిస్ట్ పరిశోధించి, పరిశీలించి పక్కా ఆధారాలతో వార్త/వార్తా కథనాలు రాయాలి.అలా కాకుండా మనసులో భయమున్నప్పుడు, మనసులో జర్నలిస్టు అన్న ఆలోచనను తీసేయడం సమాజానికి గౌరవం ఇవ్వడమే...! అలా కాకుండా, ఈ జర్నలిజంలో ఉంటే సమాజంలో గౌరవ, మర్యాదలు ఉంటాయని, హెూదాగా బ్రతికేయవచ్చు అనుకుంటే చాలా పొరపాటు. ఈ సమాజానికి రక్షణగా ఉండాల్సిన మీడియారంగంలో ఉండి, కంచె పంటపొలాన్ని పొట్టన పెట్టుకోవడంలా ఉంటుంది. నీతి–నిజాయితీలతో జర్నలిజం వృత్తిలా కాకుండా, సామాజిక బాధ్యతతో మంచి జర్నలిస్ట్‌గా ఎదగాలి.

అయితే మిగతా రంగాలలో రాణించినంత సులువు కాదు జర్నలిజంలో రాణించాలంటే, 24గంటల సమయంపై దృష్టిపెట్టి గడియారంలో సెకన్ల ముల్లులా పరుగులు పెట్టాల్సి ఉంటుంది. అయినా కష్టానికి తగిన ఫలితం వస్తుందనే నమ్మకం ఏ మాత్రం ఉండదు. యంత్రంలా పని చేసుకుపోవడం అనేది అత్యంత కీలకమైన విధి.

కేవలం మనను నమ్ముకుని ఉన్నవాళ్లకు మూడు పూటలా అన్నం పెట్టగలుగుతున్నాం అనే చిన్న ఆశతోనే ఇక్కడ నిలబడవలసి వస్తుంది అంతే. అయితే ఇది ఒకప్పుడు, ప్రస్తుతం ఇక్కడ నీతి–నిజాయితీలకు స్థానం లేదు.

మరి ముఖ్యంగా చెప్పాలి అంటే మీడియా రంగం కొంతమంది చేతుల్లో చిక్కి దోపిడీ వ్యవస్థగా మారింది. ఇది ఎంతలా అంటే.... కొన్నేళ్ళ క్రితం వరకు దేశంలో ఒక్క రాజకీయ రంగాన్ని అత్యంత దోపిడీ వ్యవస్థగా చెప్పేవారు, కానీ ఇప్పుడు ఆ స్థానంలో మీడియా ఉంది అని తెలుస్తుంది.

ఇక ఈ రంగంలో ఉన్న మనల్ని చాలా మంది స్నేహితులు, తెలిసినవారు, తెలియనివారు ఉపయోగించుకునే విధానంలో ఉంటారు. కానీ ఏ ఒక్కరూ సహాయం చేసేవారు ఉండరు. ఇకపోతే వెన్నుపోట్లు, కుటిల రాజకీయాలు అదనపు బోనస్‌లా ఉంటాయి. వందల మందితో కలిసి పనిచేస్తున్నా ఎప్పుడూ ఒంటరితనం, చిరాకు పెడుతూనే ఉంటుంది. సమయానికి ఆకలి వేయదు. ఆకలి అనిపించినా తినడానికి ఎంతలా ప్రయత్నం చేసినా సమయం ఉండదు. దానికి తోడు చీకటి వేళలో మానసిక ఒత్తిడి చుక్క పడితేనే కొందరిలో ఆ రాత్రికి ప్రశాంతత, ఇక మళ్ళీ పొద్దు పొద్దునే పరుగులే అడుగులుగా క్షణం తీరికలేని, రూపాయి ఆదాయంలేని బ్రతుకులు. ఇక నిత్యం నీతో నువ్వు సంఘర్షణ పడుతూనే ఉండాలి.

మరికొన్ని సందర్భాలలో పని ఒత్తిడివేళ అర్ధరాత్రి దాటినా నిద్దుర ఊసే ఉండదు కంటికి, ఖాళీగానే కాలం గడిచిపోతున్నట్టు కాళరాత్రిగా గడిచి పోతుంది. క్షణం తీరికుండదు మనసుకు.

అసలేమిటి జీవితం అనుకుంటే, రోజూ కనిపించని శత్రువుతో యుద్ధం చేస్తూండాలి. ఇవన్నీ తట్టుకుని నిలబడే వాడికి ఎంతో ఓపికుండాలి. ఎంతో సహనముండాలి. ఎంతో గుండె ధైర్యము తప్పనిసరిగా ఉండాలి. ఇక్కడ బ్రతకాలంటే భయపడకు, భయపడే వాడివైతే ఇక్కడికి (జర్నలిజం)లోకి రాకు. అన్నింటిని తట్టుకొని నిలబడితే, నీకు ఎదురు వచ్చేవాడే ఉండడు. 'కలం' పట్టి నీలో....నీవు...నీ ఉనికి కోసం, మరో ప్రక్క ఈ సమాజాన్ని సంస్కరించే విధానంలో మానసిక అంతర్యుద్ధం చేస్తున్నా... కులం కంపు భరించే ఓపిక

నశిస్తుంది. ఒక దళిత జర్నలిస్ట్‌గా, నీవెంత వీరుడు, సూరుడు, ఘనుడవైన ఈ మీడియారంగాన్ని ఆవహించిన అగ్రవర్ణ మీడియా శక్తులగడిలో చిక్కి శల్యమయ్యేదాకా బానిస బ్రతుకులే...!

అయితే ఒక మాట మేధాశక్తితో నువ్వు ఎక్కడికో వెళ్లొచ్చు, ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చు. నేను జర్నలిస్టు అవుతానని అనుకోడు ఎవ్వడు ఇది ఒకప్పటి మాట, ఇప్పుడైతే ప్రతివాడు జర్నలిస్ట్ అనేమాటే. ఇక తరగతి గదిలో టీచర్ అడిగినప్పుడు ఏ డాక్టరో ఏ ఇంజినీరో అవుతాను, అని మనలో చాలా మంది చెప్పి ఉంటాం. కానీ మనకు వేరే ఛాయిస్ లేకనో... రాకనో... వృత్తిలో ఆకర్షణతోనో..., దేశంలోనే ఓ సర్వేలో తేలిన అత్యంత చెత్త వృత్తిలోకి పీకల్లోతు దిగిపోతున్నాం. కాబట్టి ఇక్కడే ఉండాలి ఇక్కడే పోరాడాలి. ఇక్కడ పోరాడి గెలిచేవాడు చాలా తేలికగా ప్రపంచంలో ఎక్కడైనా, ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొని బతకగలడు. కావున, సమాజంలో మనకన్నా తోపు ఎవడూ లేడు ఇదీ వాస్తవమే. లక్ష్యాలు, విలువలు, పట్టుదల, ధైర్యం, సాహసం, నీతి–నిజాయితీ, నిబద్ధత అనేవి జర్నలిజంలో రాణించడానికి చాలా అవసరం. జర్నలిజం ప్రస్తుత పరిస్థితుల్లో ఎలా ఉంది ఆలోచన చేయండి.

# 9. విలువలు మరిచి దౌర్జన్యాలను ఘనకార్యాలుగా చిత్రిస్తున్న మీడియా...

ప్రస్తుత సమాజంలో జర్నలిజంలోకి వస్తున్నవారు చాలావరకు విలువలు కలిగిన జర్నలిజం చేయడం లేదనేది 100% వాస్తవం అని ఒప్పుకుని తీరాల్సిన సత్యం. కొందరు వ్యక్తుల దౌర్జన్యాలను, రాజకీయ నాయకుల అడ్డూ-అదుపు లేని నోటిదూల వాయిస్‌లకు కొన్ని టెలివిజన్ న్యూస్ ఛానల్స్ వేదికగా మారాయి. కొన్ని న్యూస్ పేపర్స్ కూడా అలాగే ఉన్నాయి. అసలు జర్నలిజం అంటే ఏమిటి..? జర్నలిస్టుల రచనాశైలి ఎలా ఉండాలి అనే విషయాలు నేటి జర్నలిజంలో కొనసాగుతున్న కొందరు జర్నలిస్టులు పూర్తిగా విస్మరించారు. కారణం ఎవడి బాకా వాడు ఊయకోవడానికి సొంత పేపర్లు, సొంత చానల్స్ ఉన్నాయి. అలాకాకపోయినా వారి వాదనలు బయటి ప్రపంచానికి తెలియజేయడానికి కొన్ని మీడియా సంస్థలకు పెట్టగలిగిన పెట్టుబడులు పెట్టి మీడియాని ఒక పెద్ద వేదికగా వాడుకుంటున్నారు.

ఇక ప్రస్తుత సోషల్ మీడియాలో కొందరి పనితీరుతో జర్నలిజం విలువలు గురించి చెప్పుకోవడానికి ఇక్కడ ఏమీ మిగిలిలేదనేది కూడా పెద్ద అక్షర సత్యమని చెప్పుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. అయితే ఇక ఈ విలువలు గురించి చెప్పుకోవడడానికి ముందు మన ప్రస్తుత మీడియా సమాజంలో జరుగుతున్న దోపిడీలు, తీవ్రవాద చర్యలు మొదలైన అంశాలను, పెద్ద పెద్ద ఘనకార్యాలుగా చిత్రిస్తూ, వాటికి పాల్పడిన వారి పేర్లను, ఫోటోలను చూపిస్తూ, వారు ఎంతో గొప్ప వారుగా ప్రజల మనస్సుల్లో ముద్రవేసే విధమైన వార్తలను జర్నలిస్టులు పంపిస్తే వాటిని టీవీ ఛానల్స్, పత్రికలు ప్రచురించడం/ప్రసారం చేయడం చూస్తే జర్నలిజంతో మనుగడ సాగిస్తున్న మీడియారంగం వ్యవహారంతో ఇటువంటి మీడియా వల్ల ఎవరికి ఉపయోగం అనేది ప్రతి ఒక్కరితో పాటు జర్నలిస్టులు ఆలోచించాలి.

**సామాజిక దురాచారాలను మీడియా ఘన కార్యాలుగా చిత్రిస్తుంది**

ఒకనాటి సతీ సహగమనం, సాంఘిక దురాచారాలను, ఆడంబరమైన ఉత్సవాలను ఘనంగా ప్రశంసించే, ప్రోత్సహించే రచనలకు మీడియాలో ఏ మాత్రం చోటు కల్పించరాదనే విషయం ఇకనైనా మీడియా యాజమాన్యాలు గుర్తించితీరాలి. మతపరమైన వివాదాలు, ఘర్షణలు, కుల ఘర్షణలు మొదలైన వాటికి సంబంధించిన వార్తలు ప్రచురించేటప్పుడు జర్నలిస్టులు జాగ్రత్తగా వ్యవహరించినా.... మీడియా సంస్థలు మాత్రం అత్యుత్సాహం ప్రదర్శిస్తూనే ఉన్నాయి. మతసామరస్యానికి, శాంతియుత పరిస్థితుల పునరుద్ధరణకు తోడ్పడే విధంగా వార్తలు ప్రచురించాలి. వార్తలకు సంచలనాత్మకమైన శీర్షికలను, రెచ్చగొట్టే హెడ్డింగ్స్ భయానకమైన శీర్షికలను ఉంచరాదు. దీనినే ఎల్లో జర్నలిజం అంటారు. మత కలహాలకు, విధ్వంసకచర్యలకు, అరాచక చర్యలకు సంబంధించిన వార్తలను ప్రచురించేటప్పుడు, అవి శాంతిభద్రతలను పరిరక్షించే ప్రభుత్వ యంత్రాంగంపై ప్రజలకు విశ్వాసం సన్నగిల్లే రీతిలో ప్రచురించరాదు. మతకలహాలు జరిగినప్పుడు ఏమతం వారు ఎంతమంది మరణించారన్న గణాంక వివరాలను ప్రచురించరాదు. ఒక సంఘర్షణకు సంబంధించిన వార్తను ప్రచురించేటప్పుడు అది వివిధ వర్గాల మధ్య, విభిన్న మతాల వారి మధ్య ఆవేశాలను, విద్వేషాలను రెచ్చగొట్టి ఉద్రిక్త పరిస్థితులను మరింతగా పెంచే పద్ధతిలో ప్రచురించరాదు.

**ప్రెస్ కౌన్సిల్ చెబుతున్న మార్గదర్శక సూత్రాలు**

1992 సెప్టెంబరులో ప్రెస్ కౌన్సిల్ ఈ మీడియా పాటించవలసిన మార్గదర్శక సూత్రాలను నిర్ణయించింది. దౌర్జన్య విధానాలను అవలంబించే కొన్ని వర్గాలవారు పత్రికా ప్రకటనలను బెదిరింపులను జారీ చేసి, వాటిని పత్రికలు ప్రచురించకపోతే తీవ్ర పరిణామాలను ఎదుర్కొంటారని బెదిరించటం, భయపెట్టడం అనేది 'ప్రజాస్వామ్య వ్యవస్థకు' ప్రధానమైన పత్రికా స్వేచ్ఛపై తీవ్రమైన దాడి చేయటమే అవుతుంది అనేది మీడియాపై దౌర్జన్యం చేసేవారు గమనించి తీరాలి. సాధారణంగా ఇటువంటి బెదిరింపులు, పత్రికా ప్రకటనలు

(Press Notes) ద్వారా జర్నలిస్టులకు అందుతాయి. ఏ ఆధారం లేకుండా జర్నలిస్టులు వాటిని ప్రచురణ/ప్రసారం చేయడం జర్నలిస్టుల లక్షణం కాదు. వీటిని ప్రచురించటం వల్ల ప్రజలు ఆత్మ స్థైర్యం కోల్పోయే అవకాశం ఉంది. వీటి ప్రచురణ ప్రజలపైన, పోలీసులపైన, భద్రతా దళాలపైన చాలా దుష్ప్రభావం కలిగిస్తుంది. వారు నిబ్బరంగా ప్రవర్తించే అవకాశం ఉండదు. వీటిని ఏ పత్రిక అయినా ప్రచురిస్తే ఇక "పత్రికా స్వేచ్ఛ"కు తిలోదకాలిచ్చినట్లే. అందుకే కొన్ని పత్రికలు పత్రికా ప్రకటనలు (Press Notes)ని ప్రచురణ చేయవు. పత్రికా ప్రకటనల ప్రచురణ జర్నలిస్టులు పాటించవలసిన ఉన్నత ప్రమాణాలకు, నైతిక సూత్రాలకు, వృత్తిపరమైన బాధ్యతలకు విరుద్ధం అని జర్నలిస్టులు తప్పక గ్రహించాలి.

**పత్రికా ప్రకటనలు (Press Notes)పై నిర్ధారణ తప్పనిసరి**

పత్రికా ప్రకటనలు (Press Notes) అంటే ఏ వర్గం వారినించి అయినా అందిన ఒక పత్రికా ప్రకటనను ప్రెస్ నోట్ అని అంటారు. ఇలాంటి పత్రికా ప్రకటనలలో "వార్తా ప్రాముఖ్యం" ఉన్నప్పటికీ ఆ ప్రకటనను ప్రచురించరాదని చెప్పటం కాదు. పత్రికలు స్వయంగా వార్తలను సెన్సార్ చేయటం కూడా అవాంఛనీయమే. ఇటు వంటి పత్రికా ప్రకటనలను సంపాదకుడు శ్రద్ధగా పరిశీలించి, పూర్వాపరాలను తెలుసుకుని వార్తా ప్రాముఖ్యం ఉందా...? లేదా....? అని నిర్ధారించుకొనటం చాలా ముఖ్యం. పత్రికా ప్రకటనలోని అన్ని వాఖ్యాలు ప్రమాదకరమైనవి కాకపోతే అప్పుడు ఆ ప్రకటనను 'ఎడిట్' చేసి, అభ్యంతరకరమైన భాగాలను తొలగించవచ్చు. ప్రకటనలో ఉన్న తీవ్రమైన భాష, పదజాలాన్ని తొలగించి, సమతూకంతో సరళమైన పదాలతో వార్తను తయారు చేయవచ్చు. ఇందులోని ముఖ్యమైన ఉద్దేశం ఏమిటంటే ఆ పత్రికా ప్రకటనలో ఉన్న వార్తా ప్రాముఖ్యాన్ని నిర్లక్ష్యం చేయకపోవటమే. ప్రజల దృష్టికి పత్రిక ద్వారా తీసుకుపోవడమే. అయితే ప్రకటనలోని వార్తా ప్రాముఖ్యం గల అంశాలు, అభ్యంతరకరమైన విషయాలు విభజించలేనంతగా పరస్పరం మిళితమై కలిసిపోయి ఉన్నట్లయితే అప్పుడు ఆ పత్రికా ప్రకటనను అసలు ప్రచురించకపోవటమే ఉత్తమం.

ఇక మరో విషయం ఏమిటంటే ఈ మధ్యకాలంలో మీడియా టి.ఆర్.పి రేటింగ్స్ కోసం హద్దులు దాటి వ్యవహరిస్తుంది. రాజకీయ నాయకుల అడ్డూ-అదుపులేని హేయమైన భాష, వ్యక్తిగత దూషణలు, మరికొందరు వ్యక్తుల పరస్పర హెచ్చరికలకు మీడియా ఈ రోజు అతి పెద్ద వేదికగా మారిపోవడం జర్నలిజంకి సిగ్గుచేటు. ఇక కొన్ని మీడియా సంస్థలు అయితే కొందరు వ్యక్తులకు రాచమర్యాదలు చేసి స్టూడియోలకి పిలిచి ఎదుట వ్యక్తులను తిట్టించే ప్రోగ్రామ్స్ దర్జాగా సాగిపోతున్నాయి. ఆ మధ్య ఒక గల్లీ నాయకుడు ఓ సోషల్ మీడియా వేదికగా మరో నాయకుడికి వార్నింగ్ ఇస్తూ బూతులు తిడుతూ ఏ కెమెరా ఆపావా... నీ అంతు తేలుస్తా... అంటూ అవతలి వ్యక్తిని నీయమ్మ.. నా కొడకా....అంటూ రెచ్చిపోయాడు. ఇటువంటి వారికి అసలు మీడియా వేదిక కావడం ఏమిటి అనే ఆలోచన కూడా ఆ మీడియా గ్రహించడంలేదు. ఇక కొన్ని యూట్యూబ్ చానల్స్ కొందరు మత నాయకులను తమ స్టూడియోలలో లేదా కొందరు పనికిమాలిన వెధవలు ఏర్పాటు చేసుకున్న వేదికల మీద కూర్చుని ఇంటర్వ్యూలు, టాక్ షోలు, డిబేట్స్ అంటూ వేరే మతాలను తీవ్ర పదజాలంతో అహంకార పూరితంగా మాట్లాడేస్తున్నారు. ఇంటర్వ్యూ హోస్ట్‌కి ఏ విషయంపై విషయ పరిజ్ఞానం ఉండదు. అక్కడ కూర్చుని మాట్లాడే కొందరు మతాధిపతులకు ఇంగితజ్ఞానం అసలు ఉండదు. ఇదీ ఈ రోజున సోషల్ మీడియా విధానం. కేవలం ఇటువంటి ప్రోగ్రామ్స్ ద్వారా ప్యాకేజీలు దండుకుని విలువలు మరిచి మీడియాని విలువలులేని వ్యక్తులకు వేదికలుగా మార్చేశారు. విలువలు పాటించని మీడియా ఏదైనా సరే.... బ్రోకరిజం చేసుకోవాలి గానీ పవిత్రమైన జర్నలిజంలో చేరి జర్నలిజం విలువలు తీసేసి దర్జాగా మేమే జర్నలిస్టులం అని చెప్పుకునేవారు విలువలతో పనిచేసే జర్నలిస్టుల ముందు ఎప్పటికీ దోషులేనని తెలుసుకోవాలి.

# 10. ఫోర్త్ ఎస్టేట్ అంటే ఏమిటి...? వివరణ

**మా**నవ మనుగడకు, ప్రగతికి ఈ దేశ ప్రజాస్వామ్య ప్రభుత్వానికి నాలుగు స్తంభాలుగా ఉన్న వ్యవస్థల్లో జర్నలిజం (ఫోర్త్ ఎస్టేట్) అనేది ప్రధానమైనదిగా ఉంది. మరి ఈ ఫోర్త్ ఎస్టేట్ (జర్నలిజం) కన్నా ముందున్న ఆ మూడు స్తంభాలు ఏవి, అనేది మనలో చాలా మందికి తెలియదు. ప్రజాస్వామ్య ప్రభుత్వానికి ఈ నాలుగు స్తంభాలు చాలా అవసరం.

(1) శాసన రంగం. (Legislature)

(2) పాలనా రంగం. (Executive)

(3) న్యాయశాఖ. (Judiciary)

(4) మీడియా రంగం. (Journalism)

ఈ నాలుగు ఎస్టేట్స్ మనదేశ ప్రజాస్వామ్య ప్రభుత్వానికి నాలుగు స్థంభాలుగా ఉన్నాయి. వాటి వివరణ కూడా క్లుప్తంగా తెలుసుకుందాం.

**(1) శాసన రంగం. (Legislature)**

ప్రతి రాష్ట్రానికి ఒక శాసనసభ ఉంటుంది. ఎన్నికైన రాష్ట్ర సెనేటర్లు అలాగే అసెంబ్లీ సభ్యులు లేదా మహిళలు ఇలా ప్రజా ప్రతినిధులతో రూపొందించబడింది. ఇది ఫస్ట్ ఎస్టేట్‌గా ఉంది.

**(2) పాలనారంగం. (Executive)**

ఎగ్జిక్యూటివ్ అనేది అధికార ప్రభుత్వంలో నిర్వాహక లేదా పర్యవేక్షక అధికారం కలిగి ఉన్న వ్యక్తి లేదా కొద్దిమంది వ్యక్తుల సమూహాన్ని సూచిస్తుంది. కార్యనిర్వాహకుడు ప్రభుత్వపరంగా చట్టాన్ని, (జి.ఓ)లు అమలు చేయడానికి మరియు అమలు పరచడానికి బాధ్యత వహిస్తాడు. దీనినే సెకండ్ ఎస్టేట్‌గా పిలుస్తారు.

## (3) న్యాయశాఖ (Judiciary)

దేశంలో పలు రాష్ట్రాలుగా ఉన్న అక్కడి ప్రభుత్వాల పరిధిలో ఉన్న ప్రభుత్వ మొత్తం భాగం ఆ పరిధిలో న్యాయ వ్యవస్థకు బాధ్యత వహిస్తుంది. దాని న్యాయస్థానాలలో న్యాయమూర్తులందరినీ కలిగి ఉంటుంది. దీనినే థర్డ్ ఎస్టేట్ అని అంటారు.

## (4) మీడియారంగం. (Journalism work)

జర్నలిజం అనగా ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా టెక్ట్స్ మెస్సేజ్‌లు, ఫోటోలు, వీడియోల రూపంలో సేకరించి ఆ సమాచారాన్ని ఓ పత్రిక లేదా టివి ద్వారా లేదా ఆధునిక జర్నలిజం అనగా సోషల్ మీడియా ఆధారంగా ప్రజలకు–ప్రభుత్వానికి మధ్య సమాచారాన్ని విస్తృతపరిచే విధానాన్ని జర్నలిజం అంటారు. ప్రజలకు–ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేసే మీడియా, దాని ప్రతినిధులు ఫోర్త్ ఎస్టేట్‌గా పిలువబడటం జరుగుతుంది. అన్యాయాలు, అక్రమాలను, దౌర్జన్యమైన వ్యవహారాలను ప్రచురణ/ప్రసారాలను ఘనమైన కార్యక్రమాలుగా చూపడం అనేది ఏ మాత్రం మీడియాకు ఏ విధంగానూ గౌరవం కాదు.

ఈ ఫోర్త్ ఎస్టేట్ ప్రతినిధులను కూడా జర్నలిజం రంగంలో వర్కింగ్ జర్నలిస్టులుగా ఉన్న వారిని మాత్రమే ఫోర్త్ ఎస్టేట్ ప్రతినిధిగా గుర్తిస్తారు. దేశంలో ఉన్న అన్ని రంగాలలో జర్నలిజం ఎందుకు ఫోర్త్ ఎస్టేట్ అయ్యింది అంటే దీనికి ప్రతినిధులుగా పని చేస్తున్న జర్నలిస్టులకు ఒక ప్రత్యేకమైన గుర్తింపు కలిగి నిత్యం ప్రజల్లో తిరుగుతూ ప్రజల అవసరాలను, ప్రభుత్వ విధానాలకు అనుసంధానం చేసే వారధిగా జర్నలిస్టులను ప్రభుత్వం రెండున్నర శతాబ్దాల క్రితమే గుర్తించింది. ఇంతటి గౌరవ ప్రదమైన హెూదా ఈ రోజున ఎలా అయిపోయింది.... ఒక్కసారి.... ఆలోచించుకోవాల్సిన పరిస్థితి జర్నలిస్టులపై ఉంది.

# 11. జర్నలిజంలో "డెక్స్"... "బ్లర్బ్" అంటే ఏమిటి...? వాటి వివరణ

**వా**ర్తా నిర్మాణం అంటే ఏమిటి...? వార్తను ఎలా రాయాలి..? అందులో ఏ విధమైన అంశాలు పొందుపరచాలి అని తెలియజేయడాన్నే వార్త నిర్మాణం అంటారు. వార్తలో ప్రధానంగా నాలుగు భాగాలు ఉంటాయి.

(1) శీర్షిక (హెడ్ లైన్)

(2) ఉప శీర్షికలు (సబ్ హెడ్డింగ్స్)

(3) ఉపోద్ఘాతం (లీడ్)

(4) వార్త ప్రధాన భాగం (వార్త బాడీ)

ఈ నాలుగు భాగాల గురించి వివరణ.

**(1) శీర్షిక అంటే ఏమిటి...?**

ఏ వార్తకైనా శీర్షిక అనేది చాలా ముఖ్యమైనటువంటి అంశం. వార్త యొక్క సారాంశాన్ని ఆకర్షణీయంగా... చాలా తక్కువ అక్షరాలలో క్లుప్తంగా... రాసేదే శీర్షిక అవుతుంది. ప్రింట్ మీడియాలో శీర్షికలు ఎలా ఉంటాయో... ఎలక్ట్రానిక్ మీడియాలో కూడా న్యూస్ బులిటిన్స్‌లో ముఖ్యాంశాలు వచ్చేటప్పుడు వీడియో విజువల్స్ పై రెండు, మూడు పదాల అక్షరాలు మనకు కనిపిస్తాయి. వాటిని ఎలక్ట్రానిక్ మీడియా న్యూస్ విభాగంలో స్లగ్స్ అని అంటారు.

**(2) ఉప శీర్షికలు అంటే ఏమిటి...?**

ఉప శీర్షికలు అనేవి కూడా ప్రింట్ మీడియాలోనే ఎక్కువగా ఉంటాయి. వార్తలోని సారాంశాన్ని ఒకే శీర్షికతో జర్నలిస్టుకి వ్యక్తం చేయటం సాధ్యంకానప్పుడు ప్రధాన శీర్షిక కింద రాయబడినవే ఉప శీర్షికలు అంటారు. వీటిని ఒక వరుస క్రమంలో ఉంచటం ద్వారా వార్తలోని ప్రధాన అంశాలను పాఠకుడు గ్రహించి జర్నలిస్ట్‌చే రాయబడిన వార్త/వార్తా కథనంపై ఆసక్తి

కనపరిచేందుకు శీర్షికలు చాలా ఉపయోగపడతాయి. వీటినే గతంలో డెక్స్ అని, బ్లర్బ్ పాయింట్స్ అనేవారు. ఇప్పుడు జర్నలిజంలో జర్నలిస్టులుగా కొనసాగే కొత్తవారికి ఈ పదాలు చాలా కొత్తగా అనిపిస్తాయి.

**(3) ఉపోద్ఘాతం అంటే ఏమిటి...?**

ఉపోద్ఘాతం అనగా... ఒక శీర్షికకు ఉప శీర్షికలకు అలాగే ప్రధాన బాడీ (వార్త యొక్క పూర్తి వివరణ) నడుమ అనుసంధానంగా ఉండే వాఖ్యానమే ఉపోద్ఘాతం అంటారు. ఇది ఎలక్ట్రానిక్ మీడియాలోకి వచ్చేసరికి యాంకర్ వాయిస్ అవుతుంది. వార్త సారాంశాన్ని పాఠకుడు/వీక్షకుడుని ఆకట్టుకునేలా చెప్పటమే ఉపోద్ఘాతం అంటారు. వార్తలో లీడ్ ముఖ్య ఉద్దేశం ఇది పాఠకులను/టీవీ వీక్షకులను ఇట్టే వార్తలోకి నడిపిస్తుంది. లీడ్ అనే అంశాన్ని ప్రింట్ మీడియాలో అయితే...సూటిగా అర్థవంతంగా చాలా పొట్టి వాక్యాలలో రాయాలి. ఇదే విధంగా ఎలక్ట్రానిక్ మీడియాలో యాంకర్ వాయిస్ ఉంటుంది. లీడ్ ఎంత ఆసక్తిగా ఉంటే వార్త అంతగా పాఠకుడుని/టీవీ న్యూస్ వీవర్స్‌ని బాగా ఆకర్షిస్తుంది.

**(4) ప్రధాన భాగం అంటే ఏమిటి...?**

జర్నలిస్టు వార్త వివరణ మొత్తాన్ని ఈ ప్రధానభాగం అనే దానిలో అర్థవంతంగా... చెప్పగలగటమే వార్త/వార్తా కథనం అవుతుంది. అయితే స్పాట్ వార్తలకు సంబంధించి ఇంతకుముందు చెప్పిన 5డబ్ల్యూస్...వన్ హెచ్.., అనే సూత్రాన్ని తప్పనిసరిగా పాటిస్తూ చెప్పదలుచుకున్న అంశాన్ని సూటిగా, సుత్తి సోది... లేకుండా స్పాట్ వార్తలను రాయాలి. ఇదే ఫార్ములా ప్రకారం వార్తను కొంచెం వివరణాత్మకంగా రాస్తే జర్నలిస్ట్ ఈజీగా వార్తా కథనాలు కూడా రాసుకోవడానికి ఈ ఫార్ములా ఉపయోగపడుతుంది.

# 12. స్క్రిప్ట్ రైటింగ్ మెళకువలు, చిన్న చిన్న గుర్తులు - వాటి అర్థాలు

**ఈ** కథనంలో ఇవ్వబడిన గుర్తులలో చాలా వరకు మనకు కొన్ని గుర్తులు మాత్రమే తెలుసు. ప్రధానంగా ఒక సీనియర్ జర్నలిస్ట్‌గా నేను ఈ గుర్తుల గురించి జర్నలిస్టులకోసం, వారు రాసే వార్త/వార్తా కథనాలలో ఎక్కడ, ఏ గుర్తులను ఉపయోగించాలి, ఉపయోగించాల్సిన అవసరాలను కూడా తెలియజేయడం జరిగింది. జర్నలిజంలో శిక్షణ కోరుకునే వారికి కూడా ఇది ఒక చాప్టర్‌గా ఉపయోగపడుతుంది. విద్యార్థులకు తెలుగు నేర్చుకునే క్రమంలో భాష వివరణ, రాసే విధానంలో వాఖ్య నిర్మాణాలలో అర్థవంతమైన వివరణను ఈ గుర్తులు బాగా ఉపయోగపడతాయి.

ఇక్కడ నుండి సీరియల్ నెంబర్ ప్రక్కనే బ్రాకెట్‌లో ఉన్న గుర్తులను గమనించగలరు.

1 (.) గుర్తు, ఇక్కడ ఇవ్వబడిన గుర్తుని "ఫుల్ స్టాప్" అని అంటారు. ఈ గుర్తుని ఒక వాక్యం ముగింపు లేదా ఆలోచనా విధానంలో మరియు విరామం సూచించడానికి అలాగే ఒక వాఖ్యం పూర్తి కాబడింది అని తెలియజేయడానికి తెలుగు వ్యాసాలు, వాఖ్య నిర్మాణం చేయు విషయాలలో ఉపయోగించబడుతుంది. ఇది తరచుగా తెలుగులో ఉపయోగించబడుతుంది. ఉదాహరణకి:

- నేను అమరావతిలో ప్రదర్శించాను.
- నేను అమరావతిలో ఉంటున్నాను.

2 (,) గుర్తు, ఇక్కడ ఇవ్వబడిన గుర్తును "కామా" అని అంటారు. పదాలు, పదబంధాలు లేదా నిబంధనల మధ్య విరామం లేదా విభజనను సూచించడానికి గుర్తు, (కామా) తెలుగులో ఉపయోగించబడుతుంది. ఇది కూడా తెలుగు వ్యాసాలలో, వాఖ్య నిర్మాణాలలో తరచుగా ఉపయోగించబడుతుంది.

ఉదాహరణకి:

–నేను, రాజా,రత్నం. అమరావతిలో నిర్మించాము. –నేను, రాజా,రత్నం అమరావతిలో ఉంటున్నాం.

3 (!) గుర్తు, (ఇది ఆశ్చర్యార్థక చిహ్నం)

తెలుగు కంటెంట్ వ్రాసే విధానంలో వాఖ్యాల మధ్య ఆశ్చర్యం, ఉత్సాహం వంటి బలమైన భావోద్వేగాలు వ్యక్తపరిచే విధానాన్ని ఈ గుర్తు తెలియజేస్తుంది.

ఉదాహరణకి:

–ఆశ్చర్యం(!) (ఆశ్చర్యం!, అంటే "వావ్!" లేదా "అద్భుతం!")

–హర్షం! (హర్షం!, అంటే "హుర్రే!" లేదా "అయ్యో!")

– నిజం! (నిజం!, అంటే "నిజంగా!" లేదా "నిజం!")

తెలుగులో ఆశ్చర్యార్థక చిహ్నాల ఉపయోగం ఇలా ఉంటుంది.

4. (&)గుర్తు, ఈ గుర్తుని (యాంపర్సండ్) అని అంటారు. ఒక వాక్యం లేదా పదబంధంలో "మరియు" లేదా "కూడా" అలాగే రెండు పదాలు లేదా పదబంధాలను కలపడం ఈ గుర్తు ముఖ్య ఉద్దేశం. అలాగే చట్టపరమైన లేదా అధికారిక పత్రాలలో, "మరియు" లేదా "తో పాటు" సూచించడానికి మరియు తెలుగులో, ఆంపర్సండ్‌ని ఇంగ్లీషు మాదిరిగానే ఉపయోగిస్తారు.

ఉదాహరణకి:

నేను & నా స్నేహితుడు. నేను మరియు నా స్నేహితుడు. అమరావతి & హైదరాబాద్ (హైదరాబాద్ మరియు విజయవాడ)

– నా తండ్రి & తాత (నా తండ్రి మరియు తాత)

తెలుగులో యాంపర్సండ్‌ల ఉపయోగం ఇంగ్లీష్ మాదిరిగానే ఉంటుందని గమనించండి. మరియు పదాలు–పద బంధాలు విషయంలో & మరియు, పాటులకు బదులుగా ఈ గుర్తును వాడడం జరుగుతుంది.

5 (?) గుర్తు, ఈ గుర్తుని ప్రశ్నార్థకం అని అంటారు. ప్రశ్న గుర్తుని సూచించడానికి తెలుగులో రాసే వ్యాసాలకు, అందులో కొన్ని ప్రశ్నార్థక వాఖ్యాలకు ఈ గుర్తుని రాయడం జరుగుతుంది. ఒక ప్రశ్న లేదా విచారణ.

– అనిశ్చితి లేదా సందేహం.

– ప్రోగ్రామింగ్ మరియు కోడింగ్‌లో, షరతులతో కూడిన స్టేట్‌మెంట్ లేదా ప్రశ్నను సూచించడానికి రాయడం ముఖ్య ఉద్దేశం.

తెలుగులో, ప్రశ్న గుర్తును ఇంగ్లీషు మాదిరిగానే ఉపయోగిస్తారు మరియు ఆంగ్లంలోకి "?", "ప్రశ్న" లేదా "ప్రశ్న" అని అనువదించవచ్చు. ఉదాహరణకి:

–నువ్వు అమరావతిలో సెటిల్ అయ్యావా?

–మీరు అమరావతిలో నివసిస్తున్నారా?

–నీకు సందేహం ఉందా? –నాకు ఒక సందేహం ఉంది.?

తెలుగులో క్వశ్చన్ మార్కుల ఉపయోగం ఆంగ్లం మాదిరిగానే ఉంటుందని మరియు ప్రోగ్రామింగ్, కోడింగ్ మరియు విచారణ సందర్భాలలో ఉపయోగించబడుతుందని గమనించండి.

6 (–) గుర్తు, (ఇది హైఫన్)

పదాలు లేదా పదబంధాల మధ్య విరామం లేదా విభజనను ఈ గుర్తు లిఖించడం ద్వారా తెలుస్తుంది. సమ్మేళనం పదం లేదా పదబంధాన్ని రూపొందించడానికి రెండు పదాలు లేదా పదబంధాలను కలపడం, రెండు విషయాల మధ్య పరిధి లేదా కనెక్షన్‌ని సూచించడానికి ఈ గుర్తును ఉపయోగిస్తాం.

తెలుగులో, హైఫన్ ఇంగ్లీషు మాదిరిగానే ఉపయోగించబడుతుంది.

ఉదాహరణకి:

–నా స్నేహితుడు–కూడా అమరావతిలో అందించాడు.

–నా స్నేహితుడు కూడా– అమరావతిలోనే ఉంటాడు.

–నేను–అతను–అమరావతిలో ఏర్పాటు చేసాము.

తెలుగులో హైఫన్‌ల ఉపయోగం ఆంగ్లం మాదిరిగానే ఉంటుందని గమనించండి మరియు పదాలు లేదా పదబంధాలను వేరు చేయడానికి లేదా కలపడానికి లేదా రెండు విషయాల మధ్య పరిధి లేదా సంబంధాన్ని సూచించడానికి ఉపయోగిస్తారు.

7 (:) ఈ గుర్తుని కోలన్ అని అంటారు. ఈ చిహ్నము అనేది ముందు వచ్చిన దాని యొక్క ప్రత్యక్ష వివరణ లేదా వివరణ అని సూచించడానికి తెలుగులో ఉపయోగించబడుతుంది. ఇది తరచుగా ఉపయోగించబడుతుంది. ప్రధానంగా జాబితా లేదా జాబితాలోని అంశాల శ్రేణిని పరిచయం చేయడం, రెండు స్వతంత్ర నిబంధనలను వేరు చేయడం. అలాగే ఇక్కడ రెండవ నిబంధన మొదటి దాన్ని వివరిస్తుంది. మరియు బలమైన విరామం లేదా ఆలోచనలో విరామం సూచించడానికి రాయడం జరుగుతుంది.

ఉదాహరణకి:

–నా స్నేహితులు: రాజు, కృష్ణ, వెంకట్.

–నేను అమరావతిలో ఉన్నాను: అక్కడ నా కుటుంబం ఉంది.

–నేను అమరావతిలో నివసిస్తున్నాను:నా కుటుంబం అక్కడే ఉంది.

8 (;) ఈ చిహ్నంని "సెమికోలన్" అంటారు. రెండు స్వతంత్ర నిబంధనలు లేదా ఆలోచనల మధ్య విరామం లేదా విభజనను సూచించడానికి తెలుగులో ఉపయోగించబడుతుంది. ఇది తరచుగా వ్రాతపూర్వకంగా ఉపయోగించబడుతుంది. దగ్గరి సంబంధం ఉన్న రెండు వాక్యాలను వేరు చేయడం. ఆలోచన విధానంలో విరామం సూచించడంతో పాటు ఇతర అంశాలు లేదా ఆలోచనలను ఒక జాబితా చేయడం వంటి సందర్భాలలో ఈ గుర్తుని చేర్చడం జరుగుతుంది.

ఉదాహరణకి:

నేను అమరావతిలో ప్రదర్శించాను; నా స్నేహితుడు విజయవాడలో అందించాడు.

–నేను అమరావతిలో ఉంటున్నాను; నా స్నేహితుడు విజయవాడలో ఉంటున్నాడు.

తెలుగులో సెమికోలన్‌ల ఉపయోగం ఆంగ్లంలో వలె సాధారణం కాదని మరియు అధికారిక రచన లేదా విద్యాసంబంధ సందర్భాలలో ఎక్కువగా ఉపయోగించబడుతుందని  గమనించండి.

9 (“  “) గుర్తుని ఎవరైనామాట్లాడు తున్నారని, మాట్లాడారని, ఎవరైనా పలికిన అర్ధవంతమైన వాఖ్యాలను ప్రత్యేకంగా గుర్తించడానికి, సూచించడానికి లేదా ఒక కొటేషన్‌ను సెట్ చేయడానికి ఈ గుర్తును రాయడం వల్ల అలా రాసిన వాఖ్యాన్ని ఇంతకు ముందు ఎవరో చెప్పారని అర్ధం వస్తుంది. (“  “) ఈ బ్రాకెట్లో ఉన్న గుర్తులను కొటేషన్ గుర్తులు అంటారు. ఇది తరచుగా కూడా  ఉపయోగించబడుతుంది.

ప్రత్యక్ష ప్రసంగం లేదా సంభాషణను సూచించడం, ప్రస్తావించబడిన కొటేషన్ లేదా పదబంధాన్ని సెట్ చేయడం, అలాగే ఒక పదం లేదా పదబంధం ప్రత్యేకమైన లేదా వ్యంగ్య రీతిలో కూడా ఈ గుర్తు ఉపయోగించబడుతుంది. ఉదాహరణకి:

– “నేను అమరావతిలో రూపొందించాను” అన్నాడు మోహన్.

–మా అన్నయ్య నన్ను “సూపర్ హీరో” అన్నాడు.

10 (‘) గుర్తుని ఇక్కడ బ్రాకెట్లో సూచించబడిన గుర్తుని “అపాస్ట్రోఫీ” అని అంటారు. ఉదాహారణకు ఈ గుర్తుని నా స్నేహితుడు ‘ఇల్లు, ఇక్కడ ‘ఇల్లు ని సూచించడానికి వాడబడిన చిహ్నం అపాస్ట్రోఫీగా గమనించాలి. అలాగే సంకోచాలు ఉదాహారణకు, నేను’ అమరావతిలో నిర్మించాను. ఇక్కడ అపాస్ట్రోఫీ గుర్తు ఇలా ‘అమరావతిని సూచిస్తుంది.

కొన్ని రుణ పదాలు లేదా విదేశీ పదాలను రూపొందించడానికి తెలుగులో అపోస్ట్రోఫీని ఇంగ్లీషు మాదిరిగానే ఉపయోగిస్తారు.

ఉదాహరణకి:

–నా స్నేహితుని 'ఇల్లు అమరావతిలో ఉంది.

–అది నా తమ్ముడి 'ఇల్లు.

–నేను 'డాన్‌బోస్కో పాఠశాలలో చదువుకున్నాను.

తెలుగులో అపాస్ట్రోఫీల ఉపయోగం ఆంగ్లం మాదిరిగానే ఉంటుందని గమనించండి మరియు స్వాధీనం, సంకోచాలను సూచించడానికి లేదా కొన్ని రుణ పదాలు లేదా విదేశీ పదాలను రూపొందించడానికి ఉపయోగిస్తారు.

11 (#) ఈ గుర్తుని సంఖ్య గుర్తు లేదా 'హాష్' గుర్తు అని అంటారు. ఒక సంఖ్య లేదా సంఖ్యా విలువ, గుర్తింపు కోసం ఒక లేబుల్ లేదా ట్యాగ్, ఒక వ్యాఖ్యను తెలియజేయడానికి ఈ గుర్తుని వాడటం జరుగుతుంది. ఉదాహరణకి:

#10 (సంఖ్య 10) # హైదరాబాద్ (హ్యాష్ ట్యాగ్ హైదరాబాద్)

#నా అభిప్రాయం

తెలుగులో సంఖ్యా చిహ్నాల ఉపయోగం ఆంగ్లం మాదిరిగానే ఉంటుందని మరియు సంఖ్యలు, లేబుల్‌లు లేదా వ్యాఖ్యలను సూచించడానికి ఉపయోగించబడుతుంది. ఆధునిక వాడుకలో, ప్రత్యేకించి సోషల్ మీడియాలో, # చిహ్నం హ్యాష్‌ట్యాగ్‌లను సూచించడానికి ఉపయోగించబడుతుంది. ఇది పోస్ట్‌లను వర్గీకరించడానికి మరియు కనుగొనగలిగేలా చేయడంలో సహాయపడుతుంది.

12 (₹) ఇక్కడ చూపించబడుతున్న గుర్తు అందరికి తెలిసిందే, అయితే ఇది మన దేశపు కరెన్సీని అనగా రూపాయిని రాయడానికి (₹) ఈ గుర్తుని "భారత రూపాయి"గా చిహ్నంగా ఉపయోగించబడుతుంది. ఇది భారతీయ రూపాయికి అధికారిక చిహ్నం మరియు ఆర్థిక లావాదేవీలు, ధర మరియు ఇతర సందర్భాలలో కరెన్సీని సూచించడానికి ఈ సింబల్‌ని రాయడం జరుగుతుంది. తెలుగులో రూపాయి చిహ్నాన్ని ఇంగ్లీషు మాదిరిగానే

ఉపయోగిస్తున్నారు. ఇక తెలుగులో అయితే రాయాల్సిన విధానం “రూ.”గా రాయాలి.

ఉదాహరణకి:

–₹ 100 (100 రూపాయలు. – ₹ 500 (రూ.500/–

– ₹ 1,000.

తెలుగులో రూపాయి చిహ్నాన్ని ఉపయోగించడం ఇంగ్లీషు మాదిరిగానే ఉంటుందని మరియు ఆర్థిక లావాదేవీలు మరియు ధరలలో భారతీయ కరెన్సీని సూచించడానికి ఈ గుర్తుని ఉపయోగించబడుతుంది.

13 (@) ఈ గుర్తుని ఒక వాక్యం లేదా పదబంధంలో “ఎట్” లేదా “రేట్ ఆఫ్”గా, ఇమెయిల్ చిరునామాలలో, డొమైన్ పేరు నుండి వినియోగదారు పేరును వేరు చేయడానికి అలాగే, సోషల్ మీడియాలో ఎవరినైనా ట్యాగ్ చేయడానికి లేదా ప్రస్తావించడానికి ఈ గుర్తుని రాయడం జరుగుతుంది. మరియు తెలుగులో @ సంకేతం ఇంగ్లీషుకు సమానమైన రీతిలో కూడా ఈ గుర్తుని ఉపయోగించబడుతుంది.

ఉదాహరణకి:

–నా ఇమెయిల్ చిరునామా mailto:username@domain.com

–నేను హైదరాబాద్ @ అమరావతిలో స్నేహితుడిని కలిసాను.

– నా స్నేహితుడు @ సురేష్ అమరావతిలో అమర్చాడు.

తెలుగులో @ చిహ్నాలను ఉపయోగించడం ఇంగ్లీషు మాదిరిగానే ఉంటుందని మరియు ఇమెయిల్ చిరునామాలు, సోషల్ మీడియాలో మరియు @ లేదా at the rate ని సూచించడానికి ఉపయోగించబడుతుందని గమనించండి.

14 ($)ఈ గుర్తుని $ డాలర్ సింబల్ అని అంటారు. US డాలర్ కరెన్సీ, డాలర్లలో డబ్బు మొత్తం అలాగే ప్రోగ్రామింగ్ మరియు కోడింగ్‌లో సూచించడానికి ఈ డాలర్ సింబల్ రాయడం జరుగుతుంది. తెలుగులో

డాలర్ చిహ్నాన్ని ఇంగ్లీషు మాదిరిగానే ఉపయోగిస్తారు మరియు ఆంగ్లంలోకి "$", "డాలర్లు" లేదా "డాలర్లు" అని అనువదించవచ్చు.

ఉదాహరణకి:

–$ 100 (100 డాలర్లు)

– నా స్నేహితుడు $ 500 ఖర్చు చేశాడు.

–నేను $ విలువైన కంప్యూటర్ కొనుగోలు చేశాను.

15 (/)గుర్తుని ఇక్కడ కనిపిస్తున్న గుర్తు / ఫార్వర్డ్ స్లాష్ అని అంటారు. విభజన, ఒక భిన్నం లేదా నిష్పత్తి, URLలు మరియు వెబ్ చిరునామాలలో, డైరెక్టరీలు మరియు ఉప డైరెక్టరీలను వేరు చేయడానికి ప్రోగ్రామింగ్ మరియు కోడింగ్‌లో, వ్యాఖ్య లేదా సెపరేటర్‌ని సూచించడానికి ఈ గుర్తు రాయబడుతుంది. తెలుగులో ఫార్వర్డ్ స్లాష్ ఇంగ్లీషు మాదిరిగానే ఉపయోగించబడుతుంది. మరియు ఆంగ్లంలోకి "/", "డివైడెడ్ బై" లేదా "భాగం" అని అనువదించవచ్చు.

ఉదాహరణకి:

–10/2 (10ని 2చే విభజించబడింది)

–నా స్నేహితుడు 3/4 భాగం అమరావతిలో నివసిస్తున్నాడు.

16 (${}^0$C) గుర్తుని (డిగ్రీ సెల్సియస్) అంటారు. సెల్సియస్ స్కేల్‌లో ఉష్ణోగ్రతను సూచించడానికి ఈ గుర్తు ఉపయోగించబడుతుంది. తెలుగులో (${}^0$C) ఇంగ్లీషు మాదిరిగానే ఉపయోగించ బడుతుంది మరియు ఆంగ్లంలోకి "డిగ్రీ సెల్సియస్", "సెంటీగ్రేడ్" లేదా "సెల్సియస్"గా అనువదించవచ్చు.

ఉదాహరణకి:

–ఆమె 35 ${}^0$C ఉష్ణోగ్రత వద్ద ఉంది.

–అమరావతిలో ఉష్ణోగ్రత 30 ${}^0$Cగా ఉంది.

తెలుగులో ${}^0$C యొక్క ఉపయోగం ఇంగ్లీషు మాదిరిగానే ఉంటుందని మరియు ఉష్ణోగ్రతను సూచించడానికి శాస్త్రీయ, సాంకేతిక మరియు రోజువారీ సందర్భాలలో ఉపయోగించబడుతుంది.

17 (©)ఈ గుర్తుని కాపీరైట్‌కు ఇది చిహ్నంగా సూచిస్తుంది. తెలుగులో, © అనేది ఆంగ్లానికి సమానమైన రీతిలో ఉపయోగించబడుతుంది. మరియు ఆంగ్లంలోకి "కాపీరైట్" లేదా "ప్రచురణ హక్కు"గా అనువదించవచ్చు.

ఉదాహరణకి:

–ఈ పుస్తకం © 2024 నవంబర్ 16న ఆవిష్కరించబడింది.

తెలుగులో © ఉపయోగం ఆంగ్లం మాదిరిగానే ఉంటుందని మరియు కాపీరైట్ రక్షణను సూచించడానికి చట్టపరమైన, సాహిత్య మరియు కళాత్మక సందర్భాలలో ఉపయోగించబడుతుందని గమనించండి.

18 (★) ఈ చిహ్నంని? "నక్షత్రం" అని అంటారు. శ్రేష్ఠత, నాణ్యత లేదా రేటింగ్ (ఉదా., 5–నక్షత్రాల హోటల్) ప్రాముఖ్యత, ప్రాధాన్యత లేదా హైలైట్‌గా సూచించడం, ఇష్టమైన లేదా ఇష్టపడే అంశం.

దీనిని ప్రముఖ వ్యక్తి లేదా సెలబ్రిటీ అనే అర్థంలో "నక్షత్రం"ని సూచించడానికి కూడా ఉపయోగించవచ్చు. తెలుగులో, ? ఆంగ్లంలోకి "స్టార్", "నక్షత్రం", లేదా "ప్రసిద్ధి" అని అనువదించవచ్చు.

ఉదాహరణకి:

–బెంగుళూరు నగరం ★ చాలా అందంగా ఉంది. –(బెంగుళూరు నగరం చాలా అందంగా ఉంది ★)

– నా ఇష్టమైన సినిమా ★

19 (%) శాతం సూచించే గుర్తుగా ఈ గుర్తుని రాయడం జరుగుతుంది. % "శాతం" 100 శాతం లేదా భిన్నం, ఒక నిష్పత్తి లేదా రేటు, తగ్గింపు లేదా పెరుగుదల మరియు గణితం అలాగే గణాంకాలలో శాతం మార్పు లేదా నిష్పత్తిని సూచించడానికి ఈ గుర్తుని సూచిస్తారు. తెలుగులో, %ని ఇంగ్లీషులో "శాతం", "శాతం", "ప్రతి శాతం" లేదా "ప్రతి 100"గా అనువదించవచ్చు.

ఉదాహరణకి:

–25% ఛాలా ఎక్కువ (25% చాలా ఎక్కువ)

– నా స్కోరు 80% గా ఉంది.

(నా స్కోరు 80%)

– ఈ సేల్లో (అమ్మకం) 20% డిస్కౌంట్ ఉంది (ఈ సేల్‌లో 20% తగ్గింపు ఉంది)

20 (_) ఇక్కడ ఉన్న ఈ గుర్తుని _ అండర్ స్కోర్ అని అంటారు. ఈ గుర్తు ఫైల్ పేరు లేదా URLలో ఖాళీ లేదా ప్రోగ్రామింగ్ మరియు కోడింగ్‌లో ప్లేస్‌హోల్డర్ లేదా వైల్డ్ కార్డ్ క్యారెక్టర్, అలాగే టెక్స్ట్ ఫార్మాటింగ్‌లో సెపరేటర్ లేదా కనెక్టర్ సూచిస్తుంది.

–ప్రసంగంలో విరామం లేదా విరామాన్ని సూచించడానికి కూడా ఉపయోగించవచ్చు.

ఉదాహరణకి:

నా పేరు _ అమరావతి.

నా ఫోన్ _ నంబర్ _ 123456789

తెలుగులో _ యొక్క ఉపయోగం ఆంగ్లం మాదిరిగానే ఉంటుందని మరియు స్పేస్‌లు, ప్లేస్‌హోల్డర్‌లు లేదా సెపరేటర్‌లను సూచించడానికి సాంకేతిక, ప్రోగ్రామింగ్ మరియు ఫార్మాటింగ్ సందర్భాలలో ఉపయోగించ బడుతుందని గమనించండి.

## 13. "NEWS" అనే పదానికి అసలు అర్థం ఏమిటి..?

"NEWS" అనే పదం ఎక్కడ నుండి వచ్చింది. అసలు "NEWS" అంటే ఏమిటి..? ఎన్నో కొత్త రకాల విషయాలు, ఆలోచనల నుండి ఈ "NEWS" అనే పదం ఉద్భవించింది. ఈ "NEWS" ఇంగ్లీషుపదం ఫ్రెంచి బాషాపదం నుండి వచ్చింది. ఇక "NEWS" అనే ఈ ఫ్రెంచి బాషాపదం అర్థం విషయానికి వస్తే... "కొత్త విషయాలు"అని తెలుస్తుంది.

మనం గమనించాల్సిన అసలు విషయం మన జర్నలిస్టులు, మరి కొంతమంది వ్యక్తులు ఈ "NEWS" అనే పదం దిక్సూచిలోని నాలుగు దిక్కుల పేర్లను సూచించే ఇంగ్లీషు పదాల నుంచి వచ్చిందనే అభిప్రాయంతో ఉన్నారు. అప్పటికి- ఇప్పటికి చాలామంది ఇదే అభిప్రాయం కలిగి ఉన్నారు. North, East, West, South. ఈ దిక్కుల పేర్లలో మొదటి నాలుగు అక్షరాలను ఒక పదంగా చెపుతూ..."NEWS"కి ఇదే అసలుసిసలైన అర్థం అని అంటారు. జర్నలిస్టు అనే వ్యక్తి ఉదయం నుండి సాయంత్రం వరకు తనను నియామకం చేసిన ప్రాంతంలో నాలుగు దిక్కుల నుండి పలు కొత్త విషయాలను సేకరించడాన్ని "NEWS" అనేస్తారు. అయితే ఈ విధానాన్ని కొంత ఆలోచన చేస్తే... ఓ క్లారిటీ వస్తుంది. ఎందువల్లనంటే దిక్సూచిలోని బిందువులను కరెక్ట్‌గా "NEWS" అనే క్రమంలోనే పలకాలి అనిలేదు కదా...! ఇంకో రకంగా ఆలోచిస్తే "NEWS" అనే పదం పాత స్పెల్లింగు "NEWS"గా ఉంటుంది. ఈ పాత స్పెల్లింగ్‌ని పరిశీలన చేయండి. పాత స్పెల్లింగ్‌తో ఉన్న పదంలో చివర 'S'కి ముందు ఉన్న 'E' అక్షరానికి దిక్కులలో ఏ దిక్కున సూచించాలి...? కాబట్టి... "NEWS" అనేది ఫ్రెంచి పదంగా... దానికి తెలుగు అర్థం కొత్త విషయాలుగా గ్రహించి "NEWS" అనే పదం వెనుక ఉన్న ఆశక్తికర విషయాన్ని మన జర్నలిస్టులు గుర్తు పెట్టుకోవాలి. లేదంటే... ఎవరైనా 'న్యూస్' అంటే ఏమిటి అని అడిగితే... అడిగిన వారికి తెలియనప్పటికి ఆ ప్రశ్నకు సమాధానం చెప్పలేకపోతే జర్నలిస్ట్‌గా మనం తలదించుకోవడం అవమానంగా ఉంటుంది. ఎందుకంటే ఈ ప్రజాస్వామ్య ప్రభుత్వంలో ఎంతైనా మనం ఫోర్త్ ఎస్టేట్ కదా...! మరి ఆ విలువ కాపాడుకోవాలి.



గూగుల్ సేకరణ

# 14. "ప్రెస్ మీట్" - "మీట్ ది ప్రెస్"కి తేడా ఏమిటి...?

ప్రెస్‌మీట్, మీడియా సమావేశం. లేదా న్యూస్ కాన్ఫరెన్స్ అనేది పూర్తిగా జర్నలిస్ట్‌లకు సంభందించిన విషయం. దీనిలో ప్రముఖ వ్యక్తులు లేదా పలురకాల సంస్థలు..., జర్నలిస్ట్‌లు మాట్లాడడం, ఎదుటి వారి సందేశాన్ని లిఖించడం/చిత్రీకరించడం మరియు జర్నలిస్ట్‌లు ప్రశ్నలు అడగడానికి ప్రెస్ మీట్ నిర్వాహకులు ఆయా ప్రాంతాల జర్నలిస్ట్‌లతో సమావేశం నిర్వహిస్తారు. ప్రెస్ కాన్ఫరెన్స్‌లను తరచుగా రాజకీయ నాయకులు, పలు కార్పొరేషన్‌లు, ప్రభుత్వేతర సంస్థలు, అలాగే వార్తా విశేషమైన కార్యక్రమాల కోసం వాటి నిర్వాహకులు జర్నలిస్ట్‌లతో నిర్వహించే కార్యక్రమం ప్రెస్ మీట్/ప్రెస్ కాన్ఫరెన్స్‌గా పిలుస్తారు. ఈ ప్రెస్ మీట్ అనేది నిర్వాహకులు ఎక్కడ వేదిక ఏర్పాటు చేస్తే అక్కడకు జర్నలిస్ట్‌లు వెళ్ళి ప్రెస్ మీట్ కవర్ చేసుకోవలసి ఉంటుంది. కవరేజ్ నిర్ణయం అనేది జర్నలిస్ట్ ఇష్టా-ఇష్టాలపై ఆధారపడి ఉంటే....కొన్ని సందర్భాలలో ఆయా మీడియా సంస్థల ఆదేశాలకు అనుగుణంగా జర్నలిస్ట్‌లు ప్రెస్ మీట్‌లకు పెద్దగా ప్రాముఖ్యత లేకపోయినా వెళ్ళి కవరేజ్ చేయాల్సి వస్తుంది. ఇక ప్రెస్ మీట్‌లో మీడియాతో మాట్లాడే వ్యక్తి తాను చెప్పాలి అనుకున్న అంశాన్ని చెప్పడమే గానీ.. ఈ ప్రెస్ మీట్‌ల ద్వారా జర్నలిస్ట్‌లు ప్రశ్నలు- సందేహాలకు పెద్దగా ప్రాముఖ్యత అయితే ఉండదు. ప్రెస్ మీట్ నిర్వహించినవారు వెల్లడించే సమాచారం సేకరించుకుని న్యూస్ కంటెంట్ రాసుకోవడం తప్ప పెద్దగా ప్రాధాన్యత ఉండదు. అయితే ప్రస్తుత మీడియా ప్రతీ అంశాన్ని క్యాష్ చేసుకోవడమే పనిగా పెట్టుకుంది.

**మీట్ ది ప్రెస్ అంటే ఏమిటి...?**

మీట్ ది ప్రెస్ అనేది మనలో చాలామంది జర్నలిస్ట్‌లకు తెలిసి ఉండకపోవచ్చు. కానీ నేటి జనరేషన్‌లో జర్నలిస్ట్‌లుగా రంగప్రవేశం చేస్తున్న

వారికి ప్రెస్ మీట్ అన్నా..., మీట్ ది ప్రెస్ అన్నా....., రెండింటికి పూర్తిగా తేడా తెలియడం లేదు అంటే... ఆశ్చర్యపోవాల్సిన అంశం ఏమీ కాదు...మీట్ ది ప్రెస్ అనేది దేశ వ్యాప్తంగా ఉన్న మీడియారంగం లో కొన్ని దశాబ్దాలుగా సాంప్రదాయ బద్ధంగా వస్తున్న ప్రత్యేక అంశం.

ఇక ఈ మీట్ ది ప్రెస్ అనేది మీడియారంగంలో చాలా ప్రత్యేకం/ ప్రాముఖ్యమైనది. దీనికి కొన్ని నియమ-నిబంధనలు ఉన్నాయి. ప్రెస్ మీట్ మాదిరి ఎవరుపడితే వారు, ఎక్కడబడితే అక్కడ వేదిక ఏర్పాటు చేయడం అనేది ఇక్కడ ఉండదు. ఈ మీట్ ది ప్రెస్‌ని మీడియాలో పని చేస్తున్న జర్నలిస్ట్‌లు, జర్నలిస్ట్ సంఘాలు, మరి ముఖ్యంగా ప్రెస్ క్లబ్స్ ఆధ్వర్యంలో ఈ మీట్ ది ప్రెస్ కార్యక్రమాలు జరుగుతాయి. గతంలో మీట్ ది ప్రెస్ అనేది ఎంతో నిష్పక్షపాతంగా నిర్వహించబడేది. సమాజంలో ప్రత్యేక ప్రొఫైల్ కలిగిన వ్యక్తులలో ప్రధానంగా రాజకీయ నాయకులు, పబ్లిక్ అఫైర్స్‌కు సంబంధించిన సమస్యలపై, అభిప్రాయాలు మరియు విశ్లేషణలను జర్నలిస్ట్‌ల ప్రశ్నల ఆధారంగా సమాధానాలు రాబట్టు కునేదే మీట్ ది ప్రెస్.

ఆ రోజుల్లో మీట్ ది ప్రెస్‌కి ఆహ్వానం దక్కింది అంటే... ఆ ఆహ్వానం దక్కించుకున్న ఏ వ్యక్తి అయినా అదో పెద్ద గౌరవంగా భావించేవారు. చక్కగా తమ సొంతడబ్బా కొట్టుకోకుండా... జర్నలిస్ట్‌లు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పి వెళ్ళేవారు. చాలా వరకు ఈ మీట్ ది ప్రెస్ అనేది ఎంతో గౌరవంగా ప్రెస్ క్లబ్స్‌లోనే జరిగేది గతంలో..., అలాగే మీట్ ది ప్రెస్ కార్యక్రమం ఏ జర్నలిస్ట్‌లు నిర్వహిస్తే వారి సంఘం, యూనియన్, ప్రెస్ క్లబ్ పేరుతో బ్యాక్ రౌండ్ బ్యానర్లు ఉండేవి. అలా మీట్ ది ప్రెస్ కార్యక్రమాలు జరిగేవి. నాడు మీట్ ది ప్రెస్ కార్యక్రమం జర్నలిస్ట్‌లు గౌరవప్రదమైన రీతిలో ప్రెస్ క్లబ్స్‌లో జరిగేవి. ఎన్నో ఏళ్లుగా సాంప్రదాయ బద్దంగా జరిగిన మీట్ ది ప్రెస్ ఇప్పుడు పూర్తిగా గాడి తప్పింది. జర్నలిస్ట్‌లు నిర్వహించాల్సిన మీట్ ది

ప్రెస్‌ని మీడియా లబ్ధి పొందాలి అనుకునే వారి చేతుల్లోకి తీసేసుకున్నారు. ఈ క్రమంలో మీట్ ది ప్రెస్ –ప్రెస్ మీట్‌కి చాలా వరకు వ్యత్యాసం లేకుండా పోయింది.

**కమర్షియల్ గా మారిన "మీట్ ది ప్రెస్"**

మీడియారంగంలో గతం నుండి ఎంతో నిష్పక్షపాతంగా, సాంప్రదాయంగా.. నడుస్తూ వస్తున్న మీట్ ది ప్రెస్ కార్యక్రమం ఇప్పుడు కమర్షియల్‌గా మారిపోయింది. కొంత మేరకు ప్యాకేజి ప్రోగ్రామ్‌గా మారిపోయింది అనడంలో ఏ మాత్రం అనుమానం లేదు. గతంలో మాదిరి ఒక ప్రొఫైల్ ఉన్న వ్యక్తులుగాక, ఇప్పుడు ఎవరుపడితేవారు కొంతమంది విలువలు పాటించని జర్నలిస్ట్‌ల సహకారంతో... సొంత ఖర్చులతో, స్పెషల్ ప్యాకేజీలతో ప్రలోభాలు పెట్టి మీట్ ది ప్రెస్ నిర్వహిస్తున్నారు. ఈ మీట్ ది ప్రెస్‌లో గతంలో జర్నలిస్ట్‌లు స్వతహాగా అన్ని ఏర్పాటు చేసేవారు. కానీ ఇప్పుడు ఏ ప్రొఫైల్ లేని వ్యక్తులు సొంత డబ్బులు ఖర్చుపెట్టి కొందరు జర్నలిస్ట్‌లను ప్రలోభాలకు గురిచేసి జర్నలిస్ట్‌లే మీట్ ది ప్రెస్ ఏర్పాటు చేసి తనను ఆహ్వానించినట్లు వ్యవహరిస్తున్నారు. ఇక్కడ ఒకటే గమనించాలి. సమాజంలో విస్తృత ప్రచారం పొంది లబ్ధిపొందాలి అని చూసే కొందరు వ్యక్తులు చిన్న చిన్న హోదాలు, పదవులు ఉంటే చాలు అటువంటి వారు... కొంతమంది జర్నలిస్ట్‌లను, కొద్దిమంది జర్నలిస్ట్ సంఘాల నాయకులను, లేదా కొన్ని ప్రముఖ నగరాల ప్రెస్ క్లబ్ నిర్వాహకులను ప్రలోభపెట్టి మీట్ ది ప్రెస్ కార్యక్రమం ఏర్పాటు చేయించుకునే విధంగా ఉన్నాయి ప్రస్తుత పరిస్థితులు. మీడియా సంస్థలు కూడా ఏమిటి ఇది...?ఈ మీట్ ది ప్రెస్ ప్రాముఖ్యత ఏమిటి...? అని ఆలోచించకుండా వ్యవహరిస్తున్న తీరు వెనుక అంతర్గత రహస్యాలు ఏమిటో...! ప్రజాక్షేత్రంలో ఎవరికి తెలియని అంశం ఏమీ కాదు. పాత సామెత ఒకటుంది నన్ను ఎవరూ చూడటం లేదని పిల్లి

కళ్ళు మూసుకుని పాలు త్రాగింది అంటారు కదా...! ఇప్పుడు ఆ సామెత కూడా ప్రస్తుత ట్రెండ్ ప్రకారం ఆ... ఇప్పుడు కళ్ళు తెరిచి- మూసి కాదు ఇక్కడ త్రాగటమే ముఖ్యం అన్నట్లు మారింది వ్యవహారం. ఇక ఈ మీట్ ది ప్రెస్‌కి అనువైన సమయం ఎన్నికలు. ప్రతీ ఎన్నికలలోపు ఇక మీట్ ది ప్రెస్ కార్యక్రమాలకు సీజనే. అయితే...ఈ మీట్ ది ప్రెస్ అనేది పెద్ద పెద్ద నగరాలలో తప్ప చాలా వరకు ఇప్పటి దాకా పట్టణ ప్రాంతాల్లో అరుదుగా తప్ప ఎక్కడా నిర్వహించబడటం లేదు. అయితే ప్రస్తుతం ప్రతి ఏరియాలో జర్నలిస్ట్‌లు పెరిగారు, జర్నలిస్ట్‌ల సంఘాలు పెరిగాయి. అలాగే... అసోసియేషన్స్, యూనియన్స్, ఫోరమ్స్ అడ్డదిడ్డంగా పుట్టుకొస్తున్నాయి. మరో ప్రక్క తెల్లచొక్కా వేసిన ప్రతివాడికి చెప్పుకోవడాని ఒక హెూదా, ఆయా హెూదాల్లో విస్తృత ప్రచారం పొంది, పలు విధాలా లబ్ది పొందడానికి మీడియా వేదికలు అవసరం ఏర్పడింది. ఇంకే ముంది మీడియారంగంలో సాంప్రదాయంగా వస్తున్న మీట్ ది ప్రెస్ కొద్ది రోజులుగా కొద్దిమంది వ్యక్తుల చేతుల్లో చిక్కి జర్నలిజం- జర్నలిస్ట్‌ల విలువలు దిగజారిపోయేలా చేశారు. ప్రస్తుతం మీట్ ది ప్రెస్ అనేది కొంతమంది ప్రచార ఆర్భాటకుల, కొంతమంది విలువలు లేని జర్నలిస్టుల చేత చిక్కి రోజు రోజుకు కునారిల్లుతుంది. సంతోషిం చదగిన విషయం ఏమిటంటే... ఇప్పటి వరకు మీట్ ది ప్రెస్ కొంత బెటర్...ఇక రానున్న రోజుల్లో మీడియాని మరింత అవసరాలకు తమ ఇష్టానుసారంగా ఉపయోగించే పరిస్థితులు తప్పక వస్తాయి.

# 15. ఒక వార్తా పత్రికలో గుర్తింపు కలిగిన హోదాలు-విధులు.

ఏదైనా ఒక వార్తాపత్రికలో కొన్ని విభాగాలు అనేవి ఉంటాయి. అయితే ఈ విభాగాలలో ముఖ్యమైన వ్యక్తులుగా పనిచేసే వారికి కొన్ని హోదాలు ఉంటాయి. ప్రస్తుతం సుమారు ఒక ముఖ్యమైన వార్తా పత్రికలో 17 రకాల హోదాలు ఉన్నట్లు తెలుస్తుంది. ఈ గుర్తింపుని ఇచ్చే హోదాలు ఏమిటి...? వాటి విధులు ఏమిటి అనేది ఈ చాప్టర్‌లో తెలుసుకుందాం.

## 1. ప్రచురణకర్త

**విధులు :** ప్రచురణకర్తలు సాధారణంగా వార్తాపత్రిక యొక్క ఏకైక యజమానులుగా ఉంటారు. వారు సాధారణంగా ఒక సి.ఈ.ఓ వలె వార్తా పత్రికను నడుపుతారు, డైరెక్టర్ల బోర్డు సహాయంతో మొత్తం ప్రచురణ ప్రక్రియను పర్యవేక్షిస్తారు. వారు వార్తాపత్రికలో ఉద్యోగులను నియమించుకోవచ్చు, సంపాదకీయాలు మరియు మార్గదర్శకాలను వారు నిర్వచించవచ్చు అలాగే వ్యాపారానికి సంబంధించి కీలకమైన వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకోవచ్చు. వార్తాపత్రిక విజయానికి ప్రచురణకర్తలు కూడా బాధ్యత వహించవచ్చు. మరియు చిన్న ప్రచురణలలో వారు డిపార్ట్‌మెంట్ హెడ్‌లుగా కూడా పని చేయవచ్చు.

## 2. ఎడిటర్-ఇన్-చీఫ్

**విధులు :** ఎడిటర్–ఇన్–చీఫ్ వార్తాపత్రిక సిబ్బందిలో అత్యున్నత ర్యాంకింగ్ సభ్యునిగా మొత్తం ఎడిటోరియల్ బృందాన్ని నిర్వహించవచ్చు. వారు సాధారణంగా అన్ని రచయితలు మరియు సంపాదకులను పర్యవేక్షిస్తారు, సంపాదకీయ భాగాలను వ్రాస్తారు. అలాగే వార్తాపత్రిక యొక్క ఉత్పత్తి మరియు అన్ని అంశాలను పర్యవేక్షిస్తారు. ఎడిటర్–ఇన్–చీఫ్, ఎడిటోరియల్

మెటీరియల్‌ను అంచనాలను వేయవచ్చు. సిబ్బంది సభ్యులకు బాధ్యతలను అప్పగించవచ్చు, తరచుగా సెక్షన్ ఎడిటర్‌లు సహాయం చేస్తారు. వారు అన్ని కథనాలు మరియు విభాగాలను కూడా సమీక్షిస్తారు. అలాగే వార్తా పత్రిక యొక్క బడ్జెట్‌ను నిర్వహిస్తారు.

### 3. మేనేజింగ్ ఎడిటర్‌లు

**విధులు :** ఎడిటర్–ఇన్–చీఫ్‌కు నివేదించే మేనేజింగ్ ఎడిటర్‌లు తరచుగా ప్రచురణ సంపాదకీయ కార్యకలాపాలకు బాధ్యత వహిస్తారు. వారు సమస్య యొక్క కంటెంట్‌ను నిర్ణయించడంలో ఎడిటర్–ఇన్–చీఫ్‌కు సహాయం చేయవచ్చు. వారు తరచుగా వార్తా పత్రిక యొక్క మొత్తం లే అవుట్‌ల సృష్టిని పర్యవేక్షిస్తారు మరియు సెక్షన్ ఎడిటర్‌ల సహాయంతో సెక్షన్ లే అవుట్‌లను నిర్ణయిస్తారు. వార్తాపత్రిక రిపోర్టర్లు, సంపాదకులు మరియు గ్రాఫిక్ కళాకారుల సిబ్బందికి మేనేజింగ్ ఎడిటర్లు బాధ్యత వహిస్తారు. వారు ఉద్యోగులను కూడా నిర్వహించవచ్చు మరియు ఉద్యోగుల కాలపరిమితిని సెట్ చేయవచ్చు.

### 4. కాపీ ఎడిటర్

**విధులు :** కాపీ ఎడిటర్ సాధారణంగా మొత్తం డాక్యుమెంట్‌ను ప్రూఫ్‌రీడ్ చేయడం జరుగుతుంది. మరియు లేఅవుట్‌కు సరిపోయేలా కంటెంట్ మరియు ఫోటోలను సర్దుబాటు చేయడం కాపీ ఎడిటర్ విధి. వారు అందించిన సమాచారం స్పష్టంగా, ఖచ్చితమైనది, పూర్తి మరియు నిజమైనదని వారు తరచుగా నిర్ధారిస్తారు. ఒక కాపీ ఎడిటర్ యొక్క పని సాధారణంగా కంటెంట్ వ్యాకరణపరంగా సరైనదని, బాగా వ్రాయబడిందని మరియు ఎక్కువమంది ప్రేక్షకులకు అర్థమయ్యేలా నిర్ధారించడం. వారు అసలు మెటీరియల్‌ని లేదా ప్రచురణ కోసం కాపీని కూడా సవరించవచ్చు.

## 5. న్యూస్ ఎడిటర్

**విధులు :** ఒక న్యూస్ ఎడిటర్ సాధారణంగా ప్రతి ఎడిషన్ వార్తల విభాగాలను పర్యవేక్షిస్తారు మరియు వార్తా కథనాలను పర్యవేక్షిస్తారు. వారు వార్తాపత్రిక యొక్క రిపోర్టర్‌లకు కథనాలను కేటాయించవచ్చు, సబ్-ఎడిటింగ్ మరియు ఫోటోగ్రఫీ బృందాలతో కమ్యూనికేట్ చేయవచ్చు. వారు సాధారణంగా ప్రతి సంచికకు సంబంధించిన వార్తాకథనాలకు ప్రాధాన్యతనిస్తారు మరియు నిర్వహిస్తారు. న్యూస్ ఎడిటర్ సాధారణంగా చట్టపరమైన మరియు నైతిక సమస్యల కోసం జర్నలిస్ట్ కాపీని మూల్యాంకనం చేస్తారు. వారి ప్రాథమిక బాధ్యతలలో ఒకటి తరచుగా ప్రచురణ వార్తల విభాగానికి సంబంధించిన కథనాలను సవరించడం. వారు వాస్తవాలను కూడా తనిఖీ చేస్తారు మరియు ఒక భాగాన్ని చదవగలిగేలా చూసుకుంటారు. రిపోర్టర్‌లు, న్యూస్ ఎడిటర్‌లు తమ రచనలను మెరుగుపరచడంలో సహాయపడటానికి సహకరించవచ్చు.

## 6. అసిస్టెంట్ ఎడిటర్

**విధులు :** సహాయక సంపాదకుల ప్రాథమిక విధులు సాధారణంగా వార్తాపత్రిక ఎడిటర్‌కు మద్దతునిస్తాయి. వారు తాజా కథ ఆలోచనలతో ముందుకు రావచ్చు, పరిశోధనలు నిర్వహించవచ్చు, కథనాలను వ్రాయవచ్చు అలాగే మెరుగు పరచవచ్చు మరియు కథలకోసం చిత్రాలు మరియు దృశ్యాలను ఎంచుకోవచ్చు. కొన్నిసార్లు అసిస్టెంట్ ఎడిటర్లు వార్తాపత్రిక యొక్క సోషల్ మీడియా ప్రొఫైల్‌లకు కూడా సహాయపడవచ్చు.

## 7. ఒపీనియన్ ఎడిటర్

**విధులు :** ఒపీనియన్ ఎడిటర్ సాధారణంగా అభిప్రాయాలపై మొత్తం విభాగాన్ని చదివి సమీక్షిస్తారు. వారు సాధారణంగా వారి స్వంత కాలమ్ వ్రాస్తారు. వారి అభిప్రాయ విభాగం యొక్క లేఅవుట్‌కు బాధ్యత వహిస్తారు

మరియు వారి కాలమ్‌లను వ్రాయడానికి అలాగే సవరించడానికి తరచుగా ఇతర సెక్షన్ ఎడిటర్‌లతో కలిసి పని చేయవచ్చు.

**8. స్పోర్ట్స్ ఎడిటర్**

**విధులు :** బీస్పోర్ట్స్ ఎడిటర్‌లు సాధారణంగా వార్తాపత్రికలోని స్పోర్ట్స్ విభాగంలో ప్రచురించబడిన అన్ని కథనాలను చదివి ఎడిట్ చేస్తారు. వారు సాధారణంగా క్రీడా విభాగం యొక్క లేఅవుట్‌ను నిర్వహిస్తారు. వారు కొన్నిసార్లు విభాగానికి వ్యాసాన్ని అందించవచ్చు. మీకు క్రీడలు మరియు రచనలపై ఆసక్తి ఉంటే, ఇది మీకు ఉద్యోగం కావచ్చు.

**9. న్యూస్ రిపోర్టర్**

**విధులు :** వార్తాపత్రిక రిపోర్టర్ యొక్క ప్రాథమిక విధుల్లో సాధారణంగా పరిశోధన చేయడం మరియు సేకరించిన సమాచారం ఆధారంగా కథనాలు రాయడం ఉంటాయి. వారు తమ ఎడిటర్ నుండి అసైన్‌మెంట్‌ల కోసం ఎదురు చూస్తున్నప్పుడు కొత్త లీడ్స్ లేదా చిట్కాలను అనుసరించవచ్చు. వార్తా విలేఖరులు వార్తా విశేషాలను ధృవీకరించడం మరియు పరిశీలించడం అలాగే ప్రజలకు అందించడం ద్వారా పాత్రికేయ నైతికత మరియు ప్రమాణాలను కూడా అనుసరిస్తారు.

**10. రిపోర్టర్**

**విధులు :** రిపోర్టర్‌లు సాధారణంగా స్థానిక, రాష్ట్ర, జాతీయ మరియు ప్రపంచ వ్యాప్త ఈవెంట్‌ల గురించి నివేదికలను ఫైల్ చేస్తారు. వారు ప్రభుత్వ అధికారులు మరియు అధికార స్థానాల్లో ఉన్నవారి చర్యలను క్రమం తప్పకుండా గమనించవచ్చు. అలాగే నిష్పక్షపాతంగా ఉంటారు మరియు ఆబ్జెక్టివ్ కథనాన్ని వ్రాస్తారు, తరచుగా ప్రస్తుత సమస్యలపై అనేక అభిప్రాయాలను ప్రదర్శిస్తారు. ప్రత్యక్ష ప్రసార ఈవెంట్‌లను కవర్ చేయడానికి రిపోర్టర్‌లు తరచుగా ఫీల్డ్‌లో పని చేయవచ్చు.

## 11.జర్నలిస్ట్

**విధులు :** జర్నలిస్టుల ముఖ్య విధుల్లో ప్రపంచంలోని సంఘటనలు మరియు ఇతర సంఘటనలను గమనించడం, పరిశీలించడంతో పాటు నివేదించడం వంటివి ఉండవచ్చు. వారు సాధారణంగా కథలను సులభంగా అర్థం చేసుకునే పద్ధతిలో ప్రజలకు అందించడానికి ముందు వాటిని అధ్యయనం చేస్తారు అలాగే అంచనా వేస్తారు. వారు కఠినమైన గడువులను పూర్తి చేయడానికి వేగవంతమైన షెడ్యూల్‌ను నిర్వహించవచ్చు. ఎందుకంటే వారు సాధారణంగా అవసరమైనంత త్వరగా సమాచారాన్ని అందించాల్సి ఉంటుంది. ఈ రోజుల్లో జర్నలిస్టులు తమ మూలాలు మరియు ప్రేక్షకులతో కనెక్ట్ అయి ఉండటానికి ఆన్‌లైన్ పబ్లిషింగ్, ప్రోగ్రామింగ్ మరియు సోషల్ నెట్ వర్కింగ్‌లో సామర్థ్యాలు అన్నీ అందుబాటులో ఉన్నాయి.

## 12.ఫోటోగ్రాఫర్

**విధులు :** వార్తాపత్రిక ఫోటోగ్రాఫర్‌లు సాధారణంగా సోలో ఫీచర్‌ల కోసం లేదా వార్త లేదా ఫీచర్ పీస్‌కి మద్దతు ఇవ్వడానికి చిత్రాలను తీస్తారు. వారు ఒక సందర్భాన్ని రికార్డ్ చేయడానికి లేదా సందేశాన్ని పంపడానికి ఛాయా చిత్రాలను తీయవచ్చు. ఈ ఫోటోగ్రాఫర్‌లు, ఇండోర్ లేదా అవుట్‌డోర్‌లో షూట్ చేస్తారు, సందర్భం మరియు లైటింగ్ పరిస్థితులను బట్టి ప్రొఫెషనల్ లైటింగ్ మరియు కెమెరా పరికరా లను కూడా ఉపయోగిస్తారు. వార్తాపత్రికల కోసం పనిచేయడం ప్రొఫెషనల్ ఫోటోగ్రాఫర్‌లకు అత్యంత డిమాండ్ చేసే ఉద్యోగాలలో ఒకటి.

## 13. చిత్రకారుడు

**విధులు :** న్యూస్‌పేపర్ ఇలస్ట్రేటర్‌లు తరచుగా వార్తా అంశాలకు అనుగుణంగా ఉండే 2D చిత్రాలను తయారు చేస్తారు. వారు డిజైన్ సాఫ్ట్‌వేర్‌తో ప్రారంభ

స్కెచ్‌లు మరియు డిజిటల్ గ్రాఫిక్‌లను సృష్టించవచ్చు. ఇలస్ట్రేటర్‌లు సాధారణంగా గ్రాఫిక్ ఆర్టిస్టులు, రిపోర్ట్ రైటర్‌లు మరియు ఎడిటర్‌లతో కమ్యూనికేట్ చేస్తారు.

**14.మార్కెటింగ్ అసిస్టెంట్**

**విధులు :** మార్కెటింగ్ సహాయకులు సాధారణంగా వార్తాపత్రిక యొక్క మార్కె టింగ్ విభాగానికి సహాయం చేస్తారు మరియు మద్దతు ఇస్తారు. వారు సాధారణంగా మార్కెటింగ్ ప్రచారాలు మరియు విక్రయ వ్యూహాలను రూపొందించడంలో సహాయపడతారు. మార్కెటింగ్ సహాయకులు కూడా ఆర్థిక డేటాను సేకరించవచ్చు మరియు విక్రయాలకు సహాయపడటానికి మార్కెటింగ్ వ్యూహాన్ని అభివృద్ధి చేయవచ్చు. వారు తరచుగా మార్కెట్ పరిశోధన చేస్తారు మరియు వార్తాపత్రిక యొక్క మార్కెటింగ్ ప్రయత్నాలను అంచనా వేయడానికి నివేదికలను రూపొందిస్తారు.

**15. కరస్పాండెంట్**

**విధులు :** కరెస్పాండెంట్‌లు రిపోర్టర్‌లు ఏదైనా సన్నివేశంలో బ్రేకింగ్ న్యూస్‌ను కవర్ చేసే జర్నలిస్టులు. వార్తాపత్రికలకు వార్తలను సరఫరా చేయడానికి వారు తరచుగా మారుమూల ప్రాంతాల నుండి మరియు విదేశాల నుండి పనిచేస్తారు. కరస్పాండెంట్‌లు, రిపోర్టర్‌ల మాదిరిగా కాకుండా, వార్తాపత్రిక కథనంలో వారి స్వంత అభిప్రాయాలను జోడించవచ్చు మరియు సంఘటనలు జరిగినప్పుడు నివేదించవచ్చు.

**16. కాలమిస్ట్**

**విధులు :** కాలమిస్టులు వార్తాపత్రికల కోసం అభిప్రాయాలను వ్రాస్తారు. వారికి ప్రత్యేక ఆసక్తి ఉన్న ప్రాంతంలో ప్రజా ఆసక్తి ఉన్న కొన్ని అంశాలు ఉన్నాయి. ఉదాహరణకు, వారు రాజకీయాలు, క్రీడలు లేదా వినోదం వంటి అంశాలపై వ్రాయవచ్చు, లేదా పాఠకులకు వ్యక్తిగత సలహాలను అందించవచ్చు.

## 17. కళా దర్శకుడు

**విధులు :** కళాదర్శకులు వార్తాపత్రిక యొక్క దృశ్యమాన అంశాలను పర్యవేక్షిస్తారు. ఆర్ట్ డిపార్ట్‌మెంట్ లీడర్‌గా వారు తమ బృందం పనిని సమన్వయం చేస్తారు. ఆర్ట్ డైరెక్టర్లు వార్తాపత్రిక యొక్క పేజీ లేఅవుట్‌ను కూడా పర్య వేక్షించవచ్చు, దృశ్యమానంగా ఆకట్టుకునే డిజైన్‌ను నిర్ధారిస్తుంది. వారు సెక్షన్ ఎడిటర్‌లు మరియు ఫోటోగ్రాఫర్‌లతో కూడా సమన్వయం చేసుకోవచ్చు.

ఇవన్నీ ఒక వార్తాపత్రికలో ప్రధానంగా చెప్పుకోదగిన ఉద్యోగాలు. ఈ ఉద్యోగాలు పొందినవారికి ఆయా విధులు నిర్వహిస్తున్న విధినిబట్టి హెూదా ఉంటుంది. వీరి వీరి హెూదాలను బట్టి 25 వేలు నుండి ఒక లక్ష రూపాయలు పైగా జీతాలు ఉంటాయి.

– Google... సేకరణ.

## 16. "న్యూస్ నోస్" అంటే ఏమిటి...? దీని వలన జర్నలిస్టులకు ఉపయోగం ఏమిటి....?

**వా**ర్త ప్రాముఖ్యత ఎంత... జర్నలిస్టుగా మనం కవర్‌చేసే వార్త ఎంతమందిని ఆకట్టుకోగలదు. ఇది తెలుసుకుని ఒక వార్త/వార్తా కథనం రాయడం ద్వారానే జర్నలిస్ట్ సామర్థ్యం, అతని 'కలం' పవర్ బయట ప్రపంచానికి తెలుస్తుంది. అయితే ఒక వార్త యొక్క ప్రాముఖ్యతను జర్నలిస్ట్ పసిగట్టే విధానాన్ని ఆంగ్లభాషలో "న్యూస్ నోస్" అంటారు. ఇక్కడ మరొక అంశం "న్యూస్ నోస్" అనేది అనుభవజ్ఞులైన జర్నలిస్టులను బట్టి పలురకాలు అని చెప్పుకోవచ్చు.

ప్రధానంగా మనిషి మనసును కదిలించే విషయాలు చాలామందిని ఆకర్షిస్తాయి. విద్యావంతుడైన పాఠకుణ్ని/వీక్షకుని కొన్నిరకాల వార్తలు ఆకట్టుకుంటాయని జర్నలిస్టులు గ్రహించాలి. అవి ఎటువంటి వార్తలు, ఆ వార్తలు ఎక్కడ లభిస్తాయి అనే దానిపై జర్నలిస్టులు శోధన చేయాలి. న్యూస్ నోస్ కి తగిన వార్తల అంశాలు, వాటి వివరణ మనం తెలుసుకుందాం.

### 1. విచిత్రమైన వార్త

అనుకోని విపత్కర సంఘటనలో ఊహించని విధంగా వందల మంది ప్రమాదానికి గురయినా.... ఒక పసిబాబు చిన్న గాయం కూడా కాకుండా ఉండటం లేదా పండు ముసలి అయిన వ్యక్తులు వయసులో ఉన్న వ్యక్తులను పెళ్లాడటం, పైగా ఆ పెళ్లికి విస్తృత ప్రచారం కల్పించడం ఉందనుకోండి, ఇలాంటి వార్తలు పాఠకులను చదివిస్తాయి. వీక్షకులను కదిలిస్తాయి. ఇవే "విచిత్ర వార్తలు" అంటే...

### 2. మనిషికి ఆనందకరమైన వార్త

సరికొత్తగా ఓ కంపెనీ వాళ్లు కారుచౌకగా మనిషి నిత్యజీవితంలో ఏదో ఒక ఉపయోగపడే వస్తువుని మార్కెటులో కొత్తగా విడుదల చేస్తున్నారనే

వార్త తనకు లాభసాటి కాబట్టి పాఠకుడు చాలా శ్రద్ధగా ఆ వార్త చదువుతాడు. అలాగే మనవాళ్ళు కొన్ని వార్తలు విషయంలో చాలా ఆశక్తి కనబరుస్తారు. ఎలా అంటే చుట్టుపక్కల వాళ్ల ఇంట్లో పెళ్లి, చావు, నల్లాలో నీళ్లు ఎప్పుడు వస్తాయి, రాని సమయం, అలాగే విద్యుత్తు బిల్లు చెల్లించే గడువు, దాని గడువు పెంచినవార్త ఇలాంటివి కూడా పాఠకులను బాగా చదివిస్తాయి.

## 3. లోకల్ వార్తలు

చాలావరకు పాఠకులు తనకు దగ్గర్లో జరిగిన సంఘటన / దుర్ఘటనల పట్ల మాత్రమే ఆకర్షణ కలిగి ఉంటారు. ఇక్కడ మరో విషయం దూరవార్తలు పాఠకులను చాలా వరకు కదిలించలేవు. లోకల్లో జరిగిన వార్తలపై ఉన్న ఆశక్తి ఎక్కడో దూరప్రాంతాలకు చెందిన వార్తలపై ఉండదు. ఒకవేళ ఉన్నా అలాంటి వార్తలు చదివేవారు/చూసేవారులేరు అని చెప్పలేము కానీ ఆ వార్తలు చూసేవారు ఉన్నారు. ఇలాంటి వార్తలు ప్రచురణ/ప్రసారం చేయడం కూడా కొన్నేళ్లుగా మీడియా సంస్థలకు ఓ ప్రత్యేకమైన గుర్తింపు ఉంటుంది.

## 4. నగదు విషయాలు

మార్కెట్‌లో ధరల పెరుగుదల, తగ్గుదల లాటరీల్లో గెలుపు- ఓటములు, పండుగలకు పలుకంపెనీలు కల్పించే ఆఫర్లు, వివిధ ప్రాంతాల్లో పెట్రోల్/ డీజిల్ ధరలు వంటి డబ్బు విషయాలు దాదాపు 95% పాఠకుడి మనసుని కదిలించడతో పాటు తప్పకుండా ఆ వార్తను చదివేలా చేస్తాయి.

## 5. నేరవార్తలు

ఈ వార్తలు విషయానికి వస్తే ప్రత్యేకంగా చెప్పుకోవాల్సింది ఏమీలేదు. ఈ రోజు వార్తలురాసే ప్రతీ పాత్రికేయుడు గతంలో కానీ...ఇప్పుడుగానీ నేర వార్తలు ప్రత్యేకంగా టైం కేటాయించి మనం కూడా చదివిన వాళ్ళమే కదా...! అన్ని రకాల నేరాలూ ముఖ్యంగా హత్యలకు చెందిన వార్తలు ప్రత్యేకంగా

పత్రికా పాఠకులను బాగా ఆకర్షిస్తాయి. చాలామంది వృద్ధులు, కొందరు నిరక్షరాస్యులు పల్లెటూళ్లలో ఇంటిఅరుగులు, గ్రామాల్లో రచ్చబండలపై కూర్చుని అక్షరపరిజ్ఞానం ఉన్నవారితో అచ్చంగా నేరవార్తలు మాత్రమే చదివించుకుంటారు. వాహన ప్రమాదాలు, ప్రకృతి వైపరీత్యాలు, తుఫానులు, భూకంపాలు వంటి వార్తలు విని తెలుసుకుని ఆ వార్తలు నలుగురికి చెప్పి ఆనందపడేవారు.

### 6. సెక్సు విషయాలు

ప్రతి మనిషి జీవితంలో సెక్స్ అనేదానికి చాలా ప్రాముఖ్యత ఉంది. కానీ ఈ సెక్స్ గురించి మాట్లాడటం, తెలుసుకోవడం అనేది ఒక పెద్ద నేరంగా మనం భావిస్తాం. సెక్సును బహిరంగంగా చర్చించడానికి ఇష్టపడని సమాజాల్లో కూడా సెక్సు విషయాలు చదివిస్తాయి. స్త్రీల పేజీల్లో ఫ్యాషన్లకు, ప్రేమ వివాహాలకు, విడాకులకు సంబంధించిన వార్తలు ఎంతో ముఖ్యమైనవిగా పాఠకుల అభిలాషను తీరుస్తున్నాయి.

### 7. ఘర్షణలు - దొమ్మీలు

కొట్లాటలు, సమ్మెలు, యుద్ధాలు, బందులు, విప్లవాలు....ఒకటేమిటి– వీరకృత్యాలు అవి మంచివయినా... చెడ్డవయినా... వార్త తెలిస్తేచాలు ఎంతమందిని ఆకర్షిస్తాయో...! పైకి ఎన్ని మాటలు చెప్పినా ప్రతి వ్యక్తి తన మనస్సులో ఎవరో మరొకర్ని ఆరాధిస్తుంటూనే ఉంటాడు. ఈ ఆరాధన భావం. బలహీనతే కావచ్చు. అయినా అది మానవసాధారణ బలహీనతేనని గుర్తించాలి. అందుకే వీరపూజలు, వీరకార్యకలాపాలు, వీరకృత్యాలు, చివరకు వీరప్రగల్భాలు కూడా పాఠకులను సమ్మోహితం చేస్తాయి.

## 8. మతం వార్తలు

మత సబంధమైన వార్తలు అంటే ఇది చాలా సున్నితమైన అంశం. ఈ సభ్యసమాజంలో వ్యక్తికి అత్యంత సన్నిహితమైన భావం మతం. మత వ్యతిరేకులు, నాస్తికులు కూడా మతసంస్థల ప్రవర్తనల్లో వచ్చే మార్పులను వేయికళ్లతో చూసి చదువుతారు. ఇలాంటి వార్తలురాసే విషయంలో జర్నలిస్టులు చాలా పరిజ్ఞానంతో రాయాలి. వారి ఆశక్తికి భంగం కలగకుండా... ఎవరిని బాధించకుండా పూర్తిస్థాయి ఆధారాలతో వార్త/వార్తా కథనం రాయాలి. ఇప్పటికే ఆ మతంవారు వీరిని, ఈ మతం వారిని వారు ఇలా దూషణలు, ఘర్షణల స్థాయికి మతపిచ్చి అన్ని మతాలకు పట్టింది. మరి ఈ విధమైన వార్తలు పాఠకులకు ఎంత ఆశక్తిని కలిగిస్తాయో.....ఆ వార్తలు బ్యాలెన్స్ చేసి రాయడం కూడా జర్నలిస్టులకు కత్తిమీదసాము లాంటిదే.

## 9. కామెడీ వార్తలు

మనిషి జీవితంలో హాస్యం కూడా ముఖ్యమైన ప్రధానాంశమే. నవ్వు నాలుగు విధాలా చేటు అంటారు. అలాగే నవ్వించడం అనేది ఏమంత తేలిక విషయం కాదు. నిత్యజీవితంలోని దుర్భరపరిస్థితులను తాత్కాలికంగానయినా మరిచిపోవడానికి 'హాస్యం' ఎంతో అవసరం. దాన్ని ఏ రూపంలో అందించినా పాఠకులను ఆకర్షిస్తుంది. ఇలాంటి కామెడీ కథనాలు, జోక్స్ కూడా ప్రచురణ/ప్రసారాలు ఉంటే మంచిది.

## 10. పలు దుర్ఘటనల వార్తలు

పలు రకాల దుర్ఘటనలు, ప్రమాదాల నుండి వార్తల్లో బతికి బయటపడ్డవారి మీద ప్రజల సానుభూతి ఉంటుంది. అత్యధికంగా అనుకోని ఘటనల్లో మృత్యుంజయులుగా ఉన్నవారి కథలు ప్రజాకర్షణకు పనికివస్తాయి. ఈ కథనాలను పాఠకులు కూడా బాగా చదువుతారు.

## 11. మానవతాదృష్టి

ఈ సమాజంలో చాలామంది పైకి కనిపించినంత మూర్ఖులు కాదు. ప్రతి మనిషికి ఒక మనసు ఉంటుంది. బాధితుల బాధను పంచుకునే మనుషులు ఉన్నారు. ఎలా అంటారా.. మనం సినిమాలకు వెళ్ళినప్పుడు మన పక్క సీట్లో కూర్చున్నవారు కొందరు తెరపై విషాద సీన్స్ వచ్చినప్పుడు దుఃఖం ఆపుకోలేక ఏడ్చేస్తారు. చర్య ఏదైనా గానీ ఈ ప్రభావాన్ని సమాజంలోని మన సన్నిహితులు, సమకాలికులు అనుభవిస్తున్న వృత్తాంతాలు మన మనస్సులను ఆకర్షిస్తాయి. దీనినే హ్యూమన్ యాంగిల్ అంటారు. ఈ విధానంతో రాసిన/వేసిన కథనాలు మంచి ఆదరణ సాధిస్తాయి.

## 12. అభాగ్యుల/అన్నార్తుల వార్తలు

సాధారణ/సగటువ్యక్తి ఎదుర్కొంటున్న సమస్యలను, పడుతున్న ఇబ్బందులను వర్ణించినప్పుడు, అమాయకుల కష్టగాథలు చెవినపడ్డప్పుడూ పాఠకుల హృదయం ద్రవిస్తుంది. అలాగే అట్టడుగు జనాన్ని బాధిస్తున్న వివరాలు పాఠకులను చదివిస్తాయి.

## 13. వింతలు-విశేషాల వార్తలు

ఈ విశాల విశ్వంలో ఉన్న ప్రకృతిలో, మానవ సమాజంలో జరిగిన నేరాలపై అందులో మిగిలిన రహస్యాలను తెలుసుకోవాలనే తపన అందరికీ ఉంటుంది. ఏవిధంగా చుక్కలు రాలిపడతాయి. సూర్య-చంద్ర గ్రహణాలు, సైన్టిఫిక్ చర్యలు వాటి క్లారిటీ లాంటి ఆకర్షక విషయాలు ప్రజలకు చదివేందుకు ఆశక్తి కలిగిస్తాయి.

## 14. ఆరోగ్య వార్తలు

ప్రతివ్యక్తి ఎప్పుడో ఒకప్పుడు ఏదో ఒక అనారోగ్యానికి గురికావచ్చు. అటువంటివారు తన అనుభవాన్ని పురస్కరించుకొని వైద్యం చెప్తాడు.

అంటురోగాల వ్యాప్తి, చిట్కా వైద్యం లాంటి వార్తలు కూడా జనాకర్షకాలుగా మారాయి.

## 15. శాస్త్ర విజ్ఞాన వార్తలు

శాస్త్ర పరిశోధనల మీద ముఖ్యంగా చదువుకునే విద్యార్థులకు విద్యావంతులకు ఎక్కువ అభిరుచి వుంటుంది. ఈ వార్తలు వారిని ఆకర్షిస్తాయి.

## 16. వినోదవిషయాల వార్తలు

ప్రధాన నగరాలకు సర్కస్ ఎప్పుడు వస్తుంది. ఏ సినిమా, ఏ నాటకం ఎక్కడ ప్రదర్శిస్తున్నారు వంటివి సామాన్య మానవుడికి చాలా అవసరమైన విషయాలు.

## 17. మహాపురుషులు

రాజకీయ నాయకుల, బాబాల, పలువురు మత ప్రవర్తకుల, పెద్ద శాస్త్రవేత్తల, క్రీడాకారుల జీవిత విశేషాలు, సినీతారల తళుకుబెళుకులు వగైరా జనాకర్షక విషయాలే చాలా చాలా ప్రత్యేకమైనవి.

## 18. వాతావరణ వార్తలు

పలు ప్రాంతాలలో తుఫానుల రాకడను గురించిన హెచ్చరికల వంటి వార్తలు లక్షలమందికి చాలా అవసరమైనవిగా మనం గుర్తించాలి.

## 19. ఆహార సంబంధిత వార్తలు

పలురకరకాల ఆహార పదార్థాలకు సంబంధించిన వార్తలు ధనవంతులను ఆకర్షిస్తే, రేషన్ వివరాల వంటివి, పంటల పరిస్థితి వంటివి సామాన్యులకు ముఖ్యమైన విషయాలు.

## 20. సంఘ వార్తలు

పలు సమాజాల, సంఘాల ఎన్నికలు, ప్రదర్శనలు వగైరా అనుదినం ఈ అంశాల వార్తలు జర్నలిస్టులకు  దొరక్కపోవచ్చు. వీటిలో చాలా రకాలకు సంబంధించిన వార్తలు రావచ్చు. అలా సమకూడిన విషయాల్లో తనకు నచ్చిన, తాను మెచ్చిన వార్తకన్నా ఎక్కువమందికి నచ్చుతుందనీ, అవసరమని భావించిన వార్తకు ప్రాముఖ్యమివ్వటం పాత్రికేయుడి ప్రథమ కర్తవ్యం. అతడూ మానవ మాత్రుడే కాబట్టి అతనికి కొన్ని విషయాలు బాగా నచ్చవచ్చు. అయితే వృత్తి ధర్మానికి పట్టంకట్టి బహుజనాభిమానం పొందగల వార్తలనే ఎంపిక చేసి, వాటిలో కూడా దేనికెంత ప్రాముఖ్యమివ్వాలో నిర్ణయించుకోవటంలోనే పాత్రికేయుడి శక్తిసామర్థ్యాలు బయటపడ్తాయి. స్వబుద్ధికన్నా పరబుద్ధి ప్రధానమని గ్రహించాలి. మనకు నచ్చని వార్త అయినా, పదిమందికి నచ్చుతుందనిపిస్తే దాన్నే ప్రచురించాలి. ప్రధానంగా మనకున్నా ముందున్న అనుభవజ్ఞులు పదిరకాల వార్తల్లో దేనికి ఎందుకు ప్రాధాన్యమిచ్చారో నిష్పక్షపాతంగా పరిశీలించగలిగితే అది మన ప్రత్యక్షాలను మరింత మెరుగులు పెడ్తుంది.

ఇలా మన సీనియర్ జర్నలిస్టులు ఏ వార్తకు ఎంతటి ప్రాధాన్యత ఇస్తారో... ఏ వార్త సేకరణకు తొందరపడి కవర్ చేస్తారో దానినే న్యూస్ నోస్‌గా చెప్పబడుతుంది.

# 17. వార్త - వార్తా కథనం... ఎలా రాయాలి, పూర్తి వివరాలు

**జ**ర్నలిజంలో కొనసాగుతున్న జర్నలిస్టులకు ఉపయోగకరమైన ఫార్ములా ఒకటి ఉంది. ఈ సూత్రం పాటిస్తూ జర్నలిజంలో వార్త/వార్తా కథనాలు రాసేవారు, అందులోను జర్నలిజంలో మంచి స్క్రిప్ట్ రైటర్స్‌గా ఎదగాలి అనుకునేవారికి ఈ ఫార్ములా తప్పనిసరిగా ఉపయోగపడుతుంది. రాను, రాను అలవాటుగా మారితే ప్రతీ దానికి ఈ సూత్రం ప్రకారం వార్తా కథనం రాయాలి అని ఏమీలేదు. కానీ క్రింది ఇవ్వబడిన 5డబ్ల్యూలు- 1హెచ్ అనే ప్రశ్నలకు సమాధానాలు రాబట్టుకుని ఏ అంశాన్ని ఎక్కడ చేర్చి రాయాలో అలా రాస్తే.... ఒక మంచి వార్త/వార్తా కథనం జర్నలిస్టులు రాయవచ్చు.

ఈ రోజున జర్నలిజంలో ఉన్న వారు వార్తా/వార్తా కథనాలు రాసే విషయంలో ఏ విధమైన ప్రమాణాలు పాటించడం లేదు. రెండుముక్కలు రాయడం తెలియదు గానీ... జర్నలిజంలో వారికి ఇచ్చిన హెూదాలు మామూలుగా ఉండవు. ఇకపోతే జర్నలిజంపై ఆశక్తి ఉండి వార్తలు/వార్తా కథనాలు ఎలా రాయాలి అనే వారికోసం ఒక చిన్న ఫార్ములా దాని వివరణ ఇస్తున్నాను. 5Ws-1H ఫార్ములా ప్రకారం వార్త/వార్తా కథనం రాసే జర్నలిస్ట్ ఒక మంచి వార్త... మంచి వార్తా కథనం వ్రాయటానికి బాగా ఉపయోగపడుతుంది.

(WHO–ఎవరు) (WHAT–ఏమిటి), (WHERE–ఎక్కడ,) (WHEN–ఎప్పుడు) (WHY–ఎందుకు) అనేవి వార్తా కథనాలకు జర్నలిస్ట్ సమాధానం ఇవ్వవలసిన/రాబట్టుకోవాల్సిన ముఖ్యమైన ప్రశ్నలు. ఇక జర్నలిజం యొక్క 5Wsని పరిశీలిస్తే.... మీరు మీ మొదటి వార్తాపత్రిక కథనాన్ని లేదా

మీ ప్రాంతంలోని వార్తా కథనాల గురించి బ్లాగ్‌ల్లో వ్రాస్తున్నా, పాఠకులు ఏమి తెలుసుకోవాలనుకుంటున్నారో చెప్పే వాస్తవ సమాధానాలను ఎలా అందించాలో మీరు తెలుసుకోవడం చాలా ముఖ్యం. జర్నలిజం యొక్క ఐదు డబ్ల్యులు: ఎవరు, ఏమిటి, ఎక్కడ, ఎప్పుడు మరియు ఎందుకు అనేవి మీ కథనాన్ని ఒకదానికొకటి ఒక వాస్తవాన్ని కలిపి ఉంచే ప్రక్రియను ప్రారంభించే కీలకమైన రిపోర్టర్ ప్రశ్నలు. ఇవి ప్రాథమిక ప్రశ్నలుగా కనిపిస్తున్నప్పటికీ, మీ లీడ్ పేరాలోని మొదటి వాక్యంలో సమాధానాలు పని చేయడానికి ఇది రెండవ పేరాలోకి వెళ్ళడానికి కొంత సమయం పట్టవచ్చు

అందుకు జర్నలిస్ట్‌కి సింపుల్ లాజిక్ ఫార్ములా.

5 Ws మరియు 1H ప్రశ్న

(1) WHO–ఎవరు పాల్గొన్నారు?

(2) WHAT–ఏమైంది?

(3) WHEN–ఎప్పుడు జరిగింది?

(4) WHERE–ఎక్కడ జరిగింది?

(5) WHY–ఎందుకు జరిగింది?

(6) HOW–ఎలా జరిగింది?

వార్త/వార్తా కథనంలో జర్నలిస్ట్‌లు ఈ 5డబ్ల్యులు.. 1హెచ్‌ని అనుసరిస్తూ ఏ అంశాన్ని ఎక్కడ పొందుపరచాలో అక్కడ పొందుపరుస్తూ రాస్తే ఆయా వార్త/వార్తా కధనం పాఠకులు చదివేందుకు బాగా ఆశక్తిగా ఉంటారు.

# 18. జర్నలిస్టుల రచనాశైలి మెళుకువలు, కులనామాలు రాసేటప్పుడు జాగ్రత్తలు...!!

**కు**లం అనేది ఎక్కడైనా చాలా సున్నితమైన అంశం అని అందరికి తెలిసిన విషయమే. ఈ కులనామాలు అనేవి సమాజంలో చాలా ఆలజడిని సృష్టిస్తాయి. పొరపాటున లేదు సరదాకు, యాస-ప్రాస కోసం ఏముందిలే...! అని మన జర్నలిస్టులు కులనామాలు రాయడం, పలకడం చేస్తే అది ప్రజల్లోకి వెళ్ళాక ఎదురయ్యే ఇబ్బందులు చాలామేరకు మనల్ని అయ్యో....సరిగా చూసుకోలేకపోయామే అనే భావన తప్పకుండా వస్తుంది. అందుకే కులనామాలు, వీటోతో కలగలిపి పలికే సామెతలు రాయడంలో జర్నలిస్టులు పూర్తి అవగాహనతో ఉండాలి. ఆ....ఏముందిలే అనుకుంటే చాలా పొరపాటు. కులాల ప్రస్తావన వచ్చినప్పుడు జర్నలిస్టులు తప్పకుండా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి.

(1) వార్తల్లో కులాల పేర్లను ప్రస్తావించకపోవడం అనేది జర్నలిస్ట్ యొక్క అత్యుత్తమ లక్షణాలలో ఒకటి. ఒక వేళ రెండు కులాల మధ్య ఘర్షణలు జరిగినప్పుడు ఆ విషయం పేర్కొనదలిస్తే (రెండు వర్గాల మధ్య ఘర్షణ అని రాయాలి) ఇక మంత్రిమండలిని విస్తరించినప్పుడు, పదవుల పంపకం జరిగినప్పుడు ఎవరెవరు ఏయే కులాలవారో రాయడం ఇప్పుడు పరిపాటి అయింది. అలా రాయనవసరం లేదు. ఒకవేళ బలహీనవర్గాల గురించి రాయ వలసివస్తే బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీలు అని రాస్తే సరిపోతుంది.

(2). కులాల పేర్లతో ఉండే సామెతలను, జాతీయాలను ఎట్టి పరిస్థితుల్లోనూ జర్నలిస్టులు ఉపయోగించకూడదు.

ఉదా: రెడ్డిచ్చె మొదలాడు.
సగం సాలినేత... సగం మాలనేత.
చెప్పేవి శ్రీరంగనీతులు. దూరేవి దొమ్మరి గుడిసెలు.
పాడిందే పాటరా.... పాచిపళ్ల దాసరీ!
భట్రాజు పొగడ్తలు. ?గుడిపూడి జంగాలు.
మాలకూడు,కోమటి సాక్ష్యం.

(3) నేరగాళ్లను, నిందితులను గురించి రాసేటప్పుడు వాళ్ల కులాన్ని పేర్కొననవసరం లేదు. అలా రాస్తే ఆ కులస్థులు నొచ్చుకునే అవకాశం ఉంది.

(4) ఒక వ్యక్తి గురించి విమర్శనాత్మకంగా రాస్తున్నప్పుడు అతని కులం పేరును ఎట్టి పరిస్థితుల్లోనూ రాయకూడదు ('కులం పేరుతో ముతక సామెతలను వాడకూడదు.

ఉదాహరణకు :

కమ్మ అండగాదు... తుమ్మ నీడగాదు.

(5) ఒక వ్యక్తి లేదా కొంతమంది వ్యక్తుల మనస్తత్వాన్ని వర్ణించేటప్పుడు కులం పేరును ప్రస్తావించడం హీనమైన పద్ధతి.

ఉదాహరణ

కరణాన్ని, కంసాలిని కాటికిపోయినా నమ్మరాదు.

(6) కొన్ని కులాలకు రెండు మూడు పేర్లుంటాయి. వీటిలో కొన్ని పేర్లు నిషిద్ధం. వాటిని ఎలాంటి పరిస్థితుల్లోనూ వాడకూడదు.

ఉదాహరణకు :

'మంగలి' అని రాయకూడదు. కులం పేరును తప్పని సరిగా రాయవలసి వచ్చినప్పుడు "నాయీ బ్రాహ్మణుల"ని జర్నలిస్టులు రాయాలి.

ఇలా చాకలి పనిచేసే వారిని రజకులు అని, చేనేత వృత్తి చేసేవారిని వస్త్ర కారులని, వడ్రంగం చేసే వారిని కమ్మరం, బంగారం, వెండిపని వారిని స్వర్ణకారులు, చేపలు పట్టే వారిని మత్స్యకారులు, చిల్లర వ్యాపారం వారిని ఆర్య వైశ్యులు, చెప్పులు కుట్టే వారిని చర్మకారులు అని ఇలా భారతదేశంలో ఉన్న ఆరువేల కులాల్లో గుర్తించబడిన కులాలకు కుల వృత్తులు ఉండగా ఈ సమాజంలో ఏ కులాన్ని తక్కువగా చూడాల్సిన అవసరం ఎవరికి లేదని ఆయా కులాలను వాడుకలో ఉన్న కులనామాలు కాకుండా ఆయా కులాలను గౌరవప్రదమైన పేర్లతో జర్నలిస్టులు రాయాలి అనేది మనం గ్రహించాలి.

**నోట్ :** ఇక్కడ రాయబడిన అంశాలు అన్నీ జర్నలిస్టుల రచనాశైలిలో లోపాలు లేకుండా అవగాహన కోసం రాయడం జరిగినదిగా గ్రహించాలి. అయితే ఈ అంశాలు అన్నీ కూడా బూదరాజు రాధాకృష్ణ రచన చేసిన "మంచి జర్నలిస్టు కావాలంటే..." అనే పుస్తకం నుండి జర్నలిస్టుల ఉపయోగార్థం ఇక్కడ అందించడం జరిగింది.

# 19. మీడియా చానల్స్ ఫ్లాట్ ఫామ్స్ వాటి వివరాలు

ప్రస్తుతం ఉన్న మీడియా ఒకప్పటిలా లేదు. టెక్నాలజీని బాగా అంది పుచ్చుకుని చాలా వేగంగా, సరికొత్త ఫ్లాట్‌ఫామ్స్‌లో నేటి మీడియా పనిచేస్తుంది. ఇక్కడ క్రాస్ మీడియా అనేది ఒకటి మీడియా విస్తృతంగా పనిచేయడానికి బాగా జర్నలిస్టులకు ఉపయోగకరంగా ఉంది.

మరిముఖ్యంగా సోషల్ మీడియా వచ్చాక మీడియా మరింత విస్తృతంగా మారింది. అందులో ప్రస్తుత మీడియా అనేది పలురకాలుగా ప్రజల్లో ప్రాచుర్యం పొందుతుంది. చాలావరకు ఒకే ప్లాట్ ఫామ్ పై పని చేస్తున్నటువంటి మీడియా ఈ రోజున ఈజీగా మరికొన్ని ప్లాట్ ఫామ్ల పైకి విస్తరించబడింది.

ఇక మనకు తెలిసిన మెయిన్ స్ట్రీమ్ మీడియాకి బదులు మొత్తం మీడియా మరికొన్ని ప్లాట్ ఫామ్స్‌పై కూడా పనిచేస్తుంది. ఒక రకంగా ఎవరైనా ఒక జర్నలిస్ట్ చెప్పేది, రాసేది ఒకటే కంటెంట్ అయినప్పటికీ ఇదే కంటెంట్‌ని నాలుగైదు రకాల మీడియా ప్లాట్ ఫామ్స్ ద్వారా ప్రజల్లోకి వెళుతుంది. అయితే ఈ విధమైనటువంటి మీడియాలో ఏదైనా కంటెంట్ ప్రచురణ/ప్రసారానికి అసలు ఎన్ని అవకాశాలు ఉన్నాయి అనేది, వాటివివరాలు గురించి తెలుసుకుందాం.

5 రకాల మీడియా ఫ్లాట్ ఫామ్స్.

(1) శాటిలైట్ చానల్.

(2) వెబ్ చానల్.

(3) ఆండ్రాయిడ్ చానల్.

(4) సోషల్ మీడియా చానల్.

(5) కేబుల్ టీవీ చానెల్.

**(1) శాటిలైట్ చానల్ ప్రసారాలు-వివరణ**

ప్రసార కేంద్రం నుంచి శాటిలైట్‌కు చేరి అక్కడ నుంచి మాస్టర్ కేబుల్ ఆపరేటర్ (MSO) సేకరించి వారికి అందుబాటులో ఉన్న కేబుల్ ఆపరేటర్ల ద్వారా వారి వినియోగదారులకు అందించడం జరుగుతుంది. వీటిని శాటిలైట్ ప్రసారాలు అంటారు.

**(2) వెబ్ చానల్ వివరణ**

ప్రసార కేంద్రం నుంచి ఇంటర్నెట్ సదుపాయంతో వెబ్‌సైట్‌లోకి స్ట్రీమింగ్ ద్వారా వెబ్సైట్ వినియోగదారులకు అందించడం జరుగుతుంది. దీనిని వెబ్ ఛానల్‌గా చెబుతారు.

**(3) ఆండ్రాయిడ్ చానల్ వివరణ**

ప్రసార కేంద్రం నుంచి ఇంటర్నెట్ సదుపాయంతో స్ట్రీమింగ్ విధానంతో ఆండ్రాయిడ్ యాప్ ద్వారా ప్రత్యేకయాప్‌లు ఓటిటియాప్‌లు ద్వారా వినియోగదారులకు అందించటం జరుగుతుంది. దీనిని ఆండ్రాయిడ్ ఛానల్‌గా చెబుతారు. ప్రచురణ/ప్రసారానికి రెండింటికి అవకాశం ఉంటుంది.

**(4) సోషల్ మీడియా చానల్**

ప్రసార కేంద్రం నుంచి ఇంటర్నెట్ సదుపాయంతో సోషల్ నెట్వర్క్‌లో స్ట్రీమింగ్ చేసి తద్వారా ఫేస్బుక్, యూట్యూబుల ద్వారా మీడియా మాధ్యమాలలో వినియోగదారులకు అందించటం జరుగుతుంది. దీనిని సోషల్ మీడియా అని అంటారు.

**(5) కేబుల్ టీవీ చానెల్**

సొంతంగా కేబుల్ టీవీ కేంద్రంలో ప్రసార కేంద్రం ఏర్పాటు చేసుకుని స్థానికంగా ఉన్న కేబుల్ టీవీలో ఇంజెక్ట్ చేసి మిగిలిన చానల్స్‌తో కేవలం తమ వినియోగదారులకు మాత్రమే చూపించడం జరుగుతుంది.

ఈ రకమైన మీడియా ఫ్లాట్‌ఫామ్స్ మీద ప్రజలకు ప్రభుత్వ అధికారులకు సరియైన అవగాహనలేక, రకరకాల అపోహాలు పడుతుంటారు. ఏది కరెక్ట్.. ఏది కరెక్ట్ కాదు.. ఎవరూ చెప్పలేరు. ఇవన్నీ వినియోగదారులకు అందించే సేవలే కదా...! అయినా మీడియా అంటే కేవలం, మెయిన్ స్ట్రీమ్ (శాటిలైట్) ఛానల్స్‌ని మీడియాగా భావిస్తున్నారు. మీడియా ఏ ఫ్లాట్ ఫామ్‌పై తాను అందించాలి అనుకున్న సమాచారాన్ని అనుకూలంగా అందించేలా జర్నలిస్టుకు పూర్తిగా అందుబాటులో ఉంది.

మరో విషయానికి వస్తే స్థానికంగా ఉన్న కేబుల్ టీవీ ద్వారా ఇచ్చే ప్రసారాలు, కొంతవరకు కొన్ని ప్రాంతాల వరకు మాత్రమే వినియోగదారులకు అందించగలరు. శాటిలైట్ ద్వారా మరియు ఇంటర్నెట్ ద్వారా అందించే ఛానెల్స్ ప్రపంచంలో ఎక్కడైనా ఎవరికైనా చూపించడం జరుగుతుంది. అలాగే సోషల్ మీడియా ద్వారా అందించే ప్రసారాలు/ప్రచురణ కూడా ప్రపంచంలో అందరూ చూడవచ్చు. తెలుసుకున్నారు కదా! ఇంతలా మీడియా విస్తరించింది. పిచ్చి భ్రమలతో ఒకరిని ఒకరు కామెంట్ చేసుకుంటూ నేను ఓ పెద్ద జర్నలిస్ట్, ఎడిటర్ అని ఫోజులు కొట్టే పరిస్థితులు వాస్తవ పరిస్థితులకు విరుద్ధం.

# 20. పత్రికా స్వేచ్ఛ అంటే ఏమిటి..? పూర్తి వివరాలు

**ప**త్రికా స్వేచ్ఛ అంటే... ప్రభుత్వపరంగా పత్రికలకు లభించే స్వేచ్ఛన్న మాట. స్వేచ్ఛంటే తమ ఇష్టానుసారంగా వ్యవహరించడం కాదు. పత్రికా స్వేచ్ఛ అని చెప్పుకునే దానికి కూడా కొన్ని పరిమితులుంటాయి. అది ఏ మేరకు అంటే సమాజంలో ఇతరులకు ఇబ్బందులు కలుగనంత వరకు అనేది గ్రహించాలి. ముందుగా స్వేచ్ఛ గురించి పరిశీలించినట్లయితే ప్రజాస్వామ్యంలో ప్రజాభిప్రాయానికి ఎంతటి విలువ ఉంటుందో, ఆ అభిప్రాయాల వ్యాప్తికి, ప్రచారానికి తగ్గ అవకాశం కూడా వుండాలి. మనకు ఆ అవకాశం కల్పించేది మీడియా ఇందులో ప్రధానమైనవి పత్రికలుగా చెప్పుకోవాలి. ఎందుకంటే ప్రజాస్వామ్యంలో ప్రజాభిప్రాయం రూపొందాలంటే పౌర సమస్యల గురించి స్వేచ్ఛగా చర్చ జరగాలి. ఆ చర్చలు వాటి సారాంశాలు ప్రజాక్షేత్రంలోకి చేరాలన్నా, వాటి పట్ల ప్రజల స్పందన తెలుసుకోవాలన్నా అలాగే పరస్పరాభిప్రాయాల ప్రకటనకు మీడియా సేవలు ప్రజలకు ఎంతగానో అవసరమవుతాయి. అంటే ఇక్కడ ప్రజాభిప్రాయ ప్రకటనకుగానీ, పరస్పర చర్చలు జరగడం, సారాంశం ఒక పూర్తిస్థాయి అవగాహనకు రాడానికి గాని మీడియా ఎంతగానో ఉపయోగపడుతుందన్న విషయం అర్థమవుతుంది.

ఈ పద్ధతిలో చూస్తే ప్రజాస్వామ్య మనుగడకు మీడియారంగం అవసరం అనేది కాదనలేనిది. అందుకే ఓ మహనీయుడు పత్రికలు లేని ప్రజాస్వామ్య దేశం మనుగడను ఊహించలేను అన్నాడు. అలాగే మన రాజ్యాంగ నిపుణులు భారత రాజ్యాంగంలో పత్రికారంగానికి కావలసిన స్వేచ్ఛా, స్వాతంత్ర్యాల గురించి ఎక్కడా ప్రస్తావించినట్లు కనిపించదు. అయితే భారత రాజ్యాంగం అమలులోకి (1950 జనవరి 26) వచ్చిన తరువాత సుప్రీంకోర్టులో పత్రికా రంగానికి సంబంధించి ఒక కేసు నమోదయింది. "క్రాస్ రోడ్స్" అనే వారపత్రికది ఆనాటి కేసు. దానికి ఎడిటర్‌గా అప్పట్లో సుప్రసిద్ధ జర్నలిస్ట్

రమేష్ థాపర్ కేసుకు సంబంధించి తీర్పు చెబుతూ ఆనాటి సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ పతంజలి శాస్త్రి ఇలా అన్నారని తెలియవస్తుంది. భారత రాజ్యాంగం దేశ పౌరులకిచ్చిన హక్కులలో 19 (110)లోనే పేర్కొన్న వాక్ స్వాతంత్ర్యం భావ ప్రకటనా స్వాతంత్ర్యాన్ని మీడియారంగం ఉపయోగించుకోవచ్చని పేర్కొన్నారు. అంటే పౌరులకు రాజ్యాంగం ప్రసాదించిన భావ ప్రకటనా స్వేచ్ఛలోనే పత్రికా స్వేచ్ఛ కూడా ఇమిడి ఉన్నట్లుగా గమనించాలి. ఈ సమాచారం ఆధారంగా పత్రికారంగం ఈ హక్కుని ఉపయోగించుకొంటూ వస్తుంది తప్ప పత్రికా స్వేచ్ఛకు ప్రత్యేకమైన హక్కులేమీ లేవు.

ఇక ప్రజాస్వామ్యంలో ప్రజలు సరైన వ్యక్తిని ఎన్నుకోవాలన్నా, ఈ ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రభుత్వం నుండి అవసరమైన సేవల్ని సరైన పద్ధతిలో పొందాలన్నా పత్రికారంగ అవసరం ఎంతగానో ఉంటుంది. ఈ తరహా ఆశయసాధన దిశలో పయనించాలంటే పత్రికలకు తగిన స్వేచ్ఛ కూడా అవసరమే, అంతే కాకుండా ప్రజాస్వామ్యంలో కొందరు ప్రభుత్వాధికారుల అధికార దుర్వినియోగానికి పాల్పడటంని, అవినీతిని, ప్రజా ప్రతినిధుల అవినీతిని బయట పెట్టాల్సిన బాధ్యత మీడియాకు ఉంది. అలాగే రాజకీయ జీవితంలో కుళ్ళు, కల్మశాన్ని కడగాలన్నా, రాజకీయ, సామాజిక అంశాలలో అవినీతికి శృంఖలాలు వెయ్యాలన్నా, సత్యాన్ని వెలికితీసి సమాజానికి మేలు చేయాలన్నా మీడియాకు తగిన స్వాతంత్ర్యం వుండాలి. ఈ విధానాన్ని పత్రికాస్వేచ్ఛగా చెప్పడానికి కొన్ని ప్రత్యేకమైన పరిమితులు ఉంటాయి. ఈ పరిమితులు గురించి పరిశీలిస్తే దేశంలో అసాధారణ పరిస్థితులు తలెత్తిన వేళల్లో ఆర్టికల్ 352 కింద రాష్ట్రపతి ఎమర్జెన్సీ విధించవచ్చు. ఆ సమయంలో చాలా వరకు 19వ అధికరణ రద్దవుతుంది. ఆ సమయంలో పత్రికాస్వేచ్ఛకు కూడా అంతరాయం కలిగినట్లే. ఇక 1975-77 ఎమర్జెన్సీ కాలంలో అదే జరిగింది. అయితే అదృష్టవశాత్తు 2114వ రాజ్యాంగ సవరణ పత్రికా రచయిత అరెస్టుని 21(బి) అధికరణ ప్రకారం కోర్టుకెళ్ళే అవకాశం కల్పించింది.

స్వేచ్ఛ పరిమితి గురించి వివరాల్లోకెళితే ఏదయినా సరే స్వేచ్ఛ అవసరమే కాని అది సమాజ శ్రేయస్సును కాంక్షించేదిగా వుంటే మంచిదే కానీ, ఇతరుల స్వేచ్ఛకు భంగం కలిగించేదిగా ఉండరాదు. ఈ అంశం గురించే దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ఇలా అన్నారు. "స్వేచ్ఛ వెంబడే ఎప్పుడూ బాధ్యతా వుంటుంది. స్వేచ్ఛ అన్నది ఎల్లప్పుడూ బాధ్యతని కూడా మనపై విధిస్తుంటుంది. ఆ స్వేచ్ఛ అన్నది ఒక దేశం స్వేచ్ఛ కావచ్చు. వ్యక్తి స్వేచ్ఛ కావచ్చు. సమాజం స్వేచ్ఛ కావచ్చు లేదా పత్రికల స్వేచ్ఛ కావచ్చు. గతంలో పత్రికా స్వేచ్ఛ గురించి ఒక పాశ్చాత్య న్యాయమూర్తి కూడా ఇలా అన్నారు. "పత్రికా స్వేచ్ఛ చాలా పవిత్రమయిందనీ, విలువైందనీ అందరూ నొక్కి చెబుతున్నారు. అది నిజమే కానీ స్వేచ్ఛ వుంది కదా అని ఇతరుల ప్రతిష్ఠను దెబ్బతీయడానికి, చట్ట వ్యతిరేక చర్యలు చేయడానికి, న్యాయపాలనను ఆపడానికీ, అసత్యాలను ప్రచారం చేయడానికి ఆ స్వేచ్ఛని వినియోగించ రాదన్నారు".

ఈ అంశాన్ని దృష్టిలో పెట్టుకొనే కాబోలు మన ప్రభుత్వం పత్రికా స్వేచ్ఛ కొన్ని చట్టాలకు లోబడి వుంటుందని చెప్పి ప్రత్యేకించి కొన్ని చట్టాల్ని చేసింది. అవి ప్రెస్ అండ్ రిజిస్ట్రేషన్ ఆఫ్ బుక్ యాక్ట్ 1867. 1955 నాటి వర్కింగ్ జర్నలిస్ట్ చట్టం, 1957 నాటి కాపీరైట్ చట్టం, 1958 వర్కింగ్ జర్నలిస్టుల వేతన నిర్ణాయక చట్టం, 1971 కోర్టు అధికార చట్టం, 1977 నాటి పార్లమెంటరీ ప్రొసిడింగ్స్ చట్టం, 1923 నాటి అధికార రహస్యాల చట్టం, 1978 నాటి ప్రెస్ కౌన్సిల్ చట్టం మొదలైన కొన్ని ప్రత్యేక చట్టాల్ని తయారు చేసింది. ఇవి పత్రికా స్వేచ్ఛ నియంత్రిస్తూనే పత్రికా రంగానికీ, అందులో పనిచేసే పాత్రికేయులకీ ఉద్యోగపరమైన బెనిఫిట్స్ కూడా పొందేలా వున్నాయి.

నోట్ : ఈ కథనం డాక్టర్ గజ్జా యోహానుబాబు రచనకు సంబంధించిన "పత్రికా రచన పరిచయ విశేషాలు" పుస్తకం నుండి గ్రహించబడినది.

# 21. ఇదేనా జర్నలిజం వీళ్ళేనా జర్నలిస్టులు...!?

జర్నలిజం అనేది పలురకాలుగా విస్తరిస్తోంది. ఈ పవిత్రమైన జర్నలిజంలోకి వస్తున్నవారు ఎంతోమంది ఉన్నారు. ఎవరిని అడిగినా జర్నలిస్టే...! ఒకప్పుడు జాతీయస్థాయిలో జరిగిన ఓ సర్వేలో వృత్తులన్నింటిలోకి చెత్త జాబ్ జర్నలిస్ట్ అనేది 20ఏళ్ళ క్రితమే చెప్పడం జరిగింది. ఇది సరే ఏదో విధంగా జర్నలిస్టులు తమ మనుగడ సాగిస్తూనే ఉన్నారు. జర్నలిజంలో చేరాలని, జర్నలిస్టులు అవ్వాలని, పలు ఛానల్స్ లోగోలు పట్టుకోవాలని, మీడియా గుర్తింపు కార్డుల కోసం, మీడియా అక్రిడేషన్స్ కోసం విశ్వప్రయత్నాలు చేసి మీడియాలో హోదాలు చెప్పుకోవడమే గానీ అయ్యయ్యో... మీడియా విలువలు దిగజారిపోతున్నాయే అని ఆలోచించేవారు అసలు లేరని చెప్పాలి.

నోరు అదుపులో పెట్టుకోకుండా ఎదుటివారిని ఇష్టానుసారంగా అడ్డదిడ్డంగా మాట్లాడే వ్యక్తులకు, రాజకీయనాయకుల నోటివద్ద నా లోగో, నా లోగో అని పోటీపడే జర్నలిస్టులు అవతలివారు ఏం మాట్లాడుతున్నారో.... కూడా గ్రహించకుండా అలాంటి వారికి టివి ఛానల్స్‌ని వేదికలుగా మారుస్తున్నారు. దీని పర్యవస్థానం ఏమిటి..? ఇది ఎంతవరకు కరెక్టు...!!అనేది చానల్స్ యాజమాన్యాలు పరిగణనలోకి తీసుకోవాలి.

జర్నలిజం అనేది సమాజసేవలో ఒక భాగం అనేది వాస్తవం. ఇది ఉద్యోగం కాదు అనేది కూడా వాస్తవమే...! అటువంటిది మన మీడియా సంస్థలు ఏ మేరకు సమాజసేవ చేస్తున్నాయి...? పైగా మీడియా ప్రకటనలు పేరిట లక్షలు, లక్షలు జర్నలిస్టులకు టార్గెట్స్ పెట్టినప్పుడు ఈ విధానాన్ని ఏమంటారు.? చచ్చి, చెడి టార్గెట్స్ చేస్తున్న జర్నలిస్టులకు కనీస గౌరవవేతనాలు మీడియా సంస్థలు ఎందుకు ఇవ్వవు..? దీనిపై ఆలోచన చేయని జర్నలిస్ట్ సంఘాలు దేనికి....? వాటిని అడ్డుపెట్టుకుని సంఘనాయకుల వల్ల జర్నలిజంకి

ఉపయోగం ఏమిటి...? జర్నలిస్టుల హక్కుల సాధనకు కృషి చేయలేని సంఘ నాయకులు దేనికి....? మీడియా అంటే సంఘసేవ అని బోధించే సంస్థలు, లోగోలు, ప్రెస్ ఐడీ కార్డులు నుండి దోపిడీ చేయడమే సంఘసేవ. ఇప్పుడైతే మీడియా అనేది సామాజిక భాద్యత కాదు–ఉద్యోగం అసలే కాదు. సమాజాన్ని దోచుకోవడం–నాశనం చేయడమే మీడియా పాత్ర.

ఇక్కడ చూడండి మీడియా గుర్తింపు కార్డులు, మీడియా అక్రిడేషన్ కార్డ్స్, పలు మీడియా ఛానల్స్ లోగోలు వేలకు వేలు నగదు కుమ్మరించి కొనుగోలుచేసి మీడియా అని చెప్పుకునే వ్యక్తుల వల్ల ఈ సమాజానికి ఉపయోగం ఏమిటి...? అసలు మీడియా అక్రిడేషన్ కార్డు ఉంటేనే జర్నలిస్టులను నిజమైన జర్నలిస్టులుగా భావిస్తున్న పోలీసులు, పలువురు అధికారులు తెలుసుకోవాల్సిన అవసరం ఉన్న అంశం కూడా ఏమిటంటే..! మీడియా అక్రిడేషన్ కార్డ్స్ మార్కెట్‌లో 5వేలు, 10వేలు నుండి లక్ష రూపాయల లోపు అమ్మకాలు, కొనుగోళ్లు జరుగుతున్నాయి. ఈ శక్తుల నుండి జర్నలిజం కాపాడాలి.

మీడియా అక్రిడేషన్ కార్డ్స్ వల్ల మన ప్రభుత్వాలు అందిస్తున్న ఏ పథకాలు అయినా పూర్తిస్థాయిలో అమలు కాబడుతున్నాయా...? లేదు. సుమారుగా 200 సంవత్సరాల చరిత్ర కలిగిన తెలుగు జర్నలిజం మూలాలను కాపాడుతూ వచ్చిన ఎందరో సీనియర్ జర్నలిస్టుల ముందు ప్రస్తుతం కొందరు వాట్సాప్ జర్నలిస్టుల తీరు పిల్ల వచ్చి గుడ్డును వెక్కిరించిన విధంగా ఉంది...! దీనితో తలలు పండిన, సీనియర్ జర్నలిస్టులు ఎందరో ఈ రోజున జర్నలిజం కి ఏమీ కానివారు అయిపోయారు.

ఒకప్పుడు అన్ని రంగాలపై కనీస...కనీస...అవగాహన ఉన్నవారు మాత్రమే జర్నలిస్టులు. ప్రస్తుతం తెలుగుభాషలో తనపేరు తాను రాయలేని కొందరు జర్నలిజంలో పెద్ద పెద్ద హోదాల్లో ఉన్నారు. అక్షరం లిఖించే దిక్కు లేదు గానీ... ఒకటికి రెండు, రెండుకు మూడు ఇలా క్రాస్ మీడియా అధినేతలుగా మారిపోయారు కొందరు.

# 22. దేశంలో కొన్ని తీవ్రవాద సంస్థలు, వాటి వివరణ
## (జర్నలిస్టులకు అవగాహన కోసం)

మన దేశంలో 29 రాష్ట్రాలలో ఎక్కడైనా !కావచ్చు అక్కడ పరిస్థితులకు అనుగుణంగా ప్రస్తుతం ఉన్న తీవ్రవాద గ్రూపుల గురించి జర్నలిస్టులుగా మన అవగాహన కోసం ఇవి కూడా ఇక్కడ ఇవ్వడం జరిగింది.

భారతదేశంలో పనిచేస్తున్న కొన్ని ప్రముఖ ఉగ్రవాద సంస్థలు క్రింది విధంగా ఉన్నాయి. ఇండియాలో ఉగ్రవాద వ్యవహారాలను కొనసాగిస్తున్న కొన్ని తీవ్రవాద సంస్థలు గురించి చిన్న సమాచారం.

**(1) జైషే మహ్మాద్ అంటే..?**

ఇది జమ్మూ కాశ్మీర్‌లో చాలా యాక్టివ్‌గా ఉన్న పాకిస్తాన్ దేశానికి చెందిన ఉగ్రవాద సంస్థ. జమ్మూ కాశ్మీర్ రాష్ట్రాన్ని స్వాధీనం చేసుకోవడానికి, ఆక్రమిత కాశ్మీర్ లోయ ప్రాంతాన్ని సాధించే దిశగా ఒక లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్లడానికి అనేక ఉగ్రవాద కార్యకలాపాలను నిర్వహించింది.

**(2) లష్కరే తోయిబా అంటే ఏమిటి...?**

ఇది పాకిస్థాన్ కేంద్రంగా పనిచేస్తున్న ఇస్లామిక్ ఉగ్రవాద సంస్థ. ఆక్రమిత కాశ్మీర్ మరియు భారతదేశంలోని జమ్మూ & కాశ్మీర్‌లోని కొన్ని భాగాలు. దీనికి పాకిస్తాన్ మద్దతు ఇస్తుంది మరియు భారతదేశంలో అనేక ముఖ్యమైన ఉగ్రవాద చర్యలను నిర్వహించింది.

**(3) మావోయిస్టు అంటే ఏమిటి..?**

ఈ ఉగ్రవాద సంస్థ 2004లో వామపక్ష తిరుగుబాటుదారులు మరియు భారత ప్రభుత్వానికి మధ్య జరిగిన చర్చల తర్వాత నక్సలైట్ గ్రూపుల విలీనం ద్వారా స్థాపించబడింది.

కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మావోయిస్ట్) అనేది భారతదేశంలోని మార్క్సిస్ట్-లెనినిస్ట్-మావోయిస్ట్ నిషేధించబడిన కమ్యూనిస్ట్ రాజకీయపార్టీ మరియు తీవ్రవాదసంస్థ, ఇది దీర్ఘకాలిక ప్రజాయుద్ధం ద్వారా "సెమీ-వలస మరియు అర్ధ-భూస్వామ్య భారత రాజ్యాన్ని" పడగొట్టాలని లక్ష్యంగా పెట్టుకుంది.

**(4) ఉల్ఫాస్ అంటే ఏమిటి...?**

యునైటెడ్ లిబరేషన్ ఫ్రంట్ ఆఫ్ అస్సాం (ఉల్ఫా): ఈ ఉగ్రవాద సంస్థ భారతదేశంలోని అస్సాంలో వివిధ ఉగ్రవాద చర్యలకు పాల్పడుతుంది. ఈశాన్య భారత రాష్ట్ర మిలిటెంట్ సంస్థ అయిన అస్సాం సంఘర్షణలో సాయుధ పోరాటం ద్వారా స్థానిక అస్సామీ ప్రజల కోసం స్వతంత్ర సార్వభౌమ దేశమైన అస్సాంను స్థాపించాలని ఇది ప్రయత్నిస్తుంది. భారత ప్రభుత్వం 1990లో ఈ సంస్థను తీవ్రవాద సంస్థగా పేర్కొంటూ నిషేధించింది. అయితే యునైటెడ్ స్టేట్స్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్టేట్ దీనిని "ఇతర ఆందోళనల సమూహాలలో భాగంగా దీనిని ఒక తీవ్రవాద సంస్థగా పేర్కొంది.

**(5) ఎల్.టి.టి.ఈ, అంటే ఏమిటి...?**

శ్రీలంక ప్రభుత్వం అక్కడి తమిళులపై నిరంతర వివక్ష మరియు హింసాత్మకచర్యల కారణంగా వేలుపిళ్ళై ప్రభాకరన్ నాయకుడిగా అంచెలంచెలుగా ఎదిగి ఈ దళం ఒక ప్రత్యేక గుర్తింపు పొందింది. నిషేధిత దళంలో ఎల్.టి.టి.ఈ కూడా ఉంది. శ్రీలంక ద్వీపం యొక్క ఈశాన్య ప్రాంతంలో తమిళ్ ఈలం అనే స్వతంత్ర తమిళ రాజ్యాన్ని సృష్టించేందుకు LTTE పోరాడింది. 1991లో రాజీవ్ గాంధీ హత్యలో మహిళలను మానవ బాంబుగా ఉపయోగించడంతో పాటు తమ హక్కుల సాధన కోసం త్రివిధ దళాలను కలిగి ఉన్న ఏకైక తీవ్రవాద సంస్థ "లిబరేషన్ ఆఫ్ తమిళ టైగర్

ఈలం". (LTTE) కొన్నేళ్ల క్రితం శ్రీలంక ప్రభుత్వం చేసిన కాల్పుల్లో LTTE నాయకుడు వేలుపిళ్ళై ప్రభాకరన్ చనిపోయాడు అని అప్పట్లో ప్రకటించడం జరిగింది. కానీ ఇటీవల కొద్దికాలం క్రితం ప్రభాకరన్ బ్రతికే ఉన్నాడని కొందరు అన్నారు. అయితే ఎక్కడా ఏ విధమైన కదలికలు లేవు.

**(6) వేగుచుక్క అంటే ఏమిటి..?**

సహజంగా వేగులు అంటే గూఢచారులు అనే అర్థం ఉంది. ఆకాశంలో ప్రకాశవంతమైన కాంతితో ఒంటరిగా కనిపిస్తూ కాపలాదారుగా కనిపించే చుక్కలను కూడా వేగుచుక్కలు అంటారు. నిగూఢమైన సమాచారాన్ని ఇతరులకు చేరవేయడం వంటి కార్యకలాపాలలో చురుకైన పాత్రను పోషించే వారిని వేగులు, వేగుచుక్క అంటారు. ఇది ఏ తీవ్రవాద సంస్థ కానప్పటికీ వీరిపై కూడా నిఘా ఉంటుంది.

**(7) నక్సలైట్ అంటే ఏమిటి...?**

నక్సలైటు అన్న పదం పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో నక్సల్‌బరి అనే ఒక చిన్న గ్రామం పేరు. నక్సల్బరీ ఉద్యమం పుట్టుక తొలినాళ్ళలో పేదల కోసం భూ పోరాటం జరిగింది. పోలీసులకు అక్కడ ఉద్యమకారులకు మధ్య జరిగిన పోరులో కొందరు ఉద్యమ నేతలు సమీప గ్రామం "నక్సల్బరీ" గ్రామంలో ఆశ్రయం పొంది సమీప పంట పొలాల్లో ఎర్ర జండాలు పాతారు. వారికి నాడు నక్సల్బరీ ఉద్యమం పేరిట రాను రాను వారిని నక్సలైట్లుగా పిలుస్తున్నారు.

# 23. "ఫోర్త్ ఎస్టేట్" ప్రతినిధులుగా రాయకూడని పదాలు

**జ**ర్నలిజం-జర్నలిస్టులు అనగానే ఈ ప్రజాస్వామ్య ప్రభుత్వంలో వారికి ఓ ప్రత్యేకస్థానం ఉంది. భారతదేశ ప్రజాస్వామ్యానికి నాలుగు స్తంభాలుగా ఉన్న శాశన రంగం, పాలనారంగం, న్యాయరంగం అనేవి మూడు స్తంభాలు అయితే మీడియారంగం నాలుగవ స్థంభంగా ఉంది. ప్రజాస్వామ్య ప్రభుత్వంలో ప్రజలకు, ప్రభుత్వాలకు మధ్య వారధిగా ఉన్న మీడియారంగం కూడా గౌరవ స్థానంలో ఉందని మన జర్నలిస్టులు గుర్తుంచుకోవాలి. మనం ఫోర్త్ ఎస్టేట్ ప్రతినిధులుగా ఉన్నప్పుడు మన రచనాశైలిలో కూడా మన హెూదాను గుర్తెరిగి వార్తలు/వార్తా కథనాలు, విశ్లేషణలు వంటి విషయాల్లో జర్నలిస్టులు వాడకూడని పదాలపై వివరణ.

(1) శ్రీ: ఈ మధ్య కాలంలో జర్నలిజంలో కొనసాగుతున్న జర్నలిస్టులు కొందరు 'శ్రీ' అనే పదాన్ని కొందరి పేర్ల ముందు చేర్చి వారి పేర్లు రాయడం జరుగుతుంది. ఇలా రాసిన వార్తలు వార్తా డెస్క్‌లకు వెళ్ళాక రాసిన తప్పుని డెస్క్‌లో పరిశీలించే పరిస్థితి లేదు. అదే విధంగా ప్రచురణకు వెళ్ళిపోతుంది. కావున 'శ్రీ' అనేది ఎవరి పేరు ముందుకూడ జర్నలిస్టులు రాయకూడదు.

(2) శ్రీమతి, మేడం గారు, సార్ గార్కి అనే పదాలతో పాటు గౌరవనీయులు, మంత్రి వర్యులు, పూజ్యులు, మాత్యులు వంటి పదాలు జర్నలిస్టులు రాయకూడదు.

(3). మరియు ఈ మరియు అనే పదం మనం ఓ ముగింపు వాక్యంలో మరో అంశాన్ని జోడించాల్సిన సందర్భంలో రాయడం జరుగుతుంది. ఇలా మరియు అనే పదం ఉపయోగించడం జర్నలిస్ట్ స్క్రిప్ట్ రాసే విధానంలో కొంత ఆలోచన తప్పి, రాయాల్సిన అంశంలో మరో అంశం చేర్చే విధానంలో మరియు అనే

పదం వాడినట్లుగా పాఠకులు భావిస్తారు. కావున మన రచనాశైలి విధానంపై పాఠకునికి మంచి అభిప్రాయం ఉండాలి అంటే ఇలాంటి పదాలు రాయకుండా ఉంటే అది మన రచనాశైలికి గౌరవంగా ఉంటుంది.

(4) నాడు, నేడు, ఈరోజు

మీడియారంగంలో పనిచేస్తున్న జర్నలిస్టులు రాసే వార్తల్లో, జరిగిన సంఘటనలు చాలావరకు లైబ్రేరీల్లో ఇంత కాలం అని భద్రపరచటం జరుగుతుంది. మీడియాసంస్థలు కూడా పత్రికలను కొంతకాలం భద్రపరుస్తాయి. ఇలా భద్రపరిచిన పత్రికలను రాబోవు రోజులకు ఆధారాలుగా చూపేందుకు ఇవి బాగా ఉపయోగపడతాయి.

అలాగే మరో విషయానికి వస్తే నేటి వార్తా పేపర్/రేపటికి వేస్ట్ పేపర్ అన్నట్లు జర్నలిస్టులుగా మనం న్యూస్ పేపర్ లేదా ఎలక్ట్రానిక్ మీడియాలో నాడు, నేడు, ఈ రోజు అనేటువంటి పదాలను ఉపయోగించరాదు. నాడు అంటే ఆనాటి వివరం తప్పనిసరిగా ఇవ్వాలి. నేడు అని రాయాల్సి వస్తే అదేరోజు న్యూస్ తరువాత చదవాలి/చూడాలి అంటే, చూడాలి అనుకున్నవారికి ఆ సమాచారంలో 'నేడు' అనే పదం ఎప్పుడో రాసి ఉన్నప్పటికీ నేడు జరిగిన సంఘటనగా పాఠకులు అనుకోవచ్చు. అయితే ఏ రోజు పేపర్ వార్త అయినా పేపర్ మొదటి పేజీలో ప్రచురణ తేదీ ఉంటుంది. ఇటువంటి పొరపాట్లు రాకుండా జర్నలిస్టులు పత్రికా రచనలో కొన్ని మెలకువలు తెలిసి ఉండటం మంచిది.

(5) పేరు తర్వాత ఐఏఎస్ / ఐపీఎస్ అని రాయకూడదు.

పోలీసు అధికారులు, జిల్లా కలెక్టర్, ఇతర అధికారుల గురించి వార్తలు రాయాల్సి వచ్చినపుడు వారి పేర్లు రాసి, వారి పేర్లు చివరన హోదాలు రాయకూడదు. అలా రాయాల్సి వచ్చినా, లేకపోయినా హోదా అనేది చాలావరకు పేరు ముందు రాయడమే సరియైన విధానం.

(6) చోటుచేసుకుంది అని రాయకూడదు (జరిగింది అని రాయాలి)

(7) వివరాల్లోకి వెళితే అని రాయకూడదు. (వివరాలు ఇలా ఉన్నాయి)

(8) యంయల్‌ఏ కాదు.. ఎంఎల్‌ఏ / ఎమ్మెల్యే

(9) యంపీటీసీ కాదు ఎంపీటీసీ

(10) యంపీపీ కాదు.. ఎంపీపీ

(11) తేది 11.05.2022 ఇలా రాయకూడదు

(2022 మే 11న అని రాయాలి )

(12) వార్తలో ఇంగ్లీషు అక్షరాలు రాయకూడదు..

(13) ప్రెస్‌నోట్ వార్తలో మాత్రమే పేర్కొన్నారు అని రాయాలి. కాని కొందరు సభలు, సమావేశాల ప్రసంగపు వార్తల్లో కూడా పేర్కొన్నారు అని రాస్తుంటారు అది తప్పు.

(14) తెలిపారు.. చెప్పారు.. అన్నారు.. వెల్లడించారు.. అనే ముగింపు పదాలు సందర్భాన్ని బట్టి ఉపయోగించాలి.

# 24. జర్నలిస్టులు సమాజ రక్షకులు - చిన్న స్థాయి సెలబ్రిటీలు కూడా....!!

జర్నలిస్టులు ఈ సమాజంలో ప్రజా సమస్యలపై స్పందించి ప్రజలకు, ప్రభుత్వాలకు మధ్య వారధిగా ఉంటారు. సమాజం అనే పంటపొలానికి రక్షణ కవచంలా ఉండాలి. ఇది ఒకప్పటి విషయం. ఇప్పుడు కంచె పంటపొలాన్ని మేసేసిన స్థాయికి జర్నలిస్టులు విలువలు కోల్పోయారు. అయితే ఇలా విలువలు కోల్పోయారని అందరిని అనలేం, ఇప్పటికీ విలువలతో పనిచేస్తున్న జర్నలిస్టులు ఉన్నారు.

జర్నలిస్టులను అభిమానంతో.... అవసరంతో కొందరు వ్యక్తులు వారు విధి నిర్వహణలో ఉన్నప్పుడు జర్నలిస్టులమైన మనల్ని ఈ ప్రజాక్షేత్రంలో ఎన్నో కళ్ళు నిత్యం గమనిస్తూనే ఉంటాయి. ఎంత అభిమానం ఉంటే ప్రజలు జర్నలిస్టులను సెలబ్రిటీలను చూసినట్లుగా చూస్తారు. అయితే ఇది జర్నలిస్టులకు దక్కుచున్న గౌరవం. దానికి కారణం జర్నలిజం అనేది ఒక గౌరవప్రదమైన బాధ్యత కలిగిన ఉద్యోగం. దీని నుంచే మనకు జర్నలిస్ట్‌గా గౌరవం లభిస్తుంది. ఆ గౌరవం కాపాడుకోగలిగితే జర్నలిస్ట్ అనబడేవారు ఒక సెలబ్రిటీగా 100% చెప్పవచ్చు.

సమాజంలో జరుగుతున్న అవినీతి–అక్రమాలపై వెదికి, వేటాడే సమయంలో మా కదలికలు, మేము రాసే కథనాలు, తీరు–తెన్నులపై ప్రతిక్షణం మమ్మల్ని ఓ కంట పరిశీలించే ప్రజలు ఎందరో ఉన్నారు. సెలబ్రిటీల పట్ల ప్రజల తీరు పరిశీలన విధానం ఇలాగే ఉంటుంది మరీ. అసలు జర్నలిస్ట్ అనే వ్యకి రోడ్డున కనబడితే...ఆ ఏరియా ప్రజలకు ఓ పెద్ద ఆకర్షణ. ప్రజల కళ్ళు పెద్దవిగా మారి జిగేలు మంటాయి టీవీ స్క్రీన్‌లపై కనిపించే జర్నలిస్టులను రోడ్లపై చూడగానే... మనం ఎలా నడుస్తున్నాం, ఏమిచేస్తున్నాము, మన

మాటతీరు, మన  కదలికలు, మన వస్త్రధారణ, ఇలా ప్రతీ కదలికను ప్రజలు చాలా లోతుగా పరిశీలిస్తారు. ఎందుకంటే జర్నలిస్టు అంటే వారికే తెలియని ఓ...అభిమానం. అది అంతే...ఇతర సెలబ్రిటీలను కూడా సేమ్ ఇలాగే చూస్తారుగా అందుకే... మా జర్నలిస్టులు కూడా....చిన్న సెలబ్రిటీలుగా చెప్పవచ్చు.

ఇక మేము రాసే కధనాలు, టీవీలలో ఇచ్చే స్పెషల్ స్టోరీలు నిత్యం ఫాలో అవుతూ...మా రాతలకు, పలుకులకు అభిమానులుగా మారి మమ్మల్ని సెలబ్రిటీలుగా చూస్తున్న చాలామంది జర్నలిస్టులను అనుకరించేవారూ... లేకపోలేదు. సమాజంలో జరుగుతున్న అసమానతలను ప్రజలకు, ప్రభుత్వాలకు వార్తలు/వార్తాకథనాల కవరేజీలకు వెళ్ళే ప్రాంతాలకు మాకు తోడుగా... వస్తారు. ఇలా గ్రామీణ ప్రాంతాలకు వెళ్ళినప్పుడు అక్కడ ప్రజలు చూపే అభిమానం ఓ జర్నలిస్టుగా మాకూ... ఎంతోకొంత అండగా వుంటారు. ఇలా ప్రజల సహకారం, ఆయాప్రాంతాల అభిమానుల నుండి లభిస్తుంది. ఈ సహకారమే మా జర్నలిస్ట్‌లను సెలబ్రిటీలుగా చేస్తుంది.

విలువలతో పనిచేసి సమాజ సంస్కరణకు పాటుబడే జర్నలిస్టులు మాత్రమే ప్రజాక్షేత్రంలో సెలబ్రిటీలుగా ఉన్నారు. నిత్యం ఏదో ఒక ప్రాంతంలో జనం ఎవరో ఒక సెలబ్రిటీల గూర్చి మాట్లాడుతారు. అలాగే విలువలు కలిగిన మా జర్నలిస్టుల గురించి కూడా ఎక్కడో ఒక చోట ప్రజలు మాపై వారి అభిమానాన్ని చాటుకుంటారు. ఈ విధానమే మా జర్నలిస్ట్‌లను సెలబ్రిటీలుగా చూస్తుంది. కొత్త ప్రాంతాల్లో న్యూస్ కవరేజీకి వెళితే... వెళ్లిన క్షణం నుండి మా పని పూర్తయి మమ్మల్ని అక్కడ నుండి క్షేమంగా సాగనంపేవరకు మాకు పూర్తి సహకారం అందించే వ్యక్తుల అభిమానం వెలకట్టలేనిది. ఇది కాదా... జర్నలిస్ట్ సెలబ్రిటీ అనడానికి ఆధారం. సమస్య ఏదైనా ముందుగా మా దృష్టికి తెచ్చి, ఇక మనకేం సమస్య లేదు అని మా జర్నలిస్టులపై ప్రజలు

పెట్టుకున్న నమ్మకం మేము ఏ మాత్రం వమ్ము కానీయ్యం... ఎందుకంటే మీరు మాపై కలిగి ఉన్న అభిమానం, నమ్మకం సెలబ్రిటీలనే మించిన సెలబ్రిటీలుగా మీ మనస్సుల్లో మా జర్నలిస్టులను అభిమానిస్తున్నారు కాబట్టి...

అంతేకాదు...మీ అభిమానం, నమ్మకం ఏనాడు పోగొట్టుకోము. ఒక జర్నలిస్టుగా ప్రతిక్షణం ప్రజాక్షేత్రంలో మీ కోసం జర్నలిజం విలువలతో నిత్యం మీకు అండగానే ఉంటాం. మా జర్నలిస్టులను మీ మనసుల్లో సెలబ్రిటీలుగా అభిమానిస్తున్న మీకు మేము ఒక విలువలు కలిగిన జర్నలిస్టులుగా మరెందరికో మార్గదర్శకులం అవుతాం. ఏవిధానాలు, ఆలోచనలతో మీరు మా జర్నలిస్టులను అభిమానిస్తూ మమ్మల్ని సెలబ్రిటీలుగా చూస్తున్నారో మాపై మీకున్న అభిమానం, నమ్మకం ఎప్పటికీ నిలుపుకుంటాం.

**నోట్ :–** జర్నలిస్ట్ మిత్రులారా...ఈ అంశం ప్రజాక్షేత్రంలో ప్రజలు– కొద్దిమంది జర్నలిస్టులకు ఉన్న సంబంధాలు పరిశీలించి రాయడం జరిగింది. జర్నలిస్టులపై ప్రజలకు ఓ నమ్మకం, విశ్వాసం, అభిమానం ఇంకా మిగిలే ఉన్నాయి. అవి కాపాడుకొని మన పాఠకుల హృదయాల్లో మనం ఎప్పటికీ వారు అభిమానించే అతిపెద్ద సెలబ్రిటీలుగా ఉండాలి.

RAJARATNAM TRUST HOPE FOR ALL

# 25. జర్నలిస్టు లారా.... జర్నలిజం రూపు మారుతుంది

**మీ**డియా ఈ రోజున బాగా విస్తృతంగా ప్రజల్లోకి చేరిపోయింది. ఎంతగా అంటే ఏదైనా సమాచారం కావాలి, లేదు చూసి వివరాలు తెలుసుకోవాలి అంటే అప్పుడెప్పుడో వచ్చిన పాత తెలుగు సినిమా మాయా బజారు సినిమాలో బొమ్మలపెట్టె తెరిచి కావాల్సిన సమాచారం ఆ బొమ్మల పెట్టె ద్వారా తెలుసుకున్నట్లు, ఇప్పుడు ప్రతీ వ్యక్తి వద్ద స్మార్ట్‌ఫోన్స్ ఉంటున్నాయి. అవసరం మేరకు నెట్ ప్యాకేజీలు విస్తృతంగా ఉపయోగించుకుని నిలుచున్న చోటనే అన్నీ వివరాలు తెలుసుకుంటున్నారు.

ఈ క్రమంలో మీడియా ఏ ప్లాట్ ఫామ్‌లో ఉన్నా... జర్నలిస్ట్ అనే వ్యక్తి ఆ మీడియా విధి-విధానాలుబట్టి, జర్నలిజం విలువలు పాటిస్తూ ప్రజాక్షేత్రంలో మంచి ఆదరణ ఉంటే తప్పకుండా ఆ మీడియాకు గౌరవం ఇవ్వాల్సిందే. అలా కాకుండా ఎక్కడ ఉన్నవాళ్ళు అక్కడే ఉండిపోవాల్సిన వాళ్లుగా కాకుండా మారుతున్న కాలానికి, పెరుగుతున్న టెక్నాలజీ అన్నీ అందిపుచ్చుకోవాలి.

ఇక రెగ్యులర్ మీడియా తీరు-తెన్నులకు తలవంచుకుని పని చేయడం కన్నా సొంత మీడియా ఏర్పాటు చేసుకోవడం అనేది జర్నలిస్టులకు చాలా అవసరంగా గమనించుకుంటున్నారు. కాకపోతే ఇన్నాళ్లూ మీడియాలో ఉన్న జర్నలిస్టులు ప్రస్తుతం మార్పు చెందుతున్న మీడియాపై నమ్మకం ఉంచలేకపోతున్నారు.

మరో విషయం గతంలో సోషల్ మీడియాను, వెబ్ మీడియాలలో యూట్యూబ్ ఛానల్స్ నడిపినవారిని/ప్రస్తుతం అదే ప్లాట్ ఫామ్‌పై తృప్తిగా పనిచేసుకుంటున్న జర్నలిస్టులను చాలామంది చులకనచేయడం, తక్కువ చేసి మాట్లాడటం ఎంత వరకు కరెక్ట్ అనేది కూడా ఆ విధంగా మాట్లాడే కొందరు సూపర్ సోనిక్ జర్నలిస్టులు ఆలోచన చేయాలి.

రానున్న రోజుల్లో నిఖార్సయిన జర్నలిస్టులకు మీడియా పలురకాల వేదికలుగా మారనుంది. ఇప్పటికే మీడియా ఆ రూపంలో కొనసాగుతూనే ఉంది. దానినే క్రాస్ మీడియాగా చెబుతారు.

ఒకటి గమనించండి మీడియా మిత్రులారా...ఈ రోజు శాటిలైట్ ఛానల్స్ కూడా తమ కార్యక్రమాలను యూ ట్యూబ్‌ని ఫ్లాట్ ఫామ్‌గా చేసుకున్నాయి. జర్నలిజంలో కాకలు తీరి, తలలు పండినవారు ఎందరో... సొంతంగా యూట్యూబ్ ఛానల్స్, న్యూస్ వెబ్‌సైట్స్ నడుపుతున్నారు.

ఇక రెగ్యులర్ మీడియా సంస్థల్లో సర్వశక్తులు దారబోసి జర్నలిస్టులుగా జీవితాలు పాడుచేసుకుని మనం ఏం సాధిస్తున్నాం కొంచెం ఆలోచన చేసుకోవాలి. ఆ మధ్య కాలంలో సినీ దర్శకుడు రాఘవేంద్రరావు యూ ట్యూబ్ ఛానల్ ప్రారంభించారు అంటే... ఆయనా...!యూ ట్యూబా..!అని ఆయన్ని కూడా మనం తేలికగా చూసే పెద్ద జర్నలిస్టులమనే ఓ పెద్ద హోదాలో ఉన్నాం అనుకుంటున్నాం. మారుతున్న కాలానికి అనుగుణంగా మీడియా రూపు మారుతుంది. మీడియా ఫ్లాట్ ఫామ్స్ క్రమక్రమంగా వృద్ధి చెందుతున్నాయి. మరో ప్రక్క తెలుగు రాష్ట్రాలలో ప్రెస్ అకాడమీలా.... యూట్యూబ్ అకాడమీ ఏర్పాటుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి అనేది సూచనప్రాయంగా తెలుస్తుంది. అందుకే ఆలోచించండి జర్నలిస్ట్ అనే వ్యక్తి శక్తి సామర్థ్యాలు, విలువలు, జర్నలిజానికి కొలమానంగా చూడండి. అంతేగానీ యూ ట్యూబర్స్, పీడీఎఫ్ పేపర్‌గాళ్ళు అనే చులకన భావం వద్దు. ఒకప్పుడు మన రెగ్యులర్ మీడియాలో అలా మెరిసి ఇలా... వెళ్లిపోయిన పేరు మోసిన జర్నలిస్టులు ఇప్పుడు యూ ట్యూబర్స్‌గా, న్యూస్ వెబ్ సైట్ నిర్వాహకులుగా ప్రశాంత జీవితంలో ఉన్నారు. ప్రతి వ్యక్తికి ఒకరోజు వస్తుంది అన్నట్లు ఇక రాబోవు రోజులు యూ ట్యూబర్స్, న్యూస్ వెబ్ సైట్ నిర్వాహకులవిగా ద్వారాలు తెరుచుకోనున్నాయి. ఆరోజులు రావాలని కోరుకుందాం.

ఒకప్పుడు దండోరా... గోడ ప్రతులు, రేడియో, దిన పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా, యూట్యూబ్ అరచేతిలో విశ్వంలా.. మొబైల్స్ ఇన్ని రకాలుగా రూపాంతరం చెందిన జర్నలిజం ఇప్పుడు యూ ట్యూబ్, న్యూస్ వెబ్ సైట్‌ల్లా మారిపోయింది. చివరిగా ఒకటే మాట.. ఒకప్పుడు తిరుగులేని పేరు సాధించిన HMT వాచ్, కొడాక్ ఫిల్మ్–ఫోటో పేపర్, మెడిసిన్స్‌లో కడుపునొప్పికి వాడిన బరాల్‌గన్, షోలాపూర్, బాటాచెప్పులు, ఇలా చెప్పుకుంటూపోతే ఇవన్నీ కాలానికి అనుగుణంగా టెక్నాలజీని అందుకోలేక చతికిలపడ్డాయి. మారండి శాటిలైట్ ఛానల్స్ భవిష్యత్ కూడా సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ యూట్యూబ్ పైనే ఆధారపడి ఉంది. అయితే మరోనాటికి ఇదీ శాశ్వతం అని చెప్పలేము.

మొదట సుమన్ టీవీ స్థానం ఏమిటి..?ఈ రోజు ఏ శాటిలైట్ ఛానల్ అయినా తమ ఉద్యోగులను సుమన్ టీవీలా చూసుకోగలుగుతున్నాయా...? యూ ట్యూబర్స్, న్యూస్ వెబ్ సైట్ నిర్వాహకులను కూడా వారికంటూ ఓ గుర్తింపు వచ్చే వరకు తోటి జర్నలిస్ట్‌లుగా గుర్తించగలిగితే చాలు...అన్నిటికి కాలం... కాలానుగుణంగా మారే టెక్నాలజీ సమాధానం.

## 26. 'రిపోర్టర్లు కావలెను'అనే ప్రకటనలు పట్ల యువత అప్రమత్తంగా ఉండాలి.

**ఈ** చాప్టర్‌లో ప్రధానంగా చెప్పదగిన విషయం ఏమంటే...!జర్నలిజం అనేది చాలా పవిత్రమైన రంగం. ఈ రోజున జర్నలిజం బాగా భ్రష్టు పట్టింది అనగానే ఆ రంగంలో విలువలు పాటించే జర్నలిస్టులు అయితే... చేయని పాపాలకు, తలఎత్తుకోలేని పరిస్థితులకు ఇబ్బందులు పడుతున్నారు. జర్నలిజంలో కొనసాగుతూ ఏ విధమైన విలువలు పాటించక "అక్రమాలే-సక్రమాలు"గా పాటిస్తూ, మీడియారంగంలో కొనసాగుతూ కాలరెగరేసి సమాజాన్ని దోచుకుంటున్న ఎన్నో శక్తులు జర్నలిజంలోకి వచ్చిచేరాయి. యువత "ఉడుకు నెత్తురు"తో ఉరకలేసే శక్తి గలవారు. వారికే తెలియని ఉత్సాహం, ఆశక్తిని రేకెత్తించి, దూకు, దూకు అని ఆశలు రేపే ఈ మీడియారంగం పట్ల కొంచెం ఆలోచన కలిగి ఉండాలి.

"విలేకరులు కావలెను" గత కొన్నేళ్లుగా ఈ ప్రకటన ముసుగులో జర్నలిజం వృత్తిలోకి అచ్చంగా దొంగలే వస్తున్నారు. అంటే ఈ ప్రకటన ఇప్పుడు ఓ ఫ్యాషన్ అయిపోయింది. డిజిటల్ మీడియా ప్రాచుర్యం పెరిగాక ప్రతివాడు ఒక పేపర్, ఒక యూ ట్యూబ్ ఛానల్ పెట్టుకుంటున్నారు. ఇంత వరకు ఓకే...ఇలా అన్నీ తెలిసిన సీనియర్ జర్నలిస్టులు పెట్టుకునేట్లయితే సమస్య లేదు. కానీ అక్రమ సంపాదన, యాడ్స్ పేరిట దోపిడీ చేసే అవకాశం మీడియారంగంలో బాగా ఉన్నందున ఈ రంగానికి కొంతకాలంగా బాగా డిమాండ్ పెరిగింది. ప్రతివాడు ఏదో ఒక పేరుతో పేపర్, ఛానల్ పెట్టేసి ఇక వాళ్ళ ఇష్టం రెగ్యులర్ మీడియాలా సీ.ఈ.ఓ,చీఫ్ ఎడిటర్, స్టేట్ బ్యూరో, రీజనల్ కో-ఆర్డినేటర్ ఇలా మీడియారంగంలో ఉండే హోదాలతో చెలరేగిపోతున్నారు. ఏపీ రాజధాని అమరావతి ఏర్పడిన నేపధ్యంలో ఈ నకిలీ జర్నలిస్టుల హవా ఆంధ్రప్రదేశ్‌లో బాగా పెరిగింది. ప్రక్క రాష్ట్రాల పేపర్స్ ఇక్కడ కూడా ఏరియా లెక్కన విక్రయించి, మీడియా సంస్థ ఉప

కార్యాలయాలుగా దోపిడీకి తెరతీస్తున్న నేరగాళ్ళు ఉన్నారు. ఈ మధ్య విజయవాడ- గుంటూరు నగరాల మధ్య బాగా ఈ విధానం ఎక్కువగా ఉంది. రెగ్యులర్ మీడియాని సైతం సవాల్ చేస్తూ ఈ దోపిడీగాళ్ళు రెచ్చిపోతున్నారు.

విలేకరులు కావలెను అనే ప్రకటనలు నిషేదించాలి. ఇటువంటి ప్రకటనలు నమ్మి యువత పెద్ద ఎత్తున మోసపోతున్నారు. ఈ విధమైన ప్రకటనలపట్ల యువత ఆకర్షితులు అయ్యేముందు అసలు ఆ ప్రకటనలో క్లారిటీ ఉందా...లేదా....? అనేది గ్రహించాలి. జర్నలిస్ట్ అనే పేరు, హోదా వెనుక "జర్నలిజం-జర్నలిస్టు"లు ప్రధానంగా ఈ ప్రకటనలు నమ్మి జీవితకాలం దగా పడుతున్నారు. ఇలాంటి ప్రకటనలు చూసిన యువత చదువు, చేస్తున్న పనులు వదిలి 'విలేకరులు కావలె'ను అనే ప్రకటనల ఉచ్చులో చిక్కుకుపోతున్నారు. ఏ ప్రమాణాలు, వివరాలు లేకుండా ఆ ప్రకటనల వెంట పరుగులు పెట్టి, వారు ఇచ్చే టార్గెట్స్‌కి, నగదు చెల్లింపులకు అంగీకారం అవ్వడం, అతితక్కువ కాలంలో, ఎక్కువగా నష్టపోయి జీవితాలు చిన్నాభిన్నం అవుతున్నా జర్నలిస్ట్ అనే హోదా కోసం సర్వం దారపోస్తున్నారు. జర్నలిజంలోకి రావాలి అనుకునే యువత ముందుగా ఇటువంటి ప్రకటనలకు గుడ్డిగా ఆకర్షితులు కావద్దు. జర్నలిస్ట్ కావాలి అనిపిస్తే, ఆశక్తి ఉంటే దానికి వేరే మార్గాలు ఉన్నాయి.

ఇక విలేకరులు కావలెను అను ప్రకటనల్లో పనిఇది. ఈ పనికి జీతం ఇంత, టీఏ,డీఏ, వంటి ఇతర వివరాలు ఏవీ ఈ ప్రకటనల్లో ఇవ్వరు. కానీ విలేకరులు కావలెను అని కలర్ ఫుల్ యాడ్ అంతే... దానికే యువత పడిపోతున్నారు. ఆశక్తి కలిగినవారు వెళితే జర్నలిజంలో ఓనమాలు తెలియని వారికి సైతం జర్నలిస్టులుగా ఐడీ కార్డుల్లో రాష్ట్రస్థాయి హోదాలు, ఆయా హోదాల కార్డులకు వేలల్లో నగదు వసూళ్లు చేస్తున్నారు కొందరు దోపిడీ పేపర్స్ ఎడిటర్లు. ఇక ఈ ఐడీ కార్డులు అడ్డుపెట్టుకుని ఆయా ప్రాంతాల్లో వీరవిహారం చేస్తున్నారు. పాపం ఏది రెగ్యులర్ మీడియా...ఏది నకిలీ మీడియా, ఏదీ దోపిడీ మీడియా, తెలియక పోలీసులు, ప్రభుత్వ అధికారులు అసలు

మీడియా కన్నా నకిలీ మీడియానే నమ్మేస్తున్నారు. పిల్లి గుడ్డిది అయితే ఎలుక ఎగిరెగిరి ఏదో చూపించింది అన్నట్లు ఈ నకిలీ గాళ్ళ హెచ్చులు పోలీసులకు, పలువురు ప్రభుత్వ అధికారులకు కొరకరానికొయ్యగా మారింది.

మరి ఇటువంటి నకిలీగాళ్లపై ప్రభుత్వం- పోలీసులు దృష్టి సారిస్తే అక్రమార్కుల కబంధహస్తాలలో జర్నలిజం-జర్నలిస్టులు చిక్కుకోకుండా కాపాడినవారు అవుతారు. ప్రభుత్వం కూడా విలేకరులు కావలెను అను ఈ రకమైన అడ్డూ- అదుపు లేని ప్రకటనలు చట్టబద్ధంగా ఎవరికి హాని కలిగించనివిగా ఉన్నాయా... లేదా...? అని ఓ ఆధారంతో ప్రకటన ఇవ్వాలి అనే విధానాన్ని తప్పనిసరి చేయాలి. అలాగే ఇలా విలేకరులు కావలెను అను ప్రకటనల్లో రెగ్యులర్ ఉద్యోగ ప్రకటనలు వలే ఉద్యోగం పేరు, విద్యార్హతలు, చెల్లించే జీతం, ఉద్యోగ నియామకానికి జాయినింగ్ ఆర్డర్, కల్పించే సౌకర్యాలు అన్నీ విలేకరులు కావలెను అనే ప్రకటనల్లో వివరణ ఇచ్చేలా ఉంటేనే ఆయా ప్రకటనలు ప్రచురణకు అవకాశం కల్పించాలి. ఇక్కడో గమ్మత్తైన తెలివి ప్రదర్శించే విధానం పాటిస్తారు దోపిడీగాళ్ళు. జర్నలిజం వృత్తి కాదట...!ఇది ఓ సామాజిక బాద్యతట...! మరి ఈ దోపిడీగాళ్ళు ఏ మేరకు సామాజిక బాధ్యతగా ఉన్నారు చెప్పాలి. వీళ్ళకు దోచిపెట్టే వారు మాత్రం సామాజిక బాధ్యతగా పనిచేయాలి. వీరు మాత్రం దర్జాగా మీడియా ఐడీ కార్డులు, అక్రిడేషన్స్ ఎరగా వేసి అక్కడ-ఇక్కడితో పాటు ఇంటిలో ఆస్తులు సైతం తాకట్టుపెట్టి వారికి దోచిపెట్టడమే మన సామాజిక బాధ్యత. ఇక్కడ ఓ సీనియర్ జర్నలిస్ట్‌గా ఒకటే మాట చెప్పడం జరుగుతుంది. ఇప్పుడు కొందరి అక్రమార్కుల చేతిలో చిక్కుకున్న జర్నలిజం ఏ మాత్రం సామాజిక బాధ్యతా కోణంలో పనిచేయడం లేదు. ఇప్పుడు "జర్నలిజం వృత్తి కాదు, సామాజిక బాధ్యత" అనే పేరు చెప్పి దోపిడీకి పాల్పడేవాడిని ఏ మాత్రం ఉపేక్షించకండి." విలేకరులు కావసలెను"అనే ప్రకటనలు గుడ్డిగా నమ్మకండి అని చెప్పేందుకే ఈ పుస్తకంలో ఈ అంశం కూడా చేర్చుడమైనది.

# 27. సోషల్ మీడియా చాలా వరకు ఎదిగింది

**మీ**డియా అనగానే ఇప్పుడు చాలా వరకు, చాలామంది సోషల్ మీడియానే నమ్ముతున్నారు. సోషల్ మీడియాపై ప్రజలు ఎంతలా నమ్మకం కలిగి ఉన్నారంటే, ఆ మీడియాలో వచ్చిందే వాస్తవం'..అని 87% భారతీయుల్లో ఇదే వైఖరి నమ్మకం కలిగి ఉన్నారు. ఎలా అంటే ప్రస్తుతం పుస్తకాలు, పత్రికల కన్నా సామాజిక మాధ్యమాల్లో వచ్చే సమాచారాన్నే ప్రజలు ఎక్కువగా నమ్ముతున్నారని మూడు, నాలుగేళ్ళ క్రితం ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ ప్రెస్ సర్వే వెల్లడించింది.

భారత్‌లో 87శాతం మంది సోషల్‌మీడియాలో వచ్చిన సమాచారాన్నే నమ్ముతున్నారని పేర్కొంది. ఆ యూనివర్సిటీ అన్ని ఆధారాలతో వివరణ ఇవ్వడం జరిగింది. సాధారణంగా ఏ విషయంపైనైనా వాస్తవ సమాచారం తెలుసుకోవాలంటే ఎవరైనా సరే పుస్తకాలు, పత్రికలు లేదా ఇతర సంప్రదాయ మార్గాలపై ఆధారపడటం గతంలో మాట. ఇప్పుడైతే ఆ పరిస్థితి మారిపోయిందని, సామాజిక మాధ్యమాల్లో సమాచారాన్ని ప్రజలు ఎక్కువగా నమ్ముతున్నారని తాజా అంతర్జాతీయ సర్వే చెప్పడం జరిగింది. ముఖ్యంగా భారత్‌లో ఈ సంఖ్య అధికంగా ఉందని వెల్లడించింది.

భారతదేశంలో వ్యక్తులు, విద్యార్థులు, ఎవరైనా ఓ విషయాన్ని కచ్చితమైన సమాచారం తెలుసుకొనేందుకు, తమకు తెలిసిన విషయాన్ని రూఢీ చేసుకొనేందుకు 54% మంది ఫేస్‌బుక్, ట్విటర్, ఇన్‌స్టాగ్రామ్‌లనే ఆశ్రయిస్తున్నారని సర్వే చెబుతోంది. ఈ శాతం మెక్సికో, దక్షిణాఫ్రికాలో 43%గా ఉంది. ఇక బ్రిటన్‌లో మాత్రం ఇది కేవలం 16శాతమే ఉండటం గమనార్హం. ఈ సర్వేను భారత్, మెక్సికో, దక్షిణాఫ్రికా, అమెరికా, యూకేల్లో 'ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ ప్రెస్' నిర్వహించింది. మిగతా దేశాలతో పోలిస్తే

సామాజిక మాధ్యమాల్లో తాము చదివిన, పంచుకున్న సమాచారం నిజమేనని 87% భారతీయులు నమ్మడం విశేషం.

ఇంకా సర్వే ఏం చెప్పిందంటే..

సమాచారం కోసం ప్రపంచవ్యాప్తంగా 67% మంది గూగుల్ సెర్చ్ ఇంజిన్‌పై ఆధారపడుతున్నారని, నిజానిజాల నిర్ధారణకు 52 శాతం మంది ఫేస్‌బుక్, యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్‌లకు ప్రాధాన్యత ఇస్తున్నారని అలాగే, పుస్తకాలు, ఇతర సంప్రదాయపద్ధతుల ద్వారా వాస్తవాలను రూఢీ చేసుకోవడం తగ్గిపోతోంది.

ముఖ్యంగా యువకులు సామాజిక మాధ్యమాల్లో వచ్చిందే నిజమని నమ్ముతున్నారు. 25 నుంచి 44 ఏళ్ల మధ్యలో ఉన్నవారు 44 శాతం మంది తాము ఎక్కువగా సోషల్ మీడియానే నమ్ముతామని తెలిపారని తమ సర్వే విధానాల ఆధారంగా ఈ విషయాలు తెలియజేసినట్లు ఆక్స్ ఫార్డ్ యూనివర్సిటీ నుండి మనకు నాలుగేళ్ళ క్రితమే తెలిసిన సమాచారం. భారత్‌లో 30 శాతం మంది తల్లిదండ్రులైతే తమ చిన్నారులకు ఏదైనా విషయం వివరించేటప్పుడు వాట్సప్... తదితర సామాజిక మాధ్యమాల్లో వచ్చిన అంశాలనే ఉదాహరణలుగా చూపుతున్నారు.

సోషల్ మీడియా ఎదుగుదల, దానిపై ప్రజలకు నమ్మకం అనేది ఉండటం చాలావరకు మంచి పరిణామమే, అయితే కొన్ని శక్తులు స్వలాభం కోసం మీడియాని అడ్డుపెట్టుకుని అవినీతి, అక్రమాలు, హోదాలు అనుభవించే వారిపై, విలువలు మరిచి తప్పుడు రాతలు/విశ్లేషణలు చేయకుండా ఉంటే సోషల్ మీడియాకు చాలా గౌరవం ఉంటుంది.

**నోట్ :** ఈ కథనం ఈ.టి.వి భారత్ కథనం ఆధారంగా రాయబడింది.

# 28. జర్నలిస్టులకు "మీడియా అక్రిడేషన్" ఏ మాత్రం గుర్తింపు కాదు

**ఈ** మధ్య కాలంలో మీడియాపై ఎక్కడాలేని ఆంక్షలు పెరిగిపోయాయి. కారణం మీడియా ముసుగులో కొందరు అవినీతి, అక్రమాలకు పాల్పడుతూ మీడియా అనే హెూదాలో లేనిపోని హుందాతనం ప్రదర్శన చేస్తున్నారు. మీడియా గుర్తింపు కార్డ్ ఉంటే చాలు. ఆ కార్డ్ ఉన్న వ్యక్తికి వెయ్యి ఏనుగుల బలం ఉన్నట్లు, ఎవడ్రా మనకు అడ్డు అన్నట్లు వ్యవహరిస్తున్నారు కొందరు. సరిగ్గా ఇక్కడే ఐడీ కార్డ్స్ వదిలేసి అక్రిడేషన్స్ అనేవి జర్నలిస్టులకు ప్రామాణికంగా చూస్తున్నారు.

పోలీసులు స్పెషల్ డ్రైవ్ జరిపి అక్రిడేషన్ల కార్డులు లేకుండా తిరుగుతున్న వాహనాలను ఆపి తనిఖీ చేసి" ప్రెస్" అని స్టిక్కర్ వేసుకున్న వాహనదారులకు అక్రీడేషన్ లేకుండా ప్రెస్ స్టిక్కర్ వేసుకోకూడదని కౌన్సెలింగ్ ఇస్తున్న ఘటనలు రాష్ట్రంలో ఉన్నాయి. ఇటువంటి విధానాల పట్ల గతంలో అల్ ఇండియా న్యూస్ పేపర్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జాతీయ ఉపాధ్యక్షులు సీహెచ్. పూర్ణచంద్ర రావు ఒక ప్రకటనలో విచారం వ్యక్తం చేయడం జరిగింది.

వాస్తవానికి అక్రిడేషన్ కార్డ్ని ప్రభుత్వం ఒక్కొక్క మీడియా హౌస్లో కొంతమంది జర్నలిస్టులకు మాత్రమే నిబంధనలకు లోబడి జారీ చేస్తుందని, అయితే అదే ప్రెస్ స్టిక్కర్ వేసుకోవద్దనేందుకు కొలమానంకాదని, ఆయా మీడియా హౌస్లు జారీ చేసిన ఆ సంస్థ జర్నలిస్ట్ గుర్తింపు కార్డుని పోలీసు, రెవిన్యూ, ఇతర శాఖల ఉద్యోగులకు మాదిరి గుర్తింపు కలిగి ఉన్న జర్నలిస్టులను ఆ సంస్థ జారీచేసిన గుర్తింపు కార్డుని తనిఖీ చెయ్యాలి గాని అక్రిడేషన్ల కార్డు కాదన్నారు.

అసలు అక్రిడేషన్ కార్డ్ మీదేననే నిబంధన ఉంటుందని పైగా ఇది కలిగి ఉన్నవారు ప్రభుత్వ గుర్తింపు కలిగియున్నట్లు కూడా ఎక్కడా పేర్కొన కూడదు. అన్న నిబంధన ప్రభుత్వ (ఐ & పి.ఆర్ ) జి.ఓలో కూడా పేర్కొనబడి ఉంటుంది. అలాంటి అక్రిడేషన్ల కార్డు లేని జర్నలిస్టులను ఇబ్బంది పెట్టకుండా సంస్థ ఇచ్చిన గుర్తింపు కార్డులు ప్రమాణంగా తీసుకోవాలన్నారు. ఒకవేళ తనిఖీ చేసిప్పుడు ఆ గుర్తింపు కార్డులు నకిలీవి అయినా, ఒకవేళ ఆ సమయంలో సంస్థ గుర్తింపు కార్డు చూపించలేకున్నా అలాంటి వారి స్టిక్కర్లు తొలగించవచ్చని ఒకప్పుడు పూర్ణచంద్రరావు విజ్ఞప్తి చేశారు. అక్రిడేషన్లు అనేవి కొన్ని ప్రభుత్వ పథకాలు, ఇతర కొన్ని సౌకర్యాలు పొందేందుకు గుర్తింపు తప్ప జర్నలిస్ట్ వృత్తికి అక్రిడేషన్ అనేది కొలమానం కాదని ఆయా మీడియా సంస్థలు జారీచేసే గుర్తింపు మాత్రమే అని పేర్కొన్నారు.

ఈ క్రమంలో కొందరు తమ వాహనాలపై ప్రెస్ స్టిక్కర్ వేసుకుని నిజమైన జర్నలిస్టులకు, అక్రిడేషన్ లేని జర్నలిస్టులకు ఇబ్బందులు కలిగిస్తున్నారు. ఇటువంటి వారిపై పోలీసులు చర్యలు తీసుకోవడం మంచిదే. కనీసం అక్రిడేషన్ లేకపోయినా సంస్థ గుర్తింపు కార్డు అయినా జర్నలిస్ట్ కలిగి ఉండాలి. చాలా మీడియా సంస్థలు తమ సంస్థకు పని చేసే జర్నలిస్టులకు ఐడీ కార్డ్స్ ఇవ్వాలి అనే ఇంగితజ్ఞానం సంస్థలకు ఉండాలి. నకిలీ ఐడీ కార్డులతో మనుగడ సాగిస్తున్న కొందరు నకిలీ విలేకరుల ఆట కట్టించాలి అంటే ఒక నిర్దిష్టమైన ప్రణాళికలతో తమ సంస్థలో పని చేసే ప్రతి విలేకరుకు గుర్తింపు కార్డు ఇచ్చేలా మీడియా సంస్థలు ఐడీ కార్డు లేని జర్నలిస్టుల సమస్య పరిష్కరించే దిశగా ఆలోచన చెయ్యాలి. ఐడి కార్డులు, అక్రిడేషన్లు విక్రయించే మీడియా ఛానల్స్, పత్రికలపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి.

మీడియా అక్రిడేషన్స్ వేలకువేలు అమ్మకాలు, కొనుగోలు జరుగుతున్న నేపథ్యంలో కేవలం అక్రిడేషన్‌ని ప్రామాణికం చేసుకుని అబ్బో...వీడికి అక్రిడేషన్ ఉంది కాబట్టి సార్ చాలా పెద్ద జర్నలిస్ట్ అని పోలీసులు, ఇతర ప్రభుత్వ అధికారులు నమ్మేయడం సరికాదు. ఈ రోజున ఎవడో గొట్టంగాడు, ఎవరికి తెలియదు గానీ వాడికి అక్రిడేషన్ ఉంటుంది అనేది ప్రభుత్వ అధికారులు కూడా తెలుసుకోవాలి. అటువంటివాడి పేపర్ ఏదో...ఛానల్ ఏదో.... తెలియదు. పలు వ్యాపారాలు చేసుకునే వారికి కూడా అక్రిడేషన్ ఉంది అంటే చాలా ఆశ్చర్యం కలుగుతుంది. మీడియా ఇలా అయిపోయింది. అక్రిడేషన్ అడ్డం పెట్టుకొని సమాజంలో వాడు చేసే అక్రమాలు, అన్యాయాలు నిజంగా వార్తలు రాసే జర్నలిస్టులకు అక్రిడేషన్స్ లేకపోవడం చాలా బాధాకరం. నిజమైన జర్నలిస్టులను కాదని ఇలా ఇతర వ్యాపారాలు చేసుకునే వారికి అక్రిడేషన్స్ వస్తున్నాయి అంటే మన మీడియా సంస్థలు, కొందరు లోపాయికారీ వ్యక్తులు  చేస్తున్న తప్పు అని మనం తెలుసుకోవాలి. అలాగే రోడ్ల వెంట, రాజకీయ నాయకుల సభలు - సమావేశాల వద్ద, ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలు వద్ద న్యూస్ కవరేజీకి వచ్చే జర్నలిస్టులను అక్రిడేషన్స్ అడగడం కన్నా కనీసం ఆయా మీడియా సంస్థ జారీ చేసిన గుర్తింపు కార్డును పరిశీలించి వారిని ఆయా కార్యక్రమాలకు అనుమతించడం సున్నితమైన అంశంగా ప్రభుత్వ అధికారులు మరిముఖ్యంగా పోలీసులు గ్రహించాలి.

## 29. వీడియో జర్నలిస్టులు కావాలనుకుంటున్నారా...!!

గతంలో న్యూస్ కవరేజ్ విషయంలో ఎలక్ట్రానిక్ మీడియా స్ట్రింగర్స్‌కి ఎన్నో ఇబ్బందులు ఉండేవి. అప్పట్లో సొంత డబ్బులతో హ్యాండీక్యామ్ కెమెరాలను కొనుగోలు చేసి స్ట్రింగర్స్ న్యూస్ కవరేజీ చేయడం జరిగింది. నాడు హ్యాండ్ క్యామ్స్ కొనుగోలు చేయాలి అంటే 20 వేల నుండి 50వేల రూపాయల లోపు ధర కలిగిన కెమెరాలు కొనుగోలు చేసి స్ట్రింగర్స్ న్యూస్ కవర్ చేసేవారు. చేతిలో అంత విలువైన కెమెరా ఉన్నప్పటికీ ఒక వార్త/వార్తా కథనానికి అవసరమైన వీడియో విజువల్స్, షాట్స్‌పై స్ట్రింగర్స్‌కి పెద్దగా అవగాహన ఉండేది కాదు. పోనీ ఆస్ట్రింగర్స్‌ని అవసరం కొద్దీ వాడుకోవడం, విజువల్స్ షాట్స్ బాగోలేకపోతే ఇష్టానుసారంగా దూషించడం తప్ప కనీసం తమ సంస్థ తరుపున కొన్నిరోజులు శిక్షణ కార్యక్రమం నిర్వహించుదాం అనే ఆలోచన ఎలక్ట్రానిక్ మీడియా సంస్థలకు అప్పుడు లేదు, ఇప్పుడూ లేదు. ఇక అప్పట్లో మొబైల్ ద్వారా షూట్ చేసిన విజువల్స్, షాట్స్ పంపిస్తే స్ట్రింగర్ పోస్ట్ నుండి క్షణాల్లో తొలగించడం జరిగేది. ఇక రాను రాను హ్యాండీక్యామ్ కెమెరాల స్థానంలో మొబైల్ ఫోన్స్ వచ్చాయి. ఇప్పుడు వాటి ద్వారా తీసే విజువల్స్, షాట్స్ టీవీ న్యూస్ చానల్స్‌కి మహా ప్రసాదం అయ్యాయి. మొబైల్స్ ద్వారా తీసే విజువల్స్‌తోనే ఇప్పుడు యూ ట్యూబ్ చానల్స్ ప్రత్యేకమైన న్యూస్ చానల్స్‌గా ఎదుగుతున్నాయి. అప్పట్లో ఎలక్ట్రానిక్ మీడియాలో రిపోర్టర్ హోదా కావాలి అంటే చేతిలో హ్యాండీక్యామ్ కెమెరా ఉండాల్సిందే. లేనిపక్షంలో కెమెరా కొనుగోలు చేసిన సొంత కెమెరా కలిగిన వ్యక్తినే స్ట్రింగర్‌గా ఎలక్ట్రానిక్ మీడియా చానల్స్ అవకాశం కల్పించేవి.

ప్రస్తుతం రిపోర్టర్లుగా కొనసాగుతున్న వ్యక్తులకు మీడియా విజువల్స్, కెమెరా షాట్స్‌పై కొంత అవగాహన కోసం ఈ కథనం. మొబైల్ ఫోన్లు వచ్చాక వీడియో కెమెరాలు, హ్యాండీక్యామ్స్ వాడుక చాలా వరకు తగ్గిపోయింది. ఒకప్పుడు స్ట్రింగర్‌గా పనిచేసే వారిని మొబైల్ ద్వారా విజువల్స్ షూట్ చేసి పంపిస్తే మీడియా సంస్థలు ఏమాత్రం ఉపేక్షించేవి కావు. అప్పట్లో ఎలక్ట్రానిక్ మీడియా విలేకరి అంటే తప్పనిసరిగా చేతిలో హ్యాండీక్యాము కెమెరా ఉండేది. హ్యాండీక్యాం కెమెరాలు ద్వారా విజువల్స్ తీసేందుకు నాటి స్ట్రింగర్స్ నాణ్యమైన విజువల్స్ కోసం చాలా కష్టపడేవారు. ఆ కెమెరాలను క్వాలిటీ విజువల్స్ కోసం కొంతమంది స్ట్రింగర్స్ మాన్యువల్ విధానాన్ని ఉపయోగిస్తే, కొంతమంది స్ట్రింగర్స్ ఆటోమోడ్ విధానాన్ని ఉపయోగించేవారు. ఇలా నాటి కెమెరాలను న్యూస్ కవరేజ్‌కి ఉపయోగించేవారు. అలాగే హాండీ క్యామ్స్ వాడే స్ట్రింగర్స్‌లో కొందరు రిపోర్టర్స్ కెమెరాలను వైట్ బ్యాలెన్స్ చేసుకోవటం, బ్యాక్ గ్రౌండ్ చూసుకోవటం, కవరు చేయబోయే న్యూస్ ఎన్ని రకాల ఫ్రేమ్స్ ద్వారా విజువల్స్ టేకింగ్ చేయాలి, కెమెరా అనుకూలత చూసుకోవడం, కలర్ బార్ చెక్ చేసుకోవటం, వాయిస్ రికార్డ్ చేసేటప్పుడు లోగో ద్వారా వాయిస్ రికార్డ్ అవుతుందా లేదా అని చెక్ చేసుకోవటం ఇలా పలురకాలుగా ఇబ్బందులు ఉండేవి. కానీ ఇప్పుడు మొబైల్స్ రావడంతో కెమెరాలు వాడకం స్ట్రింగర్స్‌లోనైతే బాగాతగ్గింది. చాలావరకు ఇప్పుడు స్ట్రింగర్స్ సెల్‌ఫోన్ల ద్వారానే వీడియోస్ తీయడం జరుగుతుంది. అయితే నాడు స్టింగర్స్ వాడిన హ్యాండికాం కెమెరాల ద్వారా వారు ఇబ్బంది పడినటువంటి పరిస్థితులు ఈనాటి స్ట్రింగర్స్‌కి లేవు. కాకపోతే న్యూస్‌కి అవసరమైన వీడియో క్లిప్పింగ్స్, కెమెరా షాట్స్ ఎలా ఉండాలి, ఎలా ఉంటే న్యూస్ కి ఉపయోగపడతాయి అనే అంశాలు కొన్నిటిని తెలుసుకుందాం.

(1) కెమెరా/మొబైల్ స్థిరంగా పట్టుకోవడం.

(2) బ్యాక్ గ్రౌండ్ చూసుకోవటం.

(3) కెమెరా/మొబైల్ పట్టుకునే విధానం.

(4) వీడియో షాట్స్ –లైటింగ్.

(5) పోర్ట్రైట్ విజువల్స్.

(6) ల్యాండ్ స్కేప్ విజువల్స్.

(7) టిల్ అప్ విజువల్స్.

(8) టిల్ డౌన్ విజువల్స్.

(9) లెఫ్ట్ టూ రైట్ పానింగ్.

(10) రైట్ టు లెఫ్ట్ పానింగ్.

(11) లాంగ్ షాట్.

(12) మిడిల్ షాట్.

(13) క్లోజ్ షాట్.

(14) ఫుల్ ఫ్రేమ్.

(15) బస్ట్ షాట్.

(16) ఏరియల్  వ్యూ.

(17) రన్నింగ్ షాట్స్.

(18) విజువల్ టైమింగ్.

(19) పర్ఫెక్ట్ ఫ్రేమ్.

(20) కెమెరా మూమెంట్స్.

(21) విజువల్ TCR.

(22) క్లోజ్ అప్ షాట్.

(23) గెయిన్ అప్ షాట్స్.

(24) రిఫ్లెక్ట్ షాట్స్.

(25) స్పెషల్ ఎఫెక్ట్స్.

## కెమెరా షాట్స్ వాటి వివరణ

### (1) కెమెరా/మొబైల్ స్థిరంగా పట్టుకోవడం

కెమెరా వాడేది ఎవరైనా కావచ్చు ఏదైనా సంఘటన, కార్యక్రమాలు, ఇతర వీడియో షాట్స్ కెమెరా/మొబైల్‌లో రికార్డు చేసే వ్యక్తులు/జర్నలిస్టులు ప్రధానంగా తమచేతిలో ఉన్న కెమెరాని అటూ- ఇటూ కదల్చకుండా స్థిరంగా పట్టుకోవడం అనేది ఒక మంచి కెమెరామెన్ లక్షణం. కెమెరా/మొబైల్ పట్ల జాగ్రత్త కలిగిన వ్యక్తులు చుట్టుపక్కల ఏమి జరుగుతుంది అనే ఆలోచన కూడా కలిగి ఉంటారు. వీరిలో ప్రధానంగా వీడియో జర్నలిస్టులు మాత్రమే అలా ఉంటారు. అంటే ఒక మంచి కెమెరామెన్‌కి ఇది కూడా ఒక అర్హత అని చెప్పవచ్చు.

### (2) బ్యాక్ గ్రౌండ్ చూసుకోవడం

వీడియో రికార్డ్ చేసే సమయంలో మనం షూట్ చేస్తున్న ఏ కార్యక్రమం అయినా... వీడియో షాట్స్ రికార్డ్ చేస్తున్న సమయంలో బ్యాక్ గ్రౌండ్ అనేది చాలా ముఖ్యం. అలా అని ప్రతి రికార్డింగ్ షాట్స్‌కి బ్యాక్ గ్రౌండ్ ఉంటుందని, ఉండదని చెప్పలేము. ఉదాహరణకు ఒక ప్రాంతంలో ఒక ప్రత్యేక కార్యక్రమం జరుగుతుంది. ఆ కార్యక్రమం ఆడిటోరియం, హాల్‌లో కాకుండా ఔట్ డోర్‌లో జరుగుతుంది అనుకుందాం. కార్యక్రమం నిర్వాహకులు సభావేదిక వెనుక బ్యాక్ గ్రౌండ్‌లో తెరగానీ, క్లాత్‌గానీ, పట్టాగానీ ఏర్పాటు చేయకపోతే కెమెరామెన్ రికార్డ్ చేసే విజువల్స్ నాణ్యతలోపం బాగా ఉంటుంది. మనం కెమెరా ఆ దిశగా ఆన్ చేసి చూస్తే అక్కడ కవరేజీ చేయాల్సిన విజువల్స్ కన్నా కెమెరాలోకి అక్కడ ఉన్న వెలుతురు అంటే బ్యాక్ లైట్, ఆపోజిట్ లైట్ అనేవి మనకు కావలసిన వీడియో షాట్స్‌కి ఇబ్బందిగా ఉంటాయి. కాబట్టి కెమెరామెన్ దిశలు మార్చుకున్నా అక్కడ ఉపయోగం ఉండదు. అందుకు కెమెరాను బట్టి బ్యాక్ గ్రౌండ్ ఆపోజిట్ లైట్ సెట్ చేసుకునే అవకాశం ఉంటుంది. అది సెట్ చేసుకోవటం మంచిది.

## (3) కెమెరా/మొబైల్ పట్టుకునే విధానం

వీడియో షాట్స్ తీసేందుకు ముందుగా కెమెరా పట్టుకోవడం అనేది చాలా ముఖ్యం కెమెరా పట్టుకోవడంతో పాటు కెమెరా ఎలా పట్టుకున్నాం అనేది కూడా మనం పరిశీలించుకోవాలి. కెమెరా అయినా మొబైల్ అయినా సరే మనం చేత్తో పట్టుకున్నప్పుడు ప్రధానంగా కెమెరాలను వేళ్ళతోనే (మొబైల్స్ అయితే) పట్టుకోవడం జరుగుతుంది. అయితే మొబైల్ పట్టుకున్నప్పుడు మన చేతివేళ్ళు కెమెరాఎడ్జ్‌లో మాత్రమే ఉండాలి. అలా కాకుండా చేతివేళ్ళు మొబైల్ కెమెరా లెన్స్‌కి అడ్డంగా పెట్టి తీయడం కరెక్ట్ కాదు. అలాగే మొబైల్ ఫోన్‌కి వాయిస్ రిసీవర్ ఉంటుంది. చేతివేళ్లతో ఆలోచన లేకుండా దానిని కూడా మూసివేసి పట్టుకుంటాం. అంటే మొబైల్ ద్వారా వీడియో షాట్స్ తీసేటప్పుడు మనకు ఈ ఆలోచనలు రావు. చేతివేళ్ళు మొబైల్ కెమెరా లెన్స్‌కి అడ్డు వస్తాయని, వాయిస్ రిసీవర్ మూసి వేస్తాయని గమనించలేము. కాబట్టి వీడియో షాట్స్ తీసేటప్పుడు మొబైల్‌ని ఈ అంశాలు గుర్తుపెట్టుకుని చేతివేళ్లతో జాగ్రత్తగా పట్టుకొని విజువల్స్ తీసుకోవడం మంచి అలవాటు.

## (4) వీడియో షాట్స్- లైటింగ్

మనం వీడియో షాట్స్ తీసేటప్పుడు లైటింగ్ అనేది చాలా చాలా ముఖ్యం లైటింగ్ లేకుండా ఒక మంచి దృశ్యాన్ని షూట్ చేయడం అనేది సాధ్యపడే విషయం కాదు. కాబట్టి కెమెరామెన్ వీడియో షాట్స్‌కి అవసరమైన లైటింగ్ విషయంలో చాలా మెలుకువగా ఉండాలి. లైట్ లేకుండా రాత్రివేళ వీడియో షాట్స్ తీయడం అనేది సాధ్యపడదు. మన దగ్గర ఉన్న మొబైల్ ఫోన్స్ వాటికి ఉన్న లెన్స్ లోపల అమర్చబడినటువంటి లైటింగ్ సెట్ చేసుకునే విధానం వీటినన్నిటినీ పరిశీలిస్తే... మొబైల్ ఫోన్స్ చాలావరకు ఆటోమోడ్ విధానంలో మనకు అవసరమైనటువంటి వీడియో షాట్స్ రికార్డ్ చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. అయితే... లైటింగ్ ప్రతిచోట అందుబాటులో ఉండదు.

కాబట్టి మొబైల్‌లో ఉన్న సెట్టింగ్స్ ఆధారంగా సాధ్యమైన మేరకు మంచి క్వాలిటీ ఇచ్చే వెలుతురు ఉన్న విజువల్స్ మాత్రమే న్యూస్ కోసం కవరేజ్ చేయటం ఒక స్ట్రింగర్ యొక్క మంచి లక్షణం. లైటింగ్ లేని విజువల్స్ ఎంతవరకు మనకు ఉపయోగపడతాయి అనేది కూడా మనం ఆలోచించగలిగి ఉండాలి. ఈ విషయంలో లైటింగ్ అనేది ఎటువంటి కెమెరాలు అయినా సరే చీకటి సవాల్ చేస్తూ మనకు చాలా ఇబ్బందిగా ఉంటుంది. ఇందులో మనం చేయగలిగింది ఏమీ లేదు. లైటింగ్ ఉన్నప్పుడు విజువల్స్ తీసుకోవడం తప్ప లేదా, లైట్  ఏర్పాటు చేసుకోవడం తప్ప మరోమార్గం లేదు.

**(5) పోర్ట్రేట్ మోడ్ విజువల్స్**

ఎలక్ట్రానిక్ మీడియాలో న్యూస్ కవర్ చేసే స్ట్రింగర్స్ మరిముఖ్యంగా గుర్తుపెట్టుకోవాల్సిన అంశం మన దగ్గర ఉన్నటువంటి మొబైల్ ఫోన్స్ ద్వారానే ఇప్పుడు న్యూస్ కవర్ చేస్తున్నాం. అయితే ఇక్కడ మొబైల్ పట్టుకునే విధానం తెలుసుకోవలసిన విషయం ఒకటి ఉంది. మొబైల్ నిలువుగా పెట్టి విజువల్స్ తీయటాన్ని పోర్ట్రైట్ వీడియో విజువల్స్ అని అంటారు. చాలావరకు ఇటువంటి విజువల్స్ న్యూస్ బులెటిన్స్‌లో వాడటం జరగదు. కాబట్టి కెమెరా జర్నలిస్టులు మొబైల్‌ని నిలువుగాపెట్టి విజువల్స్ తీయడం అనేది చాలా వరకు కరెక్ట్ కాదు. ఒకప్పుడైతే ఈ పోర్ట్రైట్ షాట్స్ చాలా వరకు న్యూస్ చానల్స్ వాడేవి కాదు. ఇప్పుడు యూట్యూబ్ ఛానల్ అనేవి కేవలం షాట్స్ అనే వీడియోస్ కోసం మాత్రమే వాడటం జరుగుతుంది. ఇంకో విషయం మీరు వీడియో షాట్స్ ఎలా తీసిన ప్రస్తుతం ఉన్న టెక్నాలజీ ప్రకారం న్యూస్ బులెటిన్స్‌కి అవసరమైన విధంగా వీడియో షాట్స్ కట్ చేసుకోవడం జరుగుతుంది. అయితే ఈ పోట్రేట్ షాట్స్ అనేవి న్యూస్ ప్రాముఖ్యతను బట్టి వాడటం తప్ప, లేదంటే ఈ షాట్స్‌కి విలువ లేదు. కాబట్టి ఇటువంటి షాట్స్ పరిమితులపై స్ట్రింగర్స్ అవగాహన కలిగి  ఉండాలి.

## (6) ల్యాండ్ స్కేప్ విజువల్స్

ల్యాండ్ స్కేప్ అంటే, మనవద్ద ఉన్న మొబైల్ నిలువుగా కాకుండా అడ్డంగా పట్టుకొని జాగ్రత్తగా విజువల్స్ తీయటాన్ని ల్యాండ్ స్కేప్ మోడ్ విజువల్స్ అంటారు. ఎలక్ట్రానిక్ మీడియాలో టీవీ స్క్రీన్‌పై వార్తకి/వార్త కథనానికి సంబంధించిన విజువల్స్ ఫుల్‌ఫ్రేమ్ కవర్ అయితేనే వార్తలు/వార్త కథనాలు చూడటానికి బాగుంటాయి. కాబట్టి ఫుల్ ఫ్రేమ్‌కి కవర్ అయ్యే విజువల్స్ రావాలి అంటే మొబైల్ అడ్డంగా పట్టుకొని తీయడం ద్వారా... కెమెరాలో ఫ్రేమ్ సెంటర్ పాయింట్‌లో సెట్ చేసుకోవడం ద్వారా క్వాలిటీ విజువల్స్ వస్తాయి. దీనినే ల్యాండ్ స్కేప్ అని అనడం జరుగుతుంది. పోర్ట్రైట్ విజువల్స్ ఫుల్ ఫ్రేమ్ లేని కారణంగా అక్కడ ప్రేక్షకులు చూసే విజువల్‌లో నాణ్యత లోపం కనిపిస్తుంది. కాబట్టి ఈ ల్యాండ్ స్కేప్ విధానాన్ని విజువల్స్ తీసే జర్నలిస్టులు అవలంబించి తీరాలి. ఒకరకంగా చెప్పాలంటే ఇది సినిమా తెరపై 35 MM, 70 MM స్క్రీన్‌ల మాదిరి తేడాగా గమనించాలి.

## (7) టిల్ అప్ విజువల్స్

విజువల్స్ తీసే జర్నలిస్టు రాయాలి అనుకున్న వార్తకు అనుగుణంగా విజువల్స్ తీయాలి. ఇక్కడ కెమెరామెన్ గ్రహించాల్సిన విషయం పెద్ద పెద్ద భవనాలు, గోపురాలు వంటివి కవర్ చేయాలంటే అవి ఒక ఫ్రేములో తీసుకోవడం అనేది కొంచెం ఇబ్బందిగా ఉంటుంది. ఇటువంటి అప్పుడు ఒక గోపురాన్ని కవర్ చేయాలి, ఆ గోపురంపై ఉన్న శిల్ప సంపద కూడా కవరేజీలో కనిపించాలి అని భావిస్తే అప్పుడు ఆ గోపురం ఎదురు నిలుచుని గోపురం కింది భాగం ఫ్రేమ్ సెట్ చేసుకొని కెమెరాను నెమ్మదిగా ఫ్రేము కదలకుండా గోపురం వచ్చేలా కెమెరాని పైకి మూవ్ చేయడం ద్వారా తీసే విజువల్ ని టిల్ అప్ అని అంటారు. ఈ విజువల్ ద్వారా గోపురం మొత్తం చూపించడంతోపాటు గోపురంపై ఉన్నటువంటి శిల్ప సంపద కూడా కొంత

మేరకు వీడియోలో ఫోకస్ కాబడుతుంది. అయితే ఇటువంటి విజువల్స్ ఏ సమయంలో తీసుకోవాలి అనేది కూడా కెమెరా ఉపయోగించే వీడియో జర్నలిస్టుకి అవగాహన ఉండాలి.

**(8) టిల్ డౌన్ విజువల్స్**

చేతిలో ఉన్న కెమెరా గాని, మొబైల్ ద్వారా గాని మనకు అవసరమైనటు వంటి విజువల్స్ తీసుకోవాలి అంటే వాటిలో టిల్ డౌన్ విజువల్స్ ఎలా తీసుకోవాలి అసలు టిల్ డౌన్ అంటే ఏమిటి అనేది తెలుసుకుందాం. అదే విధంగా టిల్ అప్ విజువల్స్ టేకింగ్ మాదిరిగానే టిల్ డౌన్ విజువల్స్‌కి కూడా ఒక ప్రత్యేకత ఉంటుంది.

ఒక గోపురంపై ఉన్నటు వంటి శిఖర భాగాన్ని అక్కడ ఉన్న ప్రత్యేకతలను రికార్డు చేస్తూ ఆ విజువల్స్ దేనికి సంబంధించినవి అనేది తెలియజేసేందుకు శిఖరభాగాన్ని ఫ్రేమ్ చేసుకొని షూట్ చేయటం అలాగే అక్కడ సెట్ చేయబడినటువంటి ఫ్రేమ్ ఆధారంగా గోపురం శిఖరభాగం నుండి కెమెరాను మెల్లగా కిందికి మూవ్ చేస్తూ విజువల్ రికార్డ్ చేయడం టిల్ డౌన్ షాట్ అని అంటారు.

**(9) లెఫ్ట్ టూ రైట్ పానింగ్**

న్యూస్ కవరేజీలో ఉన్న కెమెరా జర్నలిస్టు కానీ...ఆ న్యూస్ రాయడానికి కెమెరామెన్ వెంట ఉన్న జర్నలిస్టు కానీ కెమెరా షాట్స్  విషయంలో ఇద్దరు ఒక అవగాహనకు రావాల్సి ఉంటుంది. అవసరమైన విజువల్‌ని కెమెరా ఫ్రేమ్‌లోకి తీసుకోవడం చాలా ముఖ్యం. కాబట్టి వీడియో జర్నలిస్టు తమ జర్నలిస్టుతో మాట్లాడి అవసరమైనటువంటి  విజువల్స్‌పై ఇద్దరూ చర్చించుకుని ముందుగానే డిక్లేర్ చేసుకోవాలి. ఇక వీడియో జర్నలిస్టు తాను తీసే షాట్స్‌లో లెఫ్ట్ టు రైట్ పానింగ్ షార్ట్‌కి కూడా ప్రాముఖ్యత ఇవ్వాలి. ఈ షాట్ అంటే మన చేతుల్లో ఉన్న కెమెరాని అవసరమైనటువంటి ఏరియాపై ఫోకస్ చేస్తూ

ఎడమ ప్రక్కనుంచి కుడి పక్కకు కెమెరాను నెమ్మదిగా జరుపుతూ తీసే విజువల్‌ని లెఫ్ట్ టు రైట్ పానింగ్ షాట్ అని అంటారు. ఈ షాట్ తీసేటప్పుడు మన చేతిలో ఉన్న కెమెరాని ఇష్టానుసారంగా వేగంగా మూవ్ చేయటం సరైన పద్ధతి కాదు. మనం తీయబోయే షాట్ ఎడమ నుంచి కుడి వైపుకు మీడియం లెవెల్‌లో కొంచెం నిదానంగానే కెమెరా మూవ్ చేస్తూ మనకు కావలసిన విజువల్ తీసుకోవడం చేయాలి. వేగం పెంచడం వల్ల విజువల్ నాణ్యత కోల్పోయి బూదరగా కనిపించే అవకాశం ఉంటుంది.

**(10) రైట్ టూ లెఫ్ట్ పానింగ్**

లెఫ్ట్ టు రైట్ పానింగ్ షాట్ ప్రాముఖ్యత ఏమిటో అదే విధంగా రైట్ టు లెఫ్ట్ ప్యానింగ్ షాట్ కూడా వీడియో జర్నలిస్టులు తీయవలసి ఉంటుంది. కెమెరా షాట్స్ నాలుగు విధాలుగా తీయగలిగితే టీవీ స్క్రీన్‌పై ప్లే అవుతున్న వార్తని/ వార్త కథనాన్ని చూడడానికి టీవీ ప్రేక్షకులు ఆసక్తి కనపరుస్తారు. ఇక్కడ చెప్పుకోదగిన మరో విషయం ఏమిటంటే మనిషి కన్ను ఏకధాటిగా ఒకే దృశ్యాన్ని ఎక్కువ సమయం చూడడం అనేది చాలాకష్టం. అలాగే నాణ్యత లేనటువంటి విజువల్స్ చూడటం కూడా మనిషి కంటికి చాలా వరకు ఇబ్బందికరంగా ఉంటుంది. ఏది ఏమైనా కెమెరామెన్ తాను రికార్డు చేసిన విజువల్స్ ద్వారా టీవీ ప్రేక్షకులను టీవీ ముందు నుంచి కదలనివ్వకుండా కట్టిపడేసే విధంగా విజువల్స్ ఉండాలి. అయితే ప్రస్తుతం ఇక్కడ చెప్పబడిన షాట్స్, వీడియో విజువల్స్ టేకింగ్ అనేది స్ట్రింగర్స్‌గా పని చేస్తున్న జర్నలిస్టులను మాత్రమే దృష్టిలో పెట్టుకుని చెప్పడం జరిగింది. ఒక వీడియో జర్నలిస్టు ఒక వార్త/వార్త కథనానికి సంబంధించినటువంటి ఈ విజువల్స్, షాట్స్ అనేవి పాటిస్తే ప్రొఫెషనల్ కెమెరామెన్ అవలంబించే విధానం అని గ్రహించాలి. దీనిపై దృష్టిపెడితే చాలా వరకు మీరు పనిచేసే చానల్స్‌కు మీకు అవసరమైన విజువల్స్‌కి న్యాయం చేసిన కెమెరామెన్‌గా ప్రత్యేక స్థానం దక్కించుకుంటారు.

**(11) లాంగ్ షాట్**

లాంగ్ షాట్ అనగా ఒక ఎత్తైనటువంటి కట్టడాన్ని లేదా ఒక విశాలమైనటు వంటి ప్రాంతాన్ని అవుట్ లుక్ చూపించాలి అంటే ఈ లాంగ్ షాట్‌ని కెమెరామెన్ ఉపయోగించాలి. మనం వీడియో తీయాలి అనుకున్న కట్టడాన్ని, ప్రాంతాన్ని మరేదైనా ఎత్తైన, కొద్దిగా విశాలంగా ఉన్న నిర్మాణాలు, ప్రాంతాలను మనం వీలైనంత వెనకకు వెళ్లి మొబైల్ ఫ్రేమ్‌లో కవర్ చేయాలనుకున్న ప్రాంతం మొత్తం చూపించేందుకు ఈ షాట్ ఉపయోగపడుతుంది. ఈ లాంగ్ షాట్‌ను ఉపయోగిస్తూ సాధ్యమైన మేరకు మనం షూట్ చేయాలనుకున్న ప్రాంతాన్ని మెల్లగా జూమ్ చేసుకుంటూ ఫ్రేమ్ సెట్ చేసుకొని విజువల్ టేకింగ్ చేసుకోవాలి ఎంత లాంగ్ షాట్ అయినప్పటికీ మనం చూపించాలి అనుకున్న ప్రాంతం తప్పనిసరిగా మొబైల్ ఫ్రేమ్‌లో షేక్ కాకుండా జాగ్రత్తగా జూమ్ చేసుకుని కవర్ చేసుకోవటం అనేది ఈ లాంగ్ షాట్ ప్రత్యేకం.

**(12) మిడిల్ షాట్**

ఈ మిడిల్ షాట్ అనేది కూడా దాదాపు లాంగ్ షాట్ మాదిరిగానే ఉంటుంది. అయితే జూమ్ షాట్‌కి లాంగ్ షాట్‌కి మధ్య మనం ఫోకస్ చేయాలనుకున్నటువంటి ప్రాంతాన్ని అటు దూరంగాను, ఇటు దగ్గరగాను కాకుండా మిడిల్ షాట్ అనేది తీసుకోవడం జరుగుతుంది. ఈ షాట్ వలన రాసిన కథనానికి అనుగుణంగా ఈ షాట్‌ను కూడా మనం ఇచ్చే కథనంలో ఎక్కడో ఒకచోట కదానుగుణంగా విజువల్స్ వాడుకోవటానికి బాగా ఉపయోగపడుతుంది. అయితే మిడిల్ షాట్ అనే దానిని కూడా మనం ఒక షాట్‌గా తీసి విజువల్ దగ్గర పెట్టుకోవడంతో అవసరానికి అనుకూలంగా ఈ షాట్ ఉపయోగించుకోవడం జరుగుతుంది.

### (13) క్లోజ్ షాట్

ఈ షాట్ విషయంలో మొబైల్ ద్వారా విజువల్ తీసుకోవడంలో చాలా జాగ్రత్త వహించవలసి ఉంటుంది. ఇక్కడ క్లోజ్ షాట్‌కి–క్లోజప్ షాట్‌కి కొంచెం తేడా ఉంటుంది. మనం ఫోకస్ చేయాలనుకున్నటువంటి ప్రాంతాన్ని ఫ్రేమ్ సెట్ చేసుకుని వీలైనంత దగ్గరగా విజువల్ చూపించటానికి తీసుకున్న వీడియో షాట్‌ని క్లోజ్ షాట్ అని అంటారు. ఇక క్లోజప్ షాట్ విషయానికి వస్తే ఉదాహరణకు సాధ్యమైన మేరకు మనిషి ముఖంలో తల భాగాన్ని కట్ చేస్తూ కంటిపై కనుబొమలు అదే మనిషి ముఖంలో పెదవుల కింది భాగాన్ని గడ్డం కొద్దిగా కట్ చేస్తూ తీసే షాట్‌ని క్లోజప్ షాట్ అని అంటారు. అయితే ఇక్కడ గమనించవలసిన విషయం చాలా వరకు వార్త కథనాలకు అవసరమైనటు వంటిది క్లోజ్ షాట్, క్లోజప్ షాట్ అనేది దాదాపు వార్త కథనాలకు గాని వార్తకుగాని పెద్దగా అవసరం ఉండదు.

### (14) ఫుల్ ఫ్రేమ్

ఫుల్ ఫ్రేమ్ అంటే మనకు కావలసినటువంటి ప్రాంతాన్ని మనం విజువల్ తీస్తునటువంటి మొబైల్‌లో మనం కవర్ చేయాలనుకున్న విజువల్‌ని మొబైల్ స్క్రీన్‌కి మొత్తం కవర్ అయ్యేలా విజువల్ తీసుకోవడానికి ఫుల్ ఫ్రేమ్‌గా చెబుతాం. ఒకరకంగా చెప్పాలి అంటే ఈ ఫుల్ ఫ్రేమ్ షాట్, లాంగ్ షాట్ కాకుండా మిడిల్ షాట్ కాకుండా క్లోజ్ షాట్ కాకుండా మనకు అవసరమైన విధంగా ఫ్రేమ్ మొత్తం దృశ్యం ఫోకస్ అయ్యేలా విజువల్ టేకింగ్ చేయటం ఫుల్ ఫ్రేమ్ అంటారు. వార్త కథనానికి, వార్తకు అనుకూలంగా ఏదైనా ఒక వస్తువుని ఒక భాగాన్ని ప్రత్యేకంగా చూయించటమే ఈ ఫుల్ ఫ్రేమ్ షాట్‌కి అర్థం. సహజంగా ఈ షాట్‌ని ఇన్వెస్టిగేషన్ రిపోర్టింగ్ సమయంలో బాగా ఉపయోగపడుతుంది. అయితే ఇప్పుడు ప్రస్తుతం అందుబాటులో ఉన్న టెక్నాలజీ ప్రకారం ఏ షాట్‌ని ఎలా తీసినా విజువల్‌ని అవసరమైన విధంగా సెట్

చేసుకోవడం కూడా జరుగుతుంది. అంటే కెమెరామెన్ ప్రత్యేకంగా ఒక విభాగాన్ని టార్గెట్ చేసి చూపించాల్సిన అవసరం లేదు. ఆయినప్పటికీ కెమెరామెన్ అనే వ్యక్తి ఫుల్ ఫ్రేమ్ వాడటం వల్ల అవసరానికి అనుగుణంగా నాణ్యమైన విజువల్‌ని కథనంలో చూపించడానికి ఈ షాట్ బాగా ఉపయోగపడుతుంది.

### (15) బస్ట్ షాట్

బస్ట్ షాట్ అనగా సహజంగా ఈ షాట్ ఎక్కువగా ప్రెస్ మీట్, మీట్ ది ప్రెస్‌లలో ఎదుటి వ్యక్తుల వాయిసులు తీసుకునే సమయంలో ఈ షాట్ అవసరం ఏర్పడుతుంది. అయితే బస్ట్ అనగా మనిషి కూర్చుని ఉన్నా, నిలుచుని ఉన్నా ఆ మనిషి యొక్క తల పై భాగంపై కొద్దిగా గ్యాప్ ఇచ్చి గుండె కిందకు పొట్ట పైభాగంకు ఫ్రేమ్ కట్ చేసుకుని తీసుకునే విజువల్‌ని బస్ట్ షాట్ అని అంటాము. ఇది ఒక రకంగా పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలో కనిపించే చిత్రంలా ఉంటుంది. ఈ షాట్ వల్ల ఉపయోగాలు మనిషి ముఖం స్పష్టంగా కనపడటం జరుగుతుంది. మనం ఎదుటి వ్యక్తి వాయిస్ తీసుకునేటప్పుడు మన చానల్ లోగో కూడా కవర్ అవుతుంది దాదాపు ఈ బస్ట్ షాట్ అనేది పలురకాలుగా మనకు వార్త/వార్తా కథనాలలో ఉపయోగపడుతుంది. మరి ముఖ్యంగా గుర్తుపెట్టుకోవాల్సింది మాట్లాడే వ్యక్తిని చూయించాలన్న మన లోగో కనిపించాలన్నా ఆ వ్యక్తిని ఒక క్రమపద్ధతిలో ఫ్రేమ్ సెట్ చేసుకుని తీసుకోవడం ద్వారా టీవీ వీక్షకులకు చూసేందుకు చాలా సౌకర్యవంతంగా ఉంటుంది. ఈ విజువల్ విషయంలో జాగ్రత్త పాటించకపోతే టీవీ వీక్షకులు కొంత ఇబ్బందికరంగా ఫీల్ అవుతారు.

### (16) ఏరియల్ వ్యూ

వార్త/వార్త కథనంలో ఈ ఏరియల్ వ్యూ అనే ది చాలా వరకు వార్తకు ప్రత్యేక విజువల్‌గా ఉంటుంది. ఈ విజువల్ మనం చూయించగలిగితే టివి

వీక్షకులు మనసులో కొంత ఉత్తేజితులుగా మారతారు. ఒక ఏరియాలో జరిగినటువంటి సంఘటనను ఒక ప్రాంతానికి చెందిన కథనాలను మనం రాసినప్పుడు దానికి సంబంధించినటువంటి విజువల్స్ ఛానల్ వీక్షకులకు చూపించాలి అంటే ఆ ప్రాంతం యొక్క ఏరియల్ వ్యూ అనేది కథనంలో ఒక ఉపోద్ఘాతంలా ప్రేక్షకునికి అర్థం అవుతుంది. ఎక్కువగా ఈ షాట్ ప్రత్యేక కథనాలలో చూయించగలిగి ఉండాలి. ఒక నగరాన్ని ఒక గ్రామాన్ని, ఒక ప్రత్యేకమైన ప్రాంతాలను ఫోకస్ చేసి చూపించడంలో భాగంగా అక్కడ ఉన్నటువంటి ఎత్తయిన ప్రాంతాల పైకి ఎక్కి, చేతిలో ఉన్న మొబైల్ ద్వారా విజువల్స్ తీసుకోవడాన్ని "ఏరియల్ వ్యూ" షాట్ అని అంటారు. సహజంగా ఈ షాట్ కోసం గ్రామాలలోగాని, పట్టణాలలోగాని, ఎత్తుగా ఉండే కట్టడాలు, కొండ ప్రాంతాలు వంటి వాటిపైకి ఎక్కి, లెఫ్ట్ టూ రైట్ పానింగ్, రైట్ టు లెఫ్ట్ పానింగ్ చేయగలిగినంతవరకు క్లోజ్ షాట్ వంటి విజువల్స్ తీసుకోవడం ఏరియల్ వ్యూ షాట్స్‌గా చెప్పటం జరుగుతుంది. సహజంగా మనం చూస్తూ ఉంటాం ఏదైనా ఏరియాలో వరదలు, ముంపు వంటి సమస్యలు వచ్చినప్పుడు రాజకీయ నాయకులు ప్రధానంగా సీఎం వంటి వారు ప్రత్యేక హెలికాప్టర్‌లో ఏరియల్ సర్వే నిర్వహించారు అనే మాట వింటూ ఉంటాము. సాధ్యమైనంత ఎత్తు అయినటువంటి ప్రాంతం నుంచి మనం కింది ప్రాంతాలను గమనిస్తే పరిస్థితులు ఎలా ఉన్నాయి అనేది కొంత మేరకు అవగాహన జరుగుతుంది. ఆ కారణంగానే ఈ ఏరియల్ సర్వే జరుగుతుంది అదే విధంగా మనం కూడా వార్తకు/వార్తా కథనాలకు అనుగుణంగా ఛానల్ వీక్షకులను ఆకట్టుకునేందుకు ఏరియల్ వ్యూ షాట్ అనేది బాగా ఉపయోగపడుతుంది.

### (17) రన్నింగ్ షాట్

ఈ రన్నింగ్ షాట్ అనేవి ఛానల్ వీక్షకులకు చూసేందుకు బాగుంటాయి కానీ వీటిని టేకింగ్ చేసిన కెమెరామెన్స్ చాలా ఇబ్బందులకు గురవుతారు.

సహజంగా ఓ మంత్రి, ప్రముఖులు విఐపి, పలువురు సెలబ్రిటీలు వెళ్ళే వాహనాల కాన్వాయిలను కవర్ చేయాలంటే కెమెరామెన్ ఆయా వాహన శ్రేణిలను వెంటాడవల్సి ఉంటుంది. ఆ సమయంలో కెమెరామెన్ కెమెరాను చెక్ చేస్తూ, కెమెరా ఫ్రేమ్ సెట్ చేసుకొని వాటిని వెంటాడుతూ కెమెరాలో బంధించటం ప్రమాదంతో కూడుకున్న పని అయినప్పటికీ కెమెరామెన్ సాహసం చేసి మనకు ఆ విజువల్స్ అందించటం జరుగుతుంది. అలాగే రోడ్డు ప్రక్కన ఉన్నటువంటి ప్రత్యేకమైన వాటిని కవర్ చేయటం కోసం కూడా రన్నింగ్ షాట్స్ ఉపయోగపడతాయి. ఈ షాట్స్ విషయంలో కూడా మొబైల్ కెమెరామెన్ మంచి జాగ్రత్తలు తీసుకోవాలి ఇక్కడ మనం చూయించాల నుకున్నటువంటి ఏరియా జూమ్ చేసి చూపిస్తే రన్నింగ్ షాట్స్‌లో బ్లర్ అయిపోతాయి. కాబట్టి కొద్దిగా వైడ్ షాట్స్‌గా ఈ రన్నింగ్ షాట్స్ తీసుకోవడం మంచిది. ఈ రన్నింగ్ షాట్స్ విషయంలో కెమెరామెన్ తప్పక పాటించవలసిన విషయం విజువల్స్ బ్లర్ కాకుండా చూసుకోవడం కెమెరామెన్ భాధ్యత.

**(18) విజువల్ టైమింగ్**

విజువల్ టైమింగ్ అనేది వీడియో ఎడిటింగ్, కెమెరామెన్ మధ్య సంభందం కలిగి ఉంటుంది. వార్తకు/వార్తా కథనానికి అవసరమైన విజువల్స్ తీయాల్సిన భాధ్యత మొత్తం కెమెరామెన్ పైనే ఉంటుంది. ఈ విషయంలో కెమెరామెన్ ఎంత కష్టపడినా, ఎన్ని విజువల్స్ తీసినా, ఎలా తీసినా విజువల్ టైమింగ్ అనేది పాటించకపోతే కెమెరామెన్ కష్టం అంతా వృధా అయిపోవడంతో పాటు విజువల్‌పరంగా మనం ఆ వార్తను/వార్తా కథనాన్ని కిల్ చేసేసినట్లే. అయితే ఇక్కడ ప్రధానంగా తెలుసుకోవలసిన అంశం ఏమిటంటే జరుగుతున్నటువంటి సంఘటనలు గాని, సమావేశాలు కానీ, ఏ

కార్యక్రమమైనా సరే మన మొబైల్ ద్వారా తీసుకునే టువంటి విజువల్ కనీసం కట్ షాట్స్ రూపంలో ఒక్కో షాట్ 10 సెకండ్స్ ఉండాలి. కొందరు మొబైల్ విజువల్ టేకర్స్ రెండు సెకండ్లు, మూడు సెకండ్లు నాలుగైదు సెకండ్ల నిడివి గల విజువల్స్ తీసుకొని చాలా మంది ఇక పని అయిపోయింది అనుకుంటారు. దీని వలన ప్రాబ్లం ఎలా ఉంటదంటే రెండు సెకండ్లు, నాలుగు సెకండ్లు లోపు తీసిన విజువల్స్ ఏవైనా సరే వీడియో ఎడిటింగ్ చేసే సమయంలో కనీసం వీడియోని కట్ చేసుకోవాలన్న, లేదు అదే వీడియో షాట్‌ని పెంచుకోవాలన్న ఎడిటింగ్ చేసే వ్యక్తులకు చాలా ఇబ్బందికరంగా ఉంటుంది. ఎడిటింగ్ చేసే వ్యక్తులు సహనం కోల్పోయే పరిస్థితులు ఉంటాయి. ఒక కథనానికి అవసరమైన విజువల్స్ పూర్తి చేయడానికి కూడా అవకాశం లేని పరిస్థితులు ఏర్పడతాయి. మొత్తంగా చెప్పాలంటే విజువల్స్ ఎన్ని ఉన్నా ఉపయోగం లేని పరిస్థితులు ఎదురవుతాయి. కాబట్టి కెమెరామెన్ విజువల్స్ తీసుకునేటప్పుడు ఏ విజువల్ అయినా సరే కనీసం 10 సెకండ్లు తీసుకోవడం ద్వారా ఉపయోగమే కాని నష్టాలేమి ఉండవు. కెమెరామెన్ అనే వ్యక్తి విజువల్స్ టైమింగ్ విషయంలో ఇటువంటి జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలి.

## (19) పరఫెక్టు ఫ్రేమ్

కెమెరామెన్ అనే వ్యక్తి ఏదైనా ఒక విజువల్ తీయాల్సి వచ్చినప్పుడు మొబైల్ ఆన్ చేసేముందు, అక్కడ వీడియో తీయాల్సిన అవసరం మనకు అనుకూలంగా ఉందా....లేదా....అనేది అన్ని విధాలా ఓ ఆలోచనకు రావాలి. అంటే లైటింగ్, ఎత్తు-పల్లాలు, ఎటు నుండి ఏ యాంగిల్, మనం తీయబోయే షాట్ అంతా క్లియర్‌గా ఉంది అనుకున్న తరువాత షాట్ ఓకే చేయడాన్ని ఫరఫెక్ట్ షాట్‌గా చెబుతారు.

## (20) కెమెరా మూమెంట్స్

కెమెరా మూమెంట్స్ అనగా కెమెరాకు ప్రత్యేకంగా ఏ విధమైన కదలికలు ఉండవు. కానీ మనం చిత్రీకరిస్తున్న ఏ కార్యక్రమమైనా మధ్య, మధ్యలో కవర్ చేసుకోవాల్సిన అవసరం ఉంటే మూమెంట్స్ (కదలికలు)పై మనం దృష్టి సారించాలి. ఉదాహరణకు ఓ సీఎం మహాసభ కవరేజిలో ఉన్న మనం, అక్కడ సభాప్రాంగణంలోకి సీఎం ప్రవేశించే విజువల్స్, సభా ప్రాంగణంలో ప్రజల కదలికలు, ప్రజలు స్పందన, చిన్న చిన్న నిరసన ప్రదర్శనలు, ప్ల కార్డ్స్ ప్రదర్శిస్తూ నిలుచున్న వ్యక్తులు ఇలా పబ్లిక్ మీటింగ్సలలో కెమెరామెన్స్ యాక్టివ్‌గా ఉండాలి. అవసరం అనుకున్న సమయంలో కెమెరా కదలికలు మార్చుకోవాలి. ఒకవేళ కెమెరా అనేది ట్రై పాడ్‌పై ఉంటే అవసరమైనరీతిలో కెమెరా కదలికలు ఉన్నపళంగా మార్చుకోవడం కొంచెం ఇబ్బంది కలిగిస్తుంది.

## (21) విజువల్ TCR

జువల్ TCR అంటే ఇది కొంత ఆశ్చర్యంగా అనిపించేస్తుంది. ఇది చాలామంది కెమెరామెన్స్‌కి, జర్నలిస్టులకు కూడా తెలియని పదమే... అయితే మనం తీసిన విజువల్స్‌లో ప్రత్యేక భాగాన్ని, ఓ గుర్తింపు కలిగిన సన్నివేశాన్ని రివైండ్, ఫార్వార్డ్ చేసుకుని చూడడానికి, ఎడిటింగ్‌లో అవసరం లేని రికార్డ్ కాబడిన సన్నివేశాన్ని తొలవించాలి లేదా ఉపయోగించాలి అనుకున్నప్పుడు విజువల్ TCR అనేది ఉపయోగం ఉంటుంది. ఇక TCR అనే పదానికి అర్థం (టైం కోడ్ రికార్డర్) అనగా మన కెమెరాలో రికార్డ్ కాబడుతున్న దృశ్యాలను స్క్రీన్‌పై రికార్డ్ అవుతున్న అంకెలు సెకెండ్స్, నిమిషాలు, గంటలు ఇలా రికార్డింగ్ అయ్యే అంకెలను టైం కోడ్ రికార్డర్ అంటారు. దీనిని గమనిస్తూ మనకు అవసరమైన నిడివిలో వీడియో రికార్డ్ చేసుకోవచ్చు.

## (22) క్లోజ్ అప్ షాట్

క్లోజ్ అప్ షాట్ అనగానే ఇది కూడా అందరికి తెలిసిన షాట్. (క్లోజ్ అప్ షాట్స్) వివరణలోకి వెళితే ఈ రెండు షాట్స్ ఒకలా అనిపించినా ఉన్న చిన్న తేడాని గమనించండి. ఇక మనిషిని ఒక పాస్‌పోర్ట్ సైజు కన్నా మరింత దగ్గరగా (క్లోజ్)గా తీసే విజువల్స్‌ని క్లోజ్ ఆప్ షాట్ అవుతుంది. అనగా పాస్ పోర్ట్ సైజుని మరింత కుదించాల్సి వస్తే...అంటే కేవలం ముఖంలో తలపై జుట్టు, గడ్డం అంచుగా కట్ చేసి క్లోజ్‌గా తీసే షాట్స్ క్లోజ్ అప్ షాట్స్‌గా తీయడం జరుగుతుంది.

## (23) గెయిన్ అప్ షాట్స్

గెయిన్ అప్ షాట్స్ అంటే వీటివల్ల పెద్ద ఉపయోగం లేదు. ఇలాంటి విజువల్స్ రికార్డ్ చేసి అనంతరం రీప్లే చేసి చూస్తే ఆ వీడియోలో ఉన్న దృశ్యాలు కొంత కాంతివంతంగా కదులుతున్నట్లు కనిపిస్తాయి. ఈ విధమైన దృశ్యాలు వార్తా విజువల్స్‌కి పనికిరావు. ఒక రకంగా చెప్పాలి అంటే డిస్కో లైట్స్ ఎఫెక్ట్ వలే ఉంటాయి. ఈ షాట్ అవగాహన కోసం రాయడం జరిగింది తప్ప ప్రత్యేకం ఏమీ కాదు. వార్తలు/వార్తా కథనాలకు స్పెషల్‌గా ఉంటుంది అని కూడా ఈ విధమైన షాట్స్ ఉపయోగించరాదు.

## (24) రిఫ్లెక్ట్ షాట్స్

రిఫ్లెక్ట్ షాట్స్ అనేవి కూడా ఒక ఖచ్చితమైన షాట్‌గా చెప్పలేం. ఇక్కడ మనం తీయాలి అనుకున్న దృశ్యాలతో పాటు కెమెరాలోకి అనవసరమైన లైటింగ్ వచ్చి చేరుతుంది. దీనివల్ల విజువల్ అనేది చూసేందుకు అస్పష్టంగా కనిపిస్తుంది. ఈ విజువల్ కూడా వార్తలు/వార్తా కథనాలకు పనికిరావు. ఎండకు ఎదురుగా కెమెరా ఉంచి లైట్ ఫోకస్ అయ్యేలా తీసే విజువల్స్ ఎండవేడిమి, ఎండాకాలం ప్రజల ఇబ్బందులు చెప్పేందుకు స్పెషల్‌గా తీసి స్టోరీలో చూయించాలనే ప్రయత్నం చేసినా, కెమెరా లెన్స్‌కు ఇబ్బంది ఉంటుంది.

## (25) స్పెషల్ ఎఫెక్ట్స్

స్పెషల్ ఎఫెక్ట్స్ అనేవి దాదాపు ఏ మాత్రం కెమెరా ద్వారా రికార్డ్ చేసేవి కాదు. ఇవన్నీ ఎడిటింగ్ చేయు క్రమంలో తగిన విధంగా ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌లను కలిగివున్న వీడియో ఎడిటర్స్ చేసే పని.

ఇప్పటివరకు తెలుసుకున్న ఈ వీడియో షాట్స్ అన్నీ తెలుసుకోగలిగితే చాలా వరకు మీడియారంగంలో కెమెరా జర్నలిస్టులుగా రాణించే అవకాశం బాగా ఉంది. ఈ షాట్స్ వివరణ అంతా ప్రొఫెషనల్‌గా మీకు అందించడం జరిగింది. అలాగే న్యూస్ చానల్స్‌కి ఏ విధమైన వీడియో విజువల్స్ అవసరం ఉంటుంది అనే కోణంలోనే మీకు అందించాను. అలాగే ఒకప్పటిలా భుజాలపై మోసే కెమెరాలు, చేతిలో ఇమిడిపోయే హ్యాండీ క్యామ్స్‌ని చిన్న, చిన్న విలేకరులు అయితే ఉపయోగించడంలేదు. ఇప్పుడు అంతా మొబైల్ క్యామ్స్ ద్వారానే విజువల్స్ చిత్రీకరణ జరుగుతుంది. ఇక్కడ ఇవ్వబడిన వీడియో షాట్స్ వివరణ అంతా ఎలక్ట్రానిక్ మీడియా రంగంలో ఉపయోగించే షాట్స్ గురించి రాయడం జరిగిందని పాఠకులు గ్రహించాలి.

# 30. ఒక జర్నలిస్ట్ గా రైతుల కోసం మనం మన పాత్ర

**భా**రతదేశంలో ప్రజలు ఇప్పటికీ వ్యవసాయం చేస్తూ, అదే జీవనాధారంగా బ్రతుకుచున్నారు. ఇక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్నపూర్ణగా పేరొందిందంటే దీనికి కారణం వ్యవసాయం చేస్తున్నవారు ఇక్కడ కూడా ఎక్కువగా ఉండటమే.

ఇక కాలం మారింది, ప్రజల జీవన విధానాలు మారిపోయాయి. భూమి తల్లిని నమ్ముకుని, కమ్మని మట్టివాసనలు పీల్చుకుని, భీళ్ళుదున్ని, సాళ్లుతీసి, పంటచేలల్లో... పైరుగాలుల్లో స్వేదతీరుతూ, నిత్యం కన్నతల్లి లాంటి పొలం ఒడిలో నెత్తుటిచుక్కలను చెమటచుక్కలుగా మారుస్తూ దేశ ప్రజలకు కడుపునిండా అన్నం పెడుతున్న రైతు అప్పటికీ, ఇప్పటికీ దగాపడుతూనే ఉన్నాడు. తనకు సంభవించిన పంటభూముల విషయంలో కష్టంవస్తే చెప్పుకునేందుకు వినేవాడు లేడు. రైతన్నల భూములపై రియల్ ఎస్టేట్ రంగం కబ్జాలపేరిట రాటుతేలిపోయింది. మరోప్రక్క రైతన్నల పొలాల్లో అక్రమంగా వెంచర్లువేసి వారికళ్ళల్లో వెలుగులు లేకుండా వారిబ్రతుకులను చీకటి గృహాల్లో బందీలుగా మార్చే వినాశనశక్తులు పచ్చనిభూములపై కబ్జాల నృత్యం సాగిస్తున్నాయి.

దీనికి కారణం ప్రజా స్వామ్యాన్ని నిటారుగా నిలబెట్టలేని కొంతమంది అజ్ఞానాంధకారంలో ఉన్న జర్నలిస్టులే దీనికి ప్రధాన కారణం. దేనికంటే నేడు జర్నలిజంలో ఉన్న జర్నలిస్టులకు కొందరికి రైతుసమస్యలు పట్టవు. ఒకవేళ వారిసమస్యల్లో భూములకు చెందినవే... అయితే, అవి వినే జర్నలిస్టులకు ఆ రైతులు చెప్పే పొలాల వివరాలు, రైతుల పొలంభాష, రైతులు చెప్పే రెవిన్యూ కొలతలు, లెక్కలు, భూములకు చెందిన పదాలు, వాఖ్యలు

ఒక్కటి బుర్రకు ఎక్కితే చాలు రైతు అనేవాళ్ళకు చాలా ధైర్యం ఉంటుంది. అయితే ఇక్కడ రచయితగా నేను చెప్పదలుచుకున్నది ఒకటి. నూతనంగా జర్నలిజంలోకి వచ్చేవారికి, ఇప్పటికే మీడియారంగంలో ఉన్నవారికి కనీసం రైతు సమస్యలపై మీకు అవగాహన కోసం ఈ చాప్టర్ రాయడం జరిగింది. ఇంకా చెప్పాలి అంటే ఈ చాప్టర్ చదవడం ద్వారా జర్నలిస్టులుగా మీకు కొద్దిగా జ్ఞానం అందుతుంది. రైతులను, రెవిన్యూ వారిని కలిసి మాట్లాడటం, అక్కడ సమస్యలు తెలుసుకోవడం వల్ల జ్ఞానంతో పాటు విజ్ఞానం పెరుగుతుంది. న్యాయంగా ఒకరైతు సమస్య తీరిస్తే, వందమందికి అన్నంపెట్టిన వారిలో రైతుతోపాటు ఒక గొప్ప జర్నలిస్ట్‌గా మనం భాగస్వామ్యం కలిగి ఉండాలి. అంతటి బాధ్యత అనేది మనపై ఉందని మన జర్నలిస్టులు గ్రహించాలి.

వ్యవసాయ భూమికి సంబందించిన రెవిన్యూ టెక్నికల్ పదాలు.

**(1) గ్రామ కంఠం**

గ్రామంలో నివసించేందుకు కేటాయించిన భూమిని గ్రామ కంఠం అంటారు. ఇది గ్రామానికి చెందిన ఉమ్మడి స్థలం.ఇందులో ప్రభుత్వ సమావేశాలు, సభలు కూడా ఏర్పాటు చేసుకోవచ్చు. గ్రామ కంఠం భూ వివరాలు పంచాయతీ రికార్డుల్లో ఉంటాయి.

**(2) అసైన్డ్‌భూమి**

భూమిలేని నిరుపేదలు సాగు చేసుకునేందుకు, ఇండ్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం మంజూరు చేసిన భూమి. దీనిని వారసత్వ సంపదగా అనుభవించాల్సిందే తప్ప ఇతరులకు అమ్మడం, బదలాయించడం అనేది కుదరదు.

**(3) ఆయకట్టు**

ఒక నీటి వనరు కింద సాగయ్యే భూమి మొత్తం విస్తీర్ణాన్ని ఆయకట్టు అంటారు.

**(4) బంజరు భూమి (బంచరామి)**

గ్రామం, మండల పరిధిలో ఖాళీగా ఉండి ప్రజావసరాల కోసం ప్రభుత్వం నిర్దేశించిన భూమి. దీనిని రెవెన్యూ రికార్డుల్లో ప్రత్యేక గుర్తులతో సూచిస్తారు.

**(5) అగ్రహారం**

పూర్వకాలంలో బ్రాహ్మణులకు శిస్తు లేకుండా తక్కువ శిస్తుతో ఇనాంగా ఇచ్చిన గ్రామం లేదా అందులోని కొంతభాగాన్ని అగ్రహారం అంటారు.

**(6) దేవళ్ ఇనాం**

దేవాలయ ఇనాం భూమి. దేవాలయాల నిర్వహణ కోసం పూజారుల పేరునగానీ, దేవాలయం పేరున కేటాయించిన భూమి.

**(7) అడంగల్ (పహాణీ)**

గ్రామంలోని సాగుభూముల వివరాలు నమోదు చేసే రిజిస్టర్‌ను అడంగల్ (పహాణీ) అంటారు. దీనిని ఆంధ్ర రాష్ట్రంలో "అడంగల్" అనీ, తెలంగాణలో "పహాణీ" అని పిలుస్తారు. భూమికి సంబంధించి చరిత్ర మొత్తం ఇందులో ఉంటుంది. భూముల కొనుగోలు, అమ్మకాలు, సాగు చేస్తున్న పంట వివరాలు ఎప్పటికపుడు ఇందులో నమోదు చేస్తారు.

**(8) తరి.** సాగు భూమి

**(9) ఖుష్కీ.** మెట్ట ప్రాంతం, అనగా సాగునీరు అందుబాటులో లేకుండా వర్షాధారంగా పంటలు పండించుకునే భూములు ఉన్న ప్రాంతాలను మెట్ట భూములుగా పిలుస్తారు.

**(10) గెట్టు**

గ్రామాలలో ఇళ్ళు వాటికి నాలుగు ప్రక్కల హద్దులు ఎలా ఉంటాయో, అదే విధంగా ఒక ప్రాంతం లో ఉన్న పంట పొలాల్లో కూడా ఎవరి పొలానికి వారు పొలం చుట్టూ హద్దులు ఏర్పాటు చేసుకుంటారు. వీటినే పొలం గట్లు, గెట్లు, హద్దులు అని పిలుస్తారు.

**(11) కౌలుదారు, కౌలు పొలం**

ఒక రకంగా భూమి యజమాని నుండి ఏడాదికి కొంత నగదు చెల్లించి, కొంత భూమిని రైతు పంటను సాగు చేసుకుని పంటను మాత్రమే అనుభవించే హక్కుని కౌలుదారు, కౌలు రైతు, కౌలు పొలం అని పిలుస్తారు.

**(12) కమతం.** భూమి విస్తీర్ణం, అనగా భూమి యొక్క కొలతలు, పంటపొలాల భూ భాగాలను కమతం, కమతాలు అని పిలుస్తారు.

**(13) ఇలాకా** ఒక ప్రాంతం మొత్తాన్ని కలిపి ఇలాకా అంటారు.

**(14) ఇనాం** సేవలను గుర్తించి ప్రభుత్వం ఇచ్చే భూమి.

**(15) బాలోతా ఇనాం**

భూమిలేని నిరుపేద దళితులకు ప్రభుత్వం ఇచ్చే భూమి

**(16) సర్ఫేఖాస్** నిజాం నవాబు సొంత భూమి

**(17) సీలింగ్** భూ గరిష్ఠ పరిమితి

**(18) సర్వే నంబర్** భూముల గుర్తింపు కోసం కేటాయించేది

**(19) నక్షా** భూముల వివరాలు తెలిపే చిత్రపటం

**(20) కబ్జాదార్**

భూమిని తన ఆధీనంలో ఉంచుకుని అనుభవించే వ్యక్తి.

**(21) ఎన్‌కంబరెన్స్ సర్టిఫికెట్ (ఈసీ)**

భూ స్వరూపాన్ని తెలియజేసే ధ్రువీకరణ పత్రం. 32 ఏళ్లలోపు ఓ సర్వే నంబర్ భూమికి జరిగిన లావాదేవీలను తెలియజేసే దాన్ని ఈసీ అంటారు.

**(22) ఫీల్డ్ మెజర్‌మెంట్ (ఎఫ్ఎంబి) బుక్**

దీనినే ఎఫ్.ఎం.బీ, టీపన్ అని కూడా అంటారు. గ్రామ రెవెన్యూ రికార్డుల్లో ఎఫ్.ఎం.బీ, ఒక భాగం. ఇందులో గ్రామంలోని అన్ని సర్వే నంబర్లు, పట్టాలు, కొలతలు ఉంటాయి.

**(23) బందోబస్తు**

వ్యవసాయ భూములను సర్వే చేసి, వర్గీకరణ చేయడాన్ని బందోబస్తు అంటారు.

**(24) బి మెమో**

ప్రభుత్వ భూమిని ఆక్రమించుకుని సాగు చేసుకుంటున్న వ్యక్తి శిస్తు, జరిమానా చెల్లించాలని ఆదేశించే నోటీస్‌ను బీ మెమో అంటారు.

**(25) పోరంబోకు**

భూములపై సర్వే చేసే నాటికి సేద్యానికి పనికిరాకుండా ఉన్న భూములు. ఇది కూడా ప్రభుత్వ భూమే.

**(26) ఫైసల్ పట్టీ** బదిలీ రిజిస్టర్

**(27) చౌఫస్లా**

ఒక రెవెన్యూ గ్రామంలో ఒక రైతుకు ఉన్న వేర్వేరు సర్వేనంబర్ల భూముల పన్ను ముదింపు రికార్డు.

**(28) డైగ్లాట్**

తెలుగు, ఇంగ్లీషు భాషల్లో ముద్రించిన శాశ్వత ఏ-రిజిస్టర్.

**(29) విరాసత్/ఫౌతి**

భూ యజమాని చనిపోయిన తర్వాత అతడి వారసులకు భూమి హక్కులు కల్పించడం.

**(30) కాస్తు** సాగు చేయడం

**(31) మింజుములే** మొత్తం భూమి.

**(32) మార్ట్‌గేజ్** రుణం కోసం భూమిని కుదవపెట్టడం.

**(33) మోకా** క్షేత్రస్థాయి పరిశీలన (స్పాట్‌ఇన్‌స్పెక్షన్).

**(34) పట్టాదారు పాస్ పుస్తకం**

రైతుకు ఉన్న భూమి హక్కులను తెలియజేసే పుస్తకం.

**(35) టైటిల్ డీడ్**

భూ హక్కు దస్తావేజు, దీనిపై ఆర్డీవో సంతకం ఉంటుంది.

**(36) ఆర్వోఆర్ (రికార్డ్స్ ఆఫ్ రైట్స్)**

భూమి యాజమాన్య హక్కుల రిజిస్టర్.

**(37) ఆర్ఎస్సార్**

రీ సెటిల్‌మెంట్ రిజిస్టర్ లేదా శాశ్వత ఏ- రిజిస్టర్.

**(39) పర్మినెంట్ రిజిస్టర్**

సర్వే నంబర్ల వారీగా భూమి శిస్తులను నిర్ణయించే రిజిస్టర్. సేత్వార్ స్థానంలో దీన్ని ప్రవేశ పెట్టారు.

**(40) సేత్వార్**

రెవెన్యూ గ్రామాల వారీగా మొదటిసారి చేసిన భూమి సర్వే వివరాలు, పట్టాదారుల వివరాలు తెలిపే రిజిస్టర్. ఇది 1953 దాకా అమలులో ఉంది. తర్వాత ఖాస్రా పహాణీ అందుబాటులోకి వచ్చింది.

**(41) సాదాబైనామా**

భూ క్రయ, విక్రయాలకు సంబంధించి తెల్లకాగితంపై రాసుకొనే ఒప్పంద పత్రం.

**(42) దస్తావేజు**

భూముల కొనుగోళ్లు, అమ్మకాలు, కౌలుకు ఇవ్వడం లాంటి ఇతరత్ర లావాదేవీలను తెలియజేసే పత్రం.

**(43) ఎకరం**

భూమి విస్తీర్ణం కొలమానం. 4840 చదరపు గజాల స్థలంగానీ, 100 సెంట్లు (ఒక సెంటుకు 48.4 గజాలు) గానీ, 40 గుంటలు (ఒక

గుంటకు 121 గజాలు)ను ఎకరం అంటారు. ఆంధ్రా ప్రాంతంలో సెంటు, తెలంగాణలో గుంట అని అంటారు.

**(44) అబి** వానకాలం పంట.

**(45) ఆబాది** గ్రామకంఠంలోని గృహాలు లేదా నివాస స్థలాలు.

**(46) అసైన్‌మెంట్** ప్రత్యేకంగాకేటాయంచిన భూమి.

**(47) శిఖం** చెరువు నీటి నిల్వ ఉండే ఏరియా విస్తీర్ణం

**(48) బేవార్స్**

హక్కుదారు ఎవరో తెలియకపోతే దాన్ని బేవార్స్ భూమి అంటారు.

**(49) దో ఫసల్** రెండు పంటలు పండే భూమి.

**(50) ఫసలీ**

జులై 1నుంచి 12 నెలల కాలన్ని ఫసలీ అంటారు.

**(51) నాలా** వ్యవసాయేతర భూమి

**(52) ఇస్తిఫా భూమి**

పట్టదారు స్వచ్ఛందంగా ప్రభుత్వపరం చేసిన భూమి.

**(53) ఇనాం దస్తుర్‌దాన్** పొగడ్తలకు మెచ్చి ఇచ్చే భూమి.

**(54) ఖాస్రాపహానీ**

ఉమ్మడి కుటుంబంలో ఒకవ్యక్తి పేరుమీద ఉన్న భూ రికార్డులను మార్పు చేస్తూ భూమి పట్టా కల్పించిన పహాణీ.

**(55) గైరాన్** సామాజిక పోరంబోకు.

**(56) యేక్‌రార్‌నామా**

ఇరు గ్రామాల పెద్దల నుంచి సర్వేయర్ తీసుకునే గ్రామాల ఒప్పందం.

# సంబంధిత గ్రంథ పట్టిక


(1) "దళిత జర్నలిజం" డాక్టర్ జి.కె.డి ప్రసాద్

(2) "చరిత్రకెక్కిన మహనీయులు జీవిత కథలు' పి. రాజేశ్వరరావు సంకలనం.

(3) జర్నలిస్టుల నైతిక ప్రవర్తనా నియమావళి ప్రెస్ కౌన్సిల్.

(4) మంచి జర్నలిస్ట్ కావాలంటే.... బూదరాజు రాధాకృష్ణ.

(5) తెలుగు సాహిత్య చరిత్ర, ప్రొఫెసర్ వెలమల సిమ్మన్న.

(6) పత్రికా రచన పరిచయ విశేషాలు. డాక్టర్ గజ్జా యోహాను బాబు.

(7) తెలుగు దినపత్రికల సాహిత్య సేవ. డాక్టర్ కె.రామదాస్.



MALAPATNAM TRUST
HOPE FOR ALL



మంత్రి శ్రీ నారా లోకేష్ గారితో ఈపూరి రాజారత్నం & మంగళగిరి జర్నలిస్టులు

EPURIS TV18



ఈపూరి రాజారత్నం ఫ్యామిలీ



రచయిత ప్రొఫైల్ :

## ఈపూరి రాజారత్నం

M.A., (Ph.D.) in Journalism

తల్లిదండ్రులు : ఈపూరి ఫిలేమోన్ (సబ్ - పోస్టుమాస్టర్)
" సరోజిని దేవి

భార్య : అనూరాధ

కుమారులు : రత్నశేఖర్, రాజశేఖర్

☆ వృత్తి : ఫ్రీలాన్స్ జర్నలిస్టు, తెలుగు కంటెంట్ రైటర్

☆ అనుభవాలు : ఫోటోగ్రఫీలో 8సం॥రాలు, జర్నలిజంలో 19సం॥రాలుగా

☆ అభిరుచులు : ఫోటోగ్రఫీ, సాహిత్య రచన మరియు వాటి ఆకళింపు

☆ అవార్డులు :
- పద్మశ్రీ ఐ.వి సుబ్బారావు రైతునేస్తం అవార్డు.
- ఉత్తమ జర్నలిస్టుగా ఉగాది పురస్కారం.
- అంతర్జాతీయ సంస్థ డాన్‌బోస్కో సేవా అవార్డు.
- ఐ.బి.యన్. భవన్ ప్రెస్‌క్లబ్ సత్కారం.
- మంగళగిరి పుర ప్రముఖుల సత్కారం.
- జర్నలిజం - జర్నలిస్టులు మొదటి భాగం పుస్తకావిష్కరణ సభలో ప్రజాప్రతినిధుల సత్కారం.



తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మాజీ ఉప-రాష్ట్రపతి శ్రీ వెంకయ్యనాయుడు గారి చేతుల మీదుగా ఉత్తమ జర్నలిస్టుగా ఉగాది పురస్కారం అందుకొంటున్న సీనియర్ జర్నలిస్టు ఈపూరి రాజారత్నం. (02-05-2023)